ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(మూడవ సమావేశము : నాలుగవ రోజు)

మంగళవారము, 25 సెప్టెంబరు 1990

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

జిల్లా పరిషత్ రోడ్లను ఆర్.అండ్.బి. శాఖ స్వాధీనం చేసుకొనుట

43-

* 899- సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ), బి. గోపాలకృష్ణరెడ్డి (శ్రీకాళహస్తి), ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి), ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు), కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ) :- రోడ్లు భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) జిల్లా పరిషత్తుల రోడ్లను ఆర్. అండ్ బి. శాఖ స్వాధీనం చేసుకొన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) 1983 నుండి 1989 వరకు జిల్లా పరిషత్తుల నుండి రోడ్లు, భవనముల శాఖ స్వాధీనం చేసుకున్న జిల్లా వారీగా, రోడ్లు కేటాయించిన బడ్జెటు మరియు సదరు కాలములో చేసిన వ్యయముల వివరాలను సభా సమక్షంలో ఉంచెదరా ;

(ఇ) యింతవరకు ఆ రోడ్లకు ఎట్టి నిధులు కేటాయింపబడని యెడల, రాబోవు ఆర్థిక సంవత్సరంలో తగిన నిధులు కేటాయింపుకు తీసికొనదలచిన చర్య ఏమి?

రోడ్లు భవనాల శాఖామంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి) :- (అ) (ఆ) అవునండీ. 1983 నుండి 1989 వరకు స్వాధీనం చేసుకున్న జిల్లా పరిషత్తు రోడ్ల జిల్లా వారీ జాబితాను ఆ కాలంలో సంవత్సరం వారీగా చేసిన బడ్జెటు కేటాయింపును, ఖర్చు వివరాలను సూచించే వివరణను సభాసమక్షంలో వుంచడమయింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

Statement tobe placed on the table of the House in respect of reply to Clauses (a) and (b) of L.AQ. No. 899 (SI) Dt. 18-3-90
Statement showing the list of taken over Zilla Parishad roads from 1983 to 1989 with yearwise expenditure particulars Districtwise.

Sl. No.	Name of the District	Length of ZP roads physically taken over 1983-89 in Kms.	Budget Allocation	Expenditure incurred during 1983-89						1989-90
				1983-84	84-85	85-86	86-87 (Rupees)	87-88	88-89	
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10.	11.
1.	Srikakulam	65.60	No separate budget was allotted. The expenditure was met from LS Grant under maintenance.	-	-	-	-	32,537/-	7,01,414/-	7,63,809/-
2.	Vizianagaram	66.95		18,439/-	20,253/-	56,329/-	19,240/-	34,347/-	7,108/-	Nil
3.	Visakhapatnam	40.250		3,41,095/-	1,43,263/-	10,980/-	57,716/-	1,00,588/-	87,185/-	53,407/-
4.	East Godavari	150.795		-	-	526/-	51,577/-	21,71,222/-	25,02,318/-	15,01,707/-
5.	West Godavari	154.590		-	-	-	-	-	2,563/-	14,506/-
6.	Krishna	78.30		-	-	-	-	-	-	8,592/-
7.	Guntur	190.500	-do-	Nil	Nil	Nil	Nil	Nil	Nil	2,21,564/-
8.	Prakasam	300.400	LS Grant	Nil	Nil	Nil	Nil	1,17,853/-	6,35,821/-	-
9.	Nellore	967.810	-do-	Nil	Nil	6,50,000/-	7,94,630/-	-	5,73,180/-	28,95,564/-
10.	Cuddapah	516.595	-do-	27,68,587/-	28,77,324/-	44,34,500/-	30,54,493/-	32,94,191/-	44,57,408/-	36,44,942/-
11.	Chittoor	445.892	-do-	22,02,493/-	12,71,116/-	31,48,495/-	60,59,821/-	27,09,847/-	31,23,785/-	37,49,300/-
12.	Kurnool	350.100	-do-	-	-	-	-	2.97 lakhs	13.90 lakhs	Nil
13.	Anantapur	338.792	-do-	-	-	-	3.00 lakhs	18.30 lakhs	18.00 lakhs	Nil
14.	Warangal	Nil	-	Nil	Nil	Nil	Nil	Nil	Nil	Nil
15.	Khammam	Nil	-	Nil	Nil	Nil	Nil	Nil	Nil	Nil
16.	Nalgonda	195.600	LS grant	Nil	Nil	Nil	Nil	5,00,177/-	71,04,787/-	68,51,989/-
17.	M'boob Nagar	139.70	-do-	-	-	-	-	-	1,56,400/-	Nil
18.	Hyd. & R.R Dist.	229.978	-do-	-	-	-	5,21,549/-	6,04,829/-	90,00,228/-	Nil
19.	Medak	738.630	-do-	19,70,005/-	23,04,734/-	32,18,605/-	38,46,168/-	31,33,773/-	35,33,803/-	Nil
20.	Nizamabad	223.00	-do-	10,59,990/-	16,69,175/-	14,10,404/-	18,78,402/-	12,19,083/-	18,49,419/-	Nil
21.	Karimnagar	100.200	-do-	Nil	Nil	Nil	Nil	Nil	Nil	Nil
22.	Adilabad	28.500	-	Nil	Nil	Nil	Nil	Nil	Nil	Nil

J.C. Divakar Reddy
Minister for Roads & Buildings Department

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, గత ఆరు సంవత్సరాలుగా జిల్లా పరిషత్తుల నుండి టేకోవరు చేసిన రోడ్ల లిస్టును యిచ్చారు. ఈ లిస్టు చూచిన తరువాత ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా వున్నట్లు తెలుస్తున్నది. అంటే యీ టేకోవరకు ఏదైనా ప్రాతిపదిక వుందా? ఇంత రేషియోలో తీసుకోవాలి, యీ ప్రపోర్షన్‌లో తీసుకోవాలనే ప్రాతిపదిక ఏమైనా వుందా? ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారు? ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో 967.810 కిలో మీటర్లు తీసుకుంటే వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఏమీలేదు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో 65.66 తీసుకున్నారు. మెదక్‌లో 738 తీసుకున్నారు. ఇంకొక చోట 516 తీసుకున్నాం. ఏ ప్రాతిపదిక మీద యీ రోడ్లను టేకోవరు చేశారు? టేకోవరు చేసిన తరువాతకిలో మీటరుకు యింత డబ్బు అని ఎలాట్ చేస్తారా? ఏదైనా ప్రాతిపదిక వుందా? ఏ ప్రాతిపదిక లేకుండా రోడ్లను తీసుకుంటె అటు జిల్లా పరిషత్తు, ఇటు ఆర్ అండ్ బి. మేంటేన్ చేయకుంటే ప్రజలకు యిబ్బంది కలుగుతుంది. మన రాష్ట్రములో యిన్ని వేల కిలో మీటర్లు తీసుకున్న తరువాత వాటిని రిపేర్ చేయడానికి ఎంత డబ్బును ఎలొకేట్ చేశారు యీ సంవత్సరము? వాటిని మేంటేన్ చేయడానికి. బి.టి. వేయడానికి ఏమైనా ప్రతిపాదన వుందా? ప్రతి దానికి ముఖ్యమంత్రి గారు వరల్డ్ బ్యాంకు ఫండ్సు తెస్తామంటున్నారు. వీటికి ఏమైనా వరల్డ్ బ్యాంకు నుండి ఫండ్సు తెప్పించి రిపేరు చేస్తారా? ఏ విధంగా మేంటేన్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, జిల్లా పరిషత్తు నుండి గాని మరి పంచాయతీరాజ్ నుండి గాని ఆర్ అండ్ బి. తీసుకొవాలనుకున్నప్పుడు 1985వ సంవత్సరములో చీఫ్ ఇంజనీరు వారు కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వానికి రికమండు చేశారు. 1985 నుండి అలాగే వున్నవి. ఇంకా దాని విషయములొ ప్రభుత్వం ఏమీ నిర్దుష్టమైనటువంటి ఆదేశాలు యివ్వలేదు. కాని శాసనసభ్యులు లేకపోతే ప్రజాప్రతినిధులు గాని ఎవరైనా వచ్చి ఫలానా రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది ఆర్ అండ్ బి. తీసుకోవాలని రిప్రజంటు చేసిన సందర్భములొ ప్రభుత్వం ఆ రోడ్డును తీసుకుంది. మార్గదర్శక సూత్రాలను ఆచరించడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వాటి ప్రకారము చేయడానికి ముందు ముందు రోజులలో ఎలాంటి అభ్యంతరం లేదు. 1-1-89 నుండి 6,461 కిలో మీటర్లు తీసుకోవడం జరిగింది ఆర్ అండ్ బి. జిల్లా పరిషత్తు రోడ్లను. కాని యీ రోడ్సు కొరకు ప్రత్యేకంగా బడ్జెటులో కేటాయింపు లేదు. కాని లమ్సమ్ ఎమౌంటు వుంది. దానితో వీలు వున్నంతవరకు అక్కడ వున్న రోడ్సును ట్రాఫిక్ వర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. 1989-90లో రూ. 5,401.900 దాని కొరకు ఎలాట్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. గోపాలకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, ఈ రోడ్లను జిల్లా పరిషత్తు నుండి ఆర్ అండ్ బి. తీసుకోవాలన్నప్పుడు బేసిక్ నార్మ్ పాటించడం లేదు. నా నియోజకవర్గములో కాళహస్తి - వెంకటగిరి రోడ్డు 45 కిలో మీటర్లు వుంది. కాని వయా ముచ్చివోలు అయితే 30 కిలో మీటర్లు అవుతుంది, ఆర్.టి.సి. 20 ట్రిప్పు నడుపుతుంది. రోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది శ్రీనివాసులు రెడ్డిగారికి రిప్రజంటేషను యివ్వడం జరిగింది. ఆ రోడ్డును ఆర్ అండ్ బి. క్రింద తీసుకోడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- గౌరవసభ్యులు దానిపైన ఒక వివరమైనటువంటి నోటును యిస్తే ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ బి. గోపాలకృష్ణ :- ఇచ్చాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఇచ్చి వుంటే ఆలోచన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. సంతోషరెడ్డి :- అధ్యక్షా. నిజమాబాదు జిల్లాలో మోర్తాడు, భీమ్‌గల్ నుండి కామారెడ్డి వరకు 54 కిలో మీటర్లు రోడ్డు జిల్లా పరిషత్తు ఆర్ అండ్ బి.కి ట్రాన్స్‌ఫర్ అయింది. అయితే ఆ రోడ్డుపైన ఏడు సంవత్సరాల నుండి ఒక తట్టెడు మన్ను కూడా పోయలేదు. చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో వుంది. నూతనముగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2 కోట్ల 34 లక్షల ప్రొఫార్మా ఎస్టిమేట్సును ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దాని మీద డబ్బు లేదనే వెపముతో ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. నేను మీ ద్వారా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ 2 కోట్ల 34 లక్షలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వాలి. ఏ వర్క్ అయినా పేజ్ ప్రోగ్రాముతో చేయాలి. ఆ రోడ్డును చేయడానికి మూడు సంవత్సరాలు అయినా పడుతుంది. కాబట్టి ప్రతి సంవత్సరము 80 లక్షలు కేటాయిస్తే అది పూర్తివుతుంది. ఒకేసారి మూడు కోట్లు పెట్టి దానిని ముట్టుకోకపోతే ప్రజలు యిబ్బందికి గురి అవుతారు. తక్షణమే దానికి అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ యిచ్చి, ఆ రోడ్డును మంజూరు చేసి దానికి అంచెలవారీగా డబ్బును కేటాయిస్తారా ?

8.40 ఈ॥ శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, ఇందాక మనవి చేసాను. ఈ మధ్య కాలంలో 6,461 కిలో మీటర్లు మా ఆర్ అండ్ బి. డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. గత ప్రభుత్వం అనాలోచితంగా అనాలో, ఆలోచితంగా అనాలో నాకు తెలియదు కాని బడ్జెటులో ఎక్కడా కూడా వీటికిగాను ప్రత్యేకమైన కేటాయింపు చేయలేదు. కేవలం 9వ ప్లానింగు కమిషనులో ఎలొకేషను జరిగితేనే వీటి మీద ఖర్చు చేయాలి లేకపోతే అవసరం లేదనేడటువంటి అభిప్రాయంతో రోడ్లు తీసుకున్నారు. ఆ జి.ఓలో క్లియర్‌గా ఉంది. ఈ పరిస్థితులలో 6,461 కిలో మీటర్లు రిపేర్సు చేయాలి, తారు రోడ్డు చేయాలి, ఆర్ అండ్ బి. యొక్క స్టాండర్డుకు తీసుకుని రావాలంటే 320 కోట్ల రూపాయలు అవుతుంది. దానిలోనే వారు చెప్పిన రోడ్డు కూడా ఉందని నేను అనుకొంటున్నాను. శ్రీ సంతోష్‌రెడ్డి గారు చెప్పినట్లుగా వారి రోడ్డు మీద ప్రత్యక్షమైన శ్రద్ధ చూపించడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి నేను చెప్పేది వినండి. అన్ని క్వశ్చన్సు స్టార్డ్ క్వశ్చన్సుగా అడ్మిట్ చేస్తాము. రాష్ట్ర మొత్తం మీద ముఖ్యమైన క్వశ్చన్సుకు మాత్రమే స్టార్డ్ క్వశ్చనుగా అడ్మిట్ చేయడం జరుగుతున్నది. రోజుకు 14 క్వశ్చన్సు ఎడ్మిట్ చేస్తున్నాము. ప్రతి మెంబరుకు ఇంట్రెస్టు ఉంటుంది. ఒక్కొక్క ప్రశ్నకు 5 నిముషముల కన్నా ఎక్కువ ఎలాట్ చేయలేము. ఇప్పటికే 10 నిమిషములు అయిపోయింది. బిఎసిలో మీటింగులో పెద్దలు సలహాఇచ్చారు. నిముషములకు కన్‌ఫైన్ చేయాలని చెప్పారు. అట్లాగ చేస్తేనే కాని బిజెనెస్ నడవదు. రాష్ట్రంలో రోడ్లు అన్నీ బాగుండలేదు. ప్రతి ఒక్కరికి సమస్య ఉన్న మాట నిజం.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) :- అధ్యక్షా, శ్రీ శ్రీనివాసుల రెడ్డి గారి పేరు మీద ఈ పార్టు పొలియో ఉంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అది కరెక్టు చేయడం జరిగింది. మీకు ఏమైనా రాలేదేమో. చాలా వరకు ఆ పేర్లు సరిచేయడం జరిగింది. ఒకవేళ కరెక్టు చేయకుండా పోతే సరిదిద్దుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- శ్రీ దివాకరరెడ్డి గారు ఆర్ అండ్ బి. మినిస్టర్ అని మీకు తెలుసు కదా. ఒకవేళ పొరపాటున కరెక్టు చేయలేదేమో.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- కరెక్షన్ చేయకపోతే ఎలాగ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఆన్సరు ఎప్రూవ్ అయినప్పుడు శ్రీనివాసులు రెడ్డిగారు. ఆపోర్టు ఫోలియోలో ఉండి ఉండవచ్చు. తరువాత శ్రీ దివాకర్ రెడ్డి గారిని ఆ పోర్టు ఫోలియో మారింది. ఇప్పుడు వారు ఆన్సరు ఇస్తున్నారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా. మీకు తెలియని విషయం కాదు. ఈ మధ్యనే నాకు ఈ పోర్టుపోలియో వచ్చింది. గౌరవసభ్యులు చాలాకాలం క్రితమే ప్రశ్న వేసారు. ఆనాడు తయారుచేసి రిపోర్టు కనుక శ్రీ శ్రీనివాసులరెడ్డి గారి పేరు ఉంది. అది పెద్ద తప్పిదంగా గౌరవసభ్యులు ఎలాగ భావిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. చాలావరకు వాటిని సరిదిద్దుకోవడం జరిగింది. ఎక్కడైనా ఒకటి, రెండు చోట్ల ఉంటే ఇకముందు అటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు ఈ మినిస్టరు గారు వచ్చిన తరువాత సంతకం చేస్తే బాగుండేది అనుకోండి. శ్రీనివాసులరెడ్డి గారు ఉండగా ఎప్రూవ్ అయింది అది. ఇప్పుడురిప్లయి చదివారు. అది సీరియస్ థింగ్ కాదు. చాలా సింపుల్ థింగ్. We have to follow some method.

(ఇంటరప్షన్స్)

రాష్ట్రంలో రోడ్లు అన్ని అధ్వాన్నంగా ఉన్న మాట నిజం. కాని ఆ ఒక్కదాని కొసం సమయం అంతా వ్యర్థం చేయలేము. మిగిలిన క్వశ్చన్సు కూడా ఈక్వల్లి ఇంపార్టెన్సు కలిగినవే. There fore, I have allotted 10 minutes

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- అధ్యక్షా. రాష్ట్రంలో రోడ్లు అన్నీ పాడైపోయాయి. కనుక ఈ ప్రశ్న మీద మాకు అవకాశం ఇవ్వాలి.

Mr. Deputy Speaker :- I request all the Floor Leaders to appeal to their members about the decision we have taken in the BAC. We have decided to allot 5 minutes to each question; but now we have taken 10 minutes.

శ్రీ డి. శివరామరాజు :- ష్యక్షా. ఇది అన్యాయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి రూల్సు పాటించండి. రూల్సు డీవియేట్ అయితే బిజినెస్ పూర్తి చేయలేము.

(ఇంటరప్షన్స్)

'స్వర్ణముఖి' నదికి అడ్డముగా వంతెన

44-

* 1397- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) ఇటీవల 'స్వర్ణముఖి' నదికి అడ్డముగా నిర్మింపబడిన వంతెన ప్రారంభోత్సవం కాకుండానే కూలిపోయిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అది కూలిపోవుటకు గల కారణాలను దర్యాప్తు చేయుటకు ప్రభుత్వం ఆదేశించిందా:

(ఇ) అయినచో, దాని వివరములేవి ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- (అ) లేదండి కాని ఇటీవలే నిర్మించిన వంతెన 6వ స్పానులో కొంత భాగం క్రుంగిపోయినట్లు కనుగొనడం జరిగింది.

(ఆ) వంతెన కృంగిపోవడానికి గల కారణాలను పరిశీలించడం జరుగుతున్నది.

(ఇ) వంతెనను పరీక్షించడం జరుగుతున్నది. అది పూర్తయిన తరువాత మరమ్మత్తు పనులను చేపట్టడం జరుగుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ వంతెన ప్రారంభోత్సవం అవుతుందో లేదో మంత్రిగారు చెప్పాలి. ఆరవ స్పాన్‌లో కొంత భాగం కృంగిందట. అది కృంగిపోవడానికి కారణం ఏమిటి? క్వాలిటీ ఏమైనా తగ్గిందా? సిమెంటు, ఇసుక, స్టీల్ కలపడంలో ఏమైనా పొరపాటు అయిందా? లేకపోతే ఆ డిజైన్‌లో ఏమైనా లోపం అయిందా? దీనికి కాంట్రాక్టరు బాధ్యుడా లేకపోతే ఇంజనీర్లు బాధ్యులా? అది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. ఈ పని ఎప్పుడు ప్రారంభించారు. ప్రారంభించిన తరువాత షెడ్యూలు టైము ప్రకారం ఎప్పటిలోగా పూర్తి కావాలి? ఈ వంతెన ఎప్పుడు కూలిపోయింది. ఈ వంతెన కూలిపోయిన తరువాత అక్కడున్నటువంటి ఇంజనీర్ల మీద ఏమైనా చర్య తీసుకున్నారా? లేకపోతే ఆ కాంట్రాక్టరుపైన ఏమైనా చర్య తీసుకున్నారా? ఈ పనిని ప్రారంభించడానికి శ్రద్ధ తీసుకుంటారా లేకపోతే అశ్రద్ధ చూపుతారా ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఈ డిఫెక్టు కనుగొన్న తరువాత ఇది ఎందుకు జరిగింది అని ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేసాము. ఎన్.బి.సి.సి. లిమిటెడ్ అనే బొంబాయి కంపెనీ వారికి ఈ బాధ్యత అప్పగించాము. దానికి వారు 12 వేల రూపాయలు ఛార్జి చేసారు. ఇప్పటికి6 వేల రూపాయ్లలు చెల్లించారు. అతి తొందరలో వారు ఆ కార్యక్రమం చేబడతారు. అది ఎందుకు కృంగిపోయింది, సిమెంటు లోపమా, లేకపోతే ఐరన్ రాడ్స్ ఏమైనా తక్కువ వేసారా అనేది అప్పుడు తెలుస్తుంది. అలాగే అక్కడున్నటువంటి 15 మంది అధికారులను అక్కడినుంచి వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. దీనికి ఆ 15 మంది అధికారులు బాధ్యులై ఉండవచ్చుననే ఉద్దేశంతో సి.ఇ గారు అక్కడున్నటువంటి ఆ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.. ఈ ఆఫీసర్సులో ఎవరు దీనికి బాధ్యులు అనే విషయం గురించి ఒక

ఆఫీసరును వేయడం జరిగింది. వారు సి.ఇ. లెవెల్‌లోనో, ఎస్.ఇ. లెవెల్‌లోనో ఉన్నటువంటి ఆఫీసరు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 6వ నెలలో ఆ ఉత్తర్వు చేయడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకొనడం జరుగుతుంది.

శ్రీ చి. బాల్‌రెడ్డి :- ఎక్స్‌పర్టు కమిటీ వేసామని అంటున్నారు. ఇక్కడ హుసేన్‌సాగర్‌లో బుద్ధ భగవానుడు మునిగిపోయిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ వేసారు. ఆ కమిటీ వేసినా ఆ బుద్ధ భగవానుని విగ్రహం తీయలేని పరిస్థితి ఉంది. అలాగే ఈ వంతెన కూలిపోతే ఈ ఎక్స్‌పర్టు కమిటీ ఏమి తేల్చుతుంది. ఈ బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేయాలనే చిత్తశుద్ధి మీకు ఉందా? అసలు ఎప్పుడు ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు వస్తుంది? దీనికున్నటువంటి షెడ్యూలు టైము ఏమిటి? వర్కు పూర్తి చేయడానికి టైము ఎంత? మంత్రిగారు అదేమీ చెప్పలేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- దీనికి 1981లో టెండర్లు కాల్‌ఫర్ చేయడం జరిగింది. 1983లో పూర్తి చేయవలసి ఉంది. 1988కి వారు పూర్తి చేసారు. ఈ డిఫెక్టును కనుగొన్న తరువాత 1989 అక్టోబరులో అక్కడున్నటువంటి కాంట్రాక్టరుపైన చర్య తీసుకోవడం జరిగింది. సెక్షను 61 క్రింద ఉన్నటువంటి వర్కును సస్పెండు చేయడం జరిగింది.

8.50 ఉ॥ శ్రీ పి. నాగేశ్వరరావు (బుమ్మం) :- స్వర్ణముఖి బ్రిడ్జి క్రుంగిపోయింది. స్పాన్ పడిపోయింది. Are you for cancellation of the work ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, కంట్రాక్టరు పేరు జి. రామచంద్రారెడ్డి అండ్ కంపెనీ: వరల్డ్ బ్యాంక్ కంట్రాక్టు యిచ్చారో, లేదో -- యిక్కడ లేదు. We have to follow certian rules.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అతనిని బ్లాకు లిస్టులో పెడతారా ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఆ ప్రాసెస్ జరుగుతున్నది. దీనికి సర్టన్ నారమ్సు ఉన్నాయి. బ్లాకు లిస్టులో పెట్టే ప్రాసెస్ జరుగుతున్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అతనిని ప్రీ క్వాలిపై చేశారు. If it is correct, are you prepared to cancel his work?

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- శ్రీశైలం, శ్రీరాంసాగరు ప్రాజెక్టుల విషయంలో అతనిని ప్రీ క్వాలిపై చేశారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- బ్లాకు లిస్టులో పెట్టే ప్రాసెస్ జరుగుతున్నది. యిది ఎక్స్‌పర్ట్ కమిటీకి పోవాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మరల ఎందుకు ప్రీ క్వాలిపై చేశారు అనేది ఎంక్వైరీ చేయించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్రసాదానికి ప్రసాదం, తీర్థానికి తీర్థం అంటే ఎట్లాగు -- వేరే లైనులో వారు వచ్చినట్లయితే మీ దగ్గర సమాచారం లేకపోతే తెప్పించుకుని, you inform to other departments.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మిగతా డిపార్టుమెంట్సు విషయం నాకు తెలియదు. మిగతా వారికి చేయమంటే చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు :- వరల్డ్ బ్యాంక్ స్కీమ్సు ప్రీ క్వాలిఫికేషను స్కీమ్సు క్రింద సూచించబడింది. మీ డిపార్టుమెంటు కాదని చెబితే కుదరదు. It is not the joint responsibility of the Cabinet Minister.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- గౌరవసభ్యుల అభిప్రాయం అర్థము అయినది. మా డిపార్టుమెంటులో లేదండి. ఈ డిపార్టుమెంటులో ఫలానావారు చేశారని చెప్పడానికి ఎట్లాంటి అభ్యంతరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు :- దీనితో నా ప్రశ్న టాగ్ అయినది. నా సబ్జెక్ట్ ఏడ్‌కాలేదు.

What is the expenditure booked for the bridge? What is the action taken by the Government to recover the loss ? What is the action taken on the contractor? 1983లో పూర్తి చేయవలసింది పూర్తి చేయలేదు. నేను క్లైయిట్‌గా క్వశ్చను చేస్తున్నాను. ఎంక్వైరీ ఏ తేదీన ఆర్డరు చేశారు. యింతవరకు ఎంక్వైరీ రిపోర్టు ఎందుకు రాలేదు. ప్రభుత్వం వీరికి ఎందుకు షెల్టరు యిస్తున్నది. నేషనల్ హై వే మీద వర్కు ఈ కంట్రాక్టరుకు సబ్‌లెండు చేయడానికి నిర్ణయము తీసుకున్నదా? నా దగ్గర నిర్దుష్టమైన ఆధారాలు ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీరాంసాగరు 148 కోట్ల రూపాయలు వర్కు 8 మందికి 7 గురుకే యిచ్చారు. శ్రీ గునపాటి రామచంద్రారెడ్డి గారి గురించి నేను లెటరు వ్రాస్తే ఇరిగేషను సెక్రటరి నాకు సమాధానం ఇచ్చారు. బ్రిడ్జి క్రుంగింది. This information is not correct. I request the Minister to get the correct information. మూడు స్పేన్‌లు పడిపోయినవి. మీరు వారిని బ్లాకు లిస్టులో పెట్టడానికి ప్రభుత్వ పరంగా మీకు జాయంటు రెస్పాన్సిబులిటీ ఉంది. But the responsibility of the MInister is to answer to this question. అతనిని మొత్తం స్టేట్‌లో బ్లాకు లిస్టులో పెడతారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- గౌరవ సభ్యులు జాయంటు రెస్పాన్సిబులిటీ అని చెప్పినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. యస్. ఇ. గారిని ఎంక్వైరీ చేయమని 23-6-90వ తేదీన ఉత్తర్వులు యివ్వడం జరిగింది. వారిని బ్లాకు లిస్టులో పెడతారా అన్నది - మా వర్కులో ఎక్కడా కూడా ప్రీ క్వాలిపై కాలేదు. మిగతా డిపార్టుమెంట్స్‌లో అయినదేమో తెలియదు. మిగతా డిపార్టుమెంట్సుకు చెప్పడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

Sri K. Vidyadhara Rao :- He has immediately hit back .. by saying that it is the joint responsibility. ఈవాళ అర్ అండ్ బి. డిపార్టుమెంటులో బ్లాకు లిస్టులో పెట్టారా. లేదా అని చెప్పాలి. will you see that this man is black-lister ever in the Irrigation Departmnt. దీనికి నిర్దుష్టమైన సమాధానం చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- విద్యాధరరావు గారు చాలా ఎక్స్‌పీరియన్స్ గలవారు. దీనికి ఒక ప్రాసెస్ ఉంది. అది ప్రాసెస్‌లో ఉంది. అది జరుగుతున్నది దీనికి ఒక పద్ధతి అని ఉంటుంది.

Sri K. Vidyadhara Rao :- When he has taken a decision to blacklist this man for the R & B Works, if this Government has no intention to shield this man, the Government can very well answer that he will be black-lister for the Irrigation works also. వీరిని బ్లాకు లిస్టులో మీ డిపార్టుమెంటు పెట్టిందా, లేదా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మీరు అడిగిన క్వశ్చను ప్రొసెస్‌లో ఒక భాగము.

శ్రీ కె. విద్యాధరరావు :- ఆ ప్రొసెస్ ఏమిటో చెప్పమనండి. జాయంట్‌రెస్పాన్సిబులిటి అంటే వారు ఒప్పుకున్నారు. కాని సమాధానాలు ఈ విధంగా evasive సమాధానాలు యిస్తూ ఉంటే ఎట్లాగు? కంట్రాక్టరును దుర్బుద్ధితో షీల్డ్ చేస్తూ ఉంటే ఎట్లాగు? బ్రిడ్జి కన్‌స్ట్రక్షన్ ఎమౌంట్ యిందులో ఎంత ఇన్‌వాల్వ్ అయినది? ఎప్పుడు ఎంక్వైరీకి ఆర్డరు వేశారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఒరిజనల్ ఎస్టిమేట్ వేసినది 83.87 లక్షల రూపాయలు. వీరు లెస్ 3.52 లక్షల రూపాయలు చూపించారు. వీరిని షీల్డ్ చేయవలసిన అవసరం లేదు. మొత్తం వర్క్ 73,512,152 రూపాయలలో కంప్లీటు అయినది 63,16,742 లక్షల రూపాయలు. ఎంక్వైరీకి 23-6-1990 తేదీన ఆర్డరు వేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు తొందరగా పూర్తి చేయపలసిందిగా సభ్యులు కోరుతున్నారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- సభ్యుల యొక్క అభిప్రాయాలను గుర్తించి. ఎంక్వైరీ తొందరలో పూర్తి చేయించడం జరుగుతుంది. There is no need to hide anything for the Government.

9.00 ఉ॥

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మంత్రిగారు బ్రిడ్జి క్రుంగిపోయిందని అంటున్నారు. మేము బ్రిడ్జి కూలిపోయిందని అంటున్నాము. మంత్రిగారు కారు మీద ఆ బ్రిడ్జి నుంచి వెళ్లుతారా? He has to present a correct picture. ఎవరు అయితే డిస్‌క్వాలిఫై అయినా వారికి మీ బ్లేసింగ్స్ ఉన్నాయి. వారికి మరల కంట్రాక్టు యివ్వకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? లక్షల రూపాయలు తిని కూర్చుంటే వారిని ఏమీ శిక్షంచరు. వారికి ఏమీ శిక్ష వేయరు. పాలలోనీళ్లు కలిపితే వారిని జైలుకు పంపుతారు. వారు ఏ డిపార్టుమెంలోను కంట్రాక్టు చేపట్టకుండా వారిని డిస్‌క్వాలిఫై చేయాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మా డిపార్టుమెంటులో బ్లాకు లిస్టులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అటువంటప్పుడు కన్సిడరేషను ఎందుకు? ఎందుకు షీల్డ్ చేస్తారు ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అప్పటికప్పుడు ఆర్డర్సు వేయమంటారా? ఈ ఒక్క కేసులోనే ఈ విధంగా చేయమంటారా? అన్ని విషయాలలో ఈ విధంగా చేయమంటారా? ఒక ప్రొసీజరు ఉంటుంది. దానిని ఎడాప్ట్ చేయకుండా ఎట్లాగు ఆర్డర్సు వేస్తాము. I have no objection to pass orders like that. మీరు ఆర్డర్సు వేయమంటే ఆ విధంగా ఆర్డర్సు చేయవచ్చునని మీరు అంతా ఒక రిజల్యూషను పాసు చేసి చట్టబద్ధంగా మాకు అధికారం యివ్వండి. అప్పుడు నేను చేస్తాను. I will do it here itself.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీకు తిరుగులేని మెజారిటీ ఉంది. మీరు దోషిని శిక్షించలేని నిస్సహాయతలో ఉంటే ఎట్లాగు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారు ఎకార్డింగు టు లా పోతారు. ఒక ప్రొసీజరు ఉంటుంది. ప్రొసీజరు ప్రకారం పోతారు. If the action is not according to law, the Courts may take objection.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీటింగు పెట్టమనండి. మంత్రిగారికి సహాయం చేస్తాము. అతను వరల్డ్ బ్యాంకు కంట్రాక్టులు చేస్తున్నాడు. అతను యింకొక బ్రిడ్జి కడితే కూలిపోతుంది. అతనిచేతనే యింకొక బ్రిడ్జి కట్టిస్తే ఎట్లాగు ? మాకు కావలసినది ద్రోహిని శిక్షించడం. మీరు చేయలేక నిస్సహాయతను ప్రకటిస్తే ఎట్లాగు? మీకు అంత పెద్ద మెజారిటీ ఉంది. కంట్రాక్టరు మీద చర్యలు తీసుకోకుండా నిస్సహాయతను ప్రకటిస్తే ఎట్లాగు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- దయచేసి సభ్యులు ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలి. We are capable.

Sri Ch. Vidyasagara Rao :_ You are not capable to take any action. do not recover. D'not initiate any criminal action. He will be pre-qualified.

Mr. Deputy Speaker :- All steps are taken according to law.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- వారిని షీల్డ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అక్కడ బ్రిడ్జి కూలిపోయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఏక్షన్ తీసుకుంటారు. Primafacie, the contractor is at fault but the details have to worked out.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీరు శాటిస్‌ఫై అయినారా -- మీరు చెబుతున్నారు -- మీరు మీ పవర్స్ ఉపయోగించండి. If you are satisfied, we will keep quiet.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు తరువాత డిపార్ట్‌మెంట్స్‌కు ఇన్‌టిమేట్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు :- ఆయన హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆ డిపార్టుమెంట్‌లో ప్రయిమాఫేసి ఉందని చెప్పి డేమేజెస్ గురించి ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. తరువాత వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడానికి స్టెప్స్ తీసుకుంటారు. The same action will be intimated to others, so that they may not include him in their lists. Necessary action will be taken after the Expert Committee Report.

శ్రీ కె. విద్యాధరరావు :- నేను రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. గౌరవనీయులైన మంత్రిగారు చెప్పారు. వారు యితర డిపార్టుమెంటులకు వ్రాశ్రమ్నారు. కాని యింతవరకు వ్రాయలేదు. 1989 సంవత్సరములో బ్రిడ్జి కూలిపోతే ఎందుకు యింతవరకు ఇరిగేషను డిపార్టుమెంటుకు వ్రాయలేదు. He has been recentrly pre-qualified వరల్డ్ బ్యాంక్ టెండర్స్ అతనికి క్వాలిఫై చేశారు. అతనికి శ్రీశైలం. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వర్క్సుకు టెండర్స్ యిచ్చారు. కాబట్టి వెంటనే ఆ టెండర్స్ అతనికి ఇవ్వకుండా చేయండి.

Mr. Deputy Speaker :- It has been repeated by four Members four times. The Minister has stated that action will be taken and the same will be intimated to othr departments.

Sri K. Vidyadhara Rao :- Irrigation Department will not issue tenders to Gunapati Ramachandra Reddy & Company. Let him give an assurance to the House. అతనికి టెండర్స్ ఇష్యూ చేయవద్దని ఆర్డర్స్ వెంటనే యివ్వండి.

9.10 ఉ॥ శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఎవరో చేసిన పాపాన్ని మా నెత్తి మీద రుద్ది చుమ్ములను అంటారు ఎందుకో నాకు అర్థం గావటం లేదు. 1983వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం డిసెంబర్ 3వ తారీఖు వరకు అటు వైపు కూర్చున్న వారే ప్రభుత్వంలో ఉన్నారు. వారు చేసిన పాపాన్ని నా నెత్తి మీద పెట్టి నేను ఏదో చేయలేదని అంటే ఏమిటి అర్థం. వారు చేసినదే ఆ పని. వాళ్లను ఎందుకు బ్లాక్ లిస్ట్‌లో పెట్టలేదని నేను అడుగుతున్నాను. ఈ వాళ మా ప్రభుత్వం వచ్చిన తరువాత బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడానికి. ఎంక్వయిరీ చేయించడానికి సాధ్యమా?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు అధ్యక్షా. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడానికి ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చామని చెప్పారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, వారెవ్వరూ అడగకనే నేను చెప్పాను. ఇది మా నోటీస్‌కు వచ్చిన తరువాత, ఎక్స్‌పర్ట్ కమిటీని వేయడం జరిగింది. అక్కడున్న ఆఫీసర్‌లలో ఎవరు బాధ్యులు అని చెప్పడానికి కూడా ఇంకొక ఆఫీసర్‌ను వేయడం జరిగింది. అక్కడున్న ఆఫీసర్లు అందరని ట్రాన్స్‌ఫర్ చేశాము. అంతేగాకుండా రికవరీ కూడా మేము ...

శ్రీ కె. విద్యాధరరావు :- కంట్రాక్టర్ దగ్గర నుండి డబ్బు రికవరీ చేయరు.ఉద్యోగస్థుల.....

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మహాశయా అదంతా ఎవరు నాయనా చేసింది?

శ్రీ కె. విద్యాధరరావు :- మీరే.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మేము కాదండీ, అక్కడున్న సోదరులండీ. మీరేనండీ. మీ గత ప్రభుత్వమేనండీ. అది మరచిపోతే ఎలా ? This happend only before

(Interruptions)

Mr. Dy. Speaker :- No mike to anybody. An expert Committee was appointed and unless the Committee gives its findings, final action cannot be taken now. Prima facie action can, only, be taken now.

(Interruptions)

No Mike to anybody except to Hon'ble Minister Sri J.C. Diwakara Reddy.

Sri K. Vidyadhara Rao :- Let him give an assurance.

Mr.Dy. Speaker :- He has assured us to go to other Deparments also.

శ్రీ బి. బాల్ రెడ్డి :- వారి మీద ఏమీ చర్య తీసుకోవడం లేదు

శ్రీ విద్యాసాగరరావు :- అక్కడున్న వారి మీద...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాసాగరరావు గారు ఇక్కడ కూడా యాక్షన్ డిక్టేట్ చేయాలంటే ఇది సాధ్యం అయ్యేది కాదు. అసెంబ్లీ ప్రొసీజర్ మీకు తెలుసు. ఎక్స్‌పర్ట్ కమిటీని అపాయింట్ చేశారు.

Sri K. Vidyadhara Rao :- You want to shield the corrupt contractor.

Mr. Dy. Speaker :- Final report of the Expert Committee is not received. Preliminary action is to be taken. After that, final action will be taken.

శ్రీ కె. విద్యాధరరావు :- ప్రీ-క్వాలిఫైడ్ టెండర్స్‌ను కాన్సిల్ చేస్తామని హౌస్‌కు అస్యూరెన్స్ యివ్వమని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇక్కడ యాక్షన్ అక్కడకు ఇంటిమేట్ చేస్తారు. వాళ్లు ఆటోమాటిక్‌గా డిస్ క్వాలిఫై చేస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు :- అస్యూరెన్స్ ఇవ్వమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :-ఇక్కడ యాక్షన్ అక్కడ ఇంటిమేట్ చేస్తామని ఆయ అస్యూరెన్స్ ఇచ్చారు.

శ్రీ కె. విద్యాధరరావు :- నాది ఒక సజెషన్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ సజెషన్‌లకు ఎండ్ లేదు. ఇప్పటికి అర్ధగంట సమయం తీసుకున్నాము.

Sri K. Vidyadhara Rao :- Sir, you will allow at least half-an-hour discussion.

Mr. Dy. Speaker :- Already, we have taken half-an-hour. మనం అనుకున్న అండర్‌స్టాండ్‌కు కొంత గౌరవం యివ్వండి. పూర్తిగా వయొలెట్ చేయవద్దు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఒక్క క్లారిఫికేషనండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఒక్క క్లారిఫికేషన్ ఏమిటండీ. దీనికి 15 క్లారిఫికేషన్స్ అయినాయి. ఇంకా ఒకటి అంటే ఎలాగండి. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు :- జవాబు యివ్వమనండి.

Mr. Dy. Speaker :- The Hon'ble Minister has already clarified. Other Members must also put questions. ఇతరులందరికి వారి ప్రశ్నలకు సమాధానం పొందే హక్కు వున్నది. ఆ హక్కును ఇక్కడ భగ్నం చేయడం న్యాయం కాదు. All Members have got right to put their questions.

Sri K. Vidyadhara Rao :- This Govrnment gives shelter to corrupt people. This Govrnment is corrupt. Shame. ఫైనల్ యాక్షన్ ఏమిటి? సుమోటో ఆన్సర్ ఇవ్వమనండి. ఇది న్యాయం కాదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు ఆయన ఇచ్చే జవాబు ఒకటికి రెండుసార్లు. మూడుసార్లు రీట్రేడ్ చేశారండీ. ఆయనను డిపార్ట్‌మెంట్‌లో డిస్‌క్వాలిఫై చేయడానికి శ్రద్ధ తీసుకుంటున్నాము, ఇదే యాక్షన్‌ను మేము ఇతర డిపార్ట్‌మెంట్‌లకు ఇంటిమేట్ చేస్తాము ఎక్స్‌ఫర్ట్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఫైనల్ యాక్షన్ ఆఫీసర్ల మీద, కంట్రాక్టర్ల మీద తీసుకుంటామని చెప్పారు. All final necessary action will be taken. I feel that also will suffice the purpose

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :- ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ వేసిన తరువాత చెప్పారు. డబ్బులు తిన్న ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తారు. కమిట్ వేసిన తరువాత ఇది చేశారు. ఎంత అన్యాయం.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- లంచగొండి కంట్రాక్టర్స్‌కు పర్సంటేజ్ ఎక్కువ ఇచ్చినారా?

Mr. Dy. Speaker :- No further discussion on that question. I have got other questions. Whether you are satisfied or not, you have to follow some rules are observe silence. There is no use of insisting on that question again. I have gone to take other question. There is no question of going back.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- ఏమి చర్య తీసుకున్నారో చెప్పమనండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- వాది ఒక విన్నపం సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చెప్పండి వెంకటేశ్వరరావు గారు.

శ్రీ చి. వెంకటేశ్వరరావు :- నిన్న బి.ఎ.సి.లో ఒక్కొక్క క్వశ్చన్‌కు 5 నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకోకూడదనుకున్న మాట వాస్తవం. కానీ దీనికి సహకరించడంలో ప్రభుత్వ పక్షంవైపు నుండి సహాయ నిరాకరణ చేసి ఈ గొడవకు కారణం అవుతున్నారని నా సీరియస్ ఆరోపణ. మంత్రులు ఇచ్చే సమాధానాలు సూటిగా స్పష్టంగా వుంటే ఈ అర్థమైన ప్రశ్నలు రావు. మాకు మెజారిటీ వుంది కాబట్టి మా ఇష్టం వచ్చిన పద్ధతిలో మేము వ్యవహరించుతామనే ధోరణి వల్ల ఇదంతా వస్తున్నది. దయచేసి ప్రభుత్వం వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే వారు ఇచ్చే సమాధానాలు మర్యాదగా, పద్ధతిగా ఇస్తే ఈ గొడవ జరిగేది కాదు. దయచేసి తమరు ఆజ్ఞాపించాలని నా విజ్ఞప్తి. మంత్రులు పాజిటివ్ సమాధానాలు చెప్పాలి తప్ప, రెచ్చగొట్టేటట్లో, లేకపోతే ప్రక్కదారి పట్టించేటట్లో వుండకూడదు. అందుకు సహకరించకపోతే ఈ శాసనసభలో ఇదే గందరగోళం జరుగుతుంది.

ఆర్థికశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :- నిన్నటి రోజున బి.ఎ.సి.లో మనం ఈ మిగిలిన నాలుగు రోజుల బిజినెస్‌ను ఒక పద్ధతి ప్రకారంగా జరిపించుకోవాలని అందరం కూడా అభిప్రాయపడ్డాము. అందరం ఏకగ్రీవంగా ఆమోదించాము.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మధ్యలో కామెంట్ ఏమిటండి.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇది ఒక అలవాటు అయిపోయింది. మనం ఏమీ చేయలేము. రన్నింగ్ కామెంటరీ అయిపోతే ఎలా? వారు మంచి మాట చెప్పారనే మాట. వారిని గురించి మంచి అనవద్దేమో. 5 నిమిషాలకు ఒక ప్రశ్న పూర్తి చేసుకుందామనుకున్నాము. కానీ మొట్టమొదటి క్వశ్చన్‌దగ్గర నుంచే కొంచెము ఎక్కువ సమయం తీసుకుంటున్నాం. క్వశ్చన్‌కు ఆన్సర్ రాబట్టాలని ప్రయత్నం చేయవలసిందే. దానికి ఒకరు లేచి స్పష్టంగా అడగడం, ఒక వేళ మంత్రులు మేము సమాధానం చెప్పలేకపోతే మీరు అర్థం చేసుకొంటారు. ప్రజలు కూడా అర్థం చేసుకొంటారు. అదే సమయంలో ఒకరు లేవడం అనేది అలవాటు లేకుండాపోయింది. వెంకటేశ్వరరావుగారు పెద్దలు మాకు సలహా చెప్పారు. మీ దగ్గర నుంచే వస్తుంది. మీరే వైఫల్యం. ఇది మంచి పద్ధతి కాదన్నారు. వారిని ఆ ప్రక్కన కూడా చూచి చెప్పమనండి. ఎప్పుడయినా పొరపాటుగా ఒక్కరు లేవడం అనేది అలవాటు వుందేమో తీర్పు చెబితే బాగుంటుంది. అవన్నీ వదిలి పెడతారు. అవన్నీ చూడనట్లుగా, పట్టించుకోనట్లుగా వుంటారు. మాకేనా హితబోధ చేసేది? మేము సభను సక్రమంగా, హుందాగా నడుపుకోడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాము. దయచేసి సహకరించండి. రెండవ మాట ప్రశ్నకు సంబంధించిన ఒక విషయంలో ఏదయినా పొరపాటు జరిగితే దోషులైన వారిని కప్పిపుచ్చాలని కానీ, రక్షించాలని కానీ మాకు ఎలాంటి అవసరం లేదు. అలాంటి సందేహం వారికి వుండక్కరలేదు. కాకపోతే విచారణ చేసేప్పుడు కూడా ఒక పద్ధతి ప్రకారంగా, నిబంధనలకు అనుగుణంగా చేయాలే తప్ప - కొందరు ఇది వరకు అన్నారు. ఎవరయినా తప్పు చేస్తే చేతులు నరుకుతారని. ఇది ఎక్కడ సాధ్యం అయ్యేది. ఎక్కడయినా జరుగుతుందా? ఎవ్వరయినా చేయగలరా? కనుక దయచేసి గవర్నమెంట్ ...

శ్రీ పి. నాగేశ్వరరావు :- రోశయ్యగారు. మేము సహకరిస్తున్నాము. అటు నుంచి కూడా సహకారం కావాలి గదా?

శ్రీ కె. రోశయ్య :- ముందే చెప్పాను. తప్పనిసరిగా సహకరిస్తాము. మీ దగ్గర నుంచి సహకారం వుండాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీరు లేరు. మీ సమక్షంలో అడిగాము డైరెక్ట్‌గా. కానీ జవాబు రాలేదు. సరే కానివ్వండి. వారి హయాంలో జరిగిందని, వీరి హయాంలో జరిగిందని ఎందుకు. మేము అడుగుతున్నాము. హౌస్ కమిటీని వేయండి. ఎవరి హయాంలో ఏమిటి. You appoint House Committee. Let the corrupt people be brought to book. We do not want to shield these persons. Let them be punished. Let us go on record.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, హౌస్ కమిటీ అవసరం వున్న చోట హెజిటేట్ చేయము. కానీ ప్రతి దానికి హౌస్ కమిటీ వేస్తే - ఎన్ని చేశాము చెప్పండి. ఇప్పటికి మనం ఈ తొమ్మిది మాసాలలో వేసిన హౌస్ కమిటీలలో ఒక్క నెల రోజులు గడువు ఇచ్చి, ఈ హౌస్ కమిటీ పని పూర్తి చేయాలన్నాము ఇంతవరకు ఒక్కటి అయినా పూర్తి చేసినదా, చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- చేశారండీ, కందలేరు హౌస్ కమిటీ నివేదిక సమర్పించింది.

శ్రీ కె. రోశయ్య :- ఇవాళటితో అంతం అయ్యే వ్యవహారం కాదు ఇది. విచారణ జరుగుతూ వున్నది. ప్రాథమికమైన విచారణ జరిగిన తరువాత దోషులను ఎవ్వరయినా కప్పిపుచ్చే దానికో, రక్షించే దానికో ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా. We will have anothr opportunity.

9.20 పూ॥ మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు వేంకటేశ్వరరావు గారు ఇచ్చిన సలహాను ఇటు సైడ్ వారు అలాగే రోశయ్య గారి సలహాను అటు సైడ్ వారు పాటిస్తే సభకు గౌరవంగా ఉంటుంది. నాకు హాయిగా ఉంటుంది. ఉభయులు పాటించాలని రిక్వెస్ట్ చేస్తూ I request Sri Janardhana Reddy to go to the next question. Whether you are satisfied or not we cannot go back again. Leave it there.

(ఇంటరప్షన్స్)

అపోజిషన్ తరపున వెంకటేశ్వరరావు గారు మాట్లాడారు. 8 పార్టీలకు ఎట్లాగ ఇస్తాము? మీ అందరి తరపున వెంకటేశ్వరరావు గారు మాట్లాడారు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- నేను క్వశ్చన్ అడగడం లేదు. ఇక మాట చెప్పదలచుకొన్నాను. ఎవరి కాలములోనో జరిగినటువంటి తప్పుకు మేము బాధ్యులమా అని అంటున్నారు. అది సమంజసమా? ఎవరి కాలములో జరిగినా తప్పు చేసిన వారిని, పాపం చేసిన వారిని శిక్షించకుండా వదిలిపెట్టడం ఎంతవరకు సమంజసం? అది న్యాయమా? అది ఎవరి కాలములో అయినా ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వదలిపెడతాము అని ఎవరు అన్నారు? చర్య తీసుకుంటున్నాము, తీసుకోబోతున్నామని చెప్పారు. ఇంక దానిని వదిలేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇంకొక్క విషయం. వారికి అధికారాలు లేవని చెపుతున్నారు. ఈ సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. కావలసినన్ని అధికారాలు ఉన్నాయి శిక్షించడానికి. వారికి తెలియకపోతే తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను. ఒకవేళ లేకపోతే వాటిని గురించి ఈ సభలో పెడితే వారికి అధికారాలు ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీరె ఎస్యూరెన్స్ తీసుకోండి.

Mr. Dy. Speaker :- That he has given thrice. It is not necessary to give any further. If you are not satisfied I cannot help.

శ్రీ కె. విద్యాధరరావు :- ఒక క్లారిఫికేషన్ ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంకా క్లారిఫికేషన్ ఏమిటండి. ఇంక వదిలేయండి. Almost all opposition parties have spoken.

శ్రీ కె. విద్యాదరరావు :- అన్ని పార్టీలను, మంత్రులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడించినాకు ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ ఒక్క ప్రశ్న విషయములో మీరు నాలుగైదు సార్లు మాట్లాడారు. అపోజిషన్ పార్టీ వారు మాట్లాడారు. ఇంకా శాటిస్‌పై కాకపోతే ఎట్లాగండి? మీరు అన్న మేరకు మంత్రులు ఆ విధంగా సమాధానాలు ఇవ్వకపోవచ్చు. మీరు అనుకున్న విధంగా సమాధానాలు రాకపోతే, చర్య జరక్కపోతే, అంతమాత్రాన ఎవరినో నిందించి లాభం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా ...

Mr. Dy. Speaker :- I go to the next question.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- డెప్యూటీ లీడర్ మాట్లాడుతున్నారు. (చేతులు అటు ఇటు త్రిప్పుతూ మాట్లాడారు)

Mr. Dy. Speaker :- Mr. Chandrababu Naidu, you first of all, learn how to behave in this House. You cannot pressurise the Chair by threats. Please understand that you cannot pressurise the Chair by threats.

శ్రీ కె. విద్యాధరరావు :- ఈవేళ నాకు మైకు ఇస్తున్నారా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీకు మైక్ నాలుగైదు సార్లు ఇచ్చానండి.

(ఇంటరప్షన్స్)

Mr. Dy. Speaker :- Question No. 1705. Hon'ble Minister...

(తెలుగుదేశం పార్టీ గౌ॥ సభ్యులందరూ లేచి ఒకసారి నుంచున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఒక సజెషన్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అనేక ఛాన్సులు ఇచ్చాను. I have given a number of chances. There is no use of giving further chance.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా....

శ్రీ కె. విద్యాధరరావు :- మాకు అవకాశం ఇవ్వరా, రోశయ్య గారికి ఇస్తారా?

Mr. Dy. Speaker :- More than sufficiently, the question has been answered. If you are not satisfied, you have got your own ways to protest. But, this is not the way to obstruct the business of the House. To obstruct the proceedings of the House is not proper. మీరు అనుకున్న మేరకు కోరిన ఆన్సర్ రాలేదని చెప్పి ఈ రకంగా హవుస్ ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

To the best of my conscience I have been doing full justice. If you are not satsified, you have got your own ways and means. You are wasting the time of the House. There are other subjects.

Minister for Legislative Affairs (Sri K. Bapiraju) :- I explain the position. Kindly bear with us.

(ఇంటరప్షన్స్)

ఏమి చెపుతానో వినరాదా ! What I request is to kindly co-operate with the Hon'ble Dy. Speaker. ఒకసారి దయచేసి కూర్చోండి. In a democracy you have right to express your self. You are welcome.మనమందరం కూడా ఎలక్ట్ అయింది ప్రజల కష్టసుఖాలు ఇక్కడ చెప్పడానికే ఉన్నాము. ఏ చట్టం అయినా సరే ఏ రకంగా అయినా సరే చెప్పుకోనిస్తుంది కాని ఇంకో రకంగా కాదు. నేను చంద్రబాబునాయుడు గారితో కొద్దిగా ఆవేదనతో మనవి చేస్తున్నాను. గతం అంతా వదిలి పెట్టండి. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా వచ్చిన తరువాత ఎంతవరకు మనకు, అపోజిషన్ వారికి, మరొకరికి రూల్స్ అతిక్రమించి ఇచ్చి ఉన్నారో అది కూడా విద్యాసాగరరావు గారు చెప్పి ఉన్నారు. మనము అనుకున్న మాట వాస్తవమే అధ్యక్షా, స్పీకర్‌గా వారికి డిస్‌క్రిషనరీ అధికారం ఉందని అన్నారు కూడా. He was exploited like that. ఈ 15 నిమిషాల బి.ఎ.సి.లో నిర్ణయించింది కాదని అరగంట మాట్లాడినా బోధపడడం లేదు. వాలెట్టి ఉన్న వారు మాట్లాడాలి. మాలాంటి వాలెట్టి లేని వారు కూర్చుని వినాలి. అది నా ఉద్దేశం. Kindly let us co-operate with the chair. మన కష్ట సుఖాలు చెప్పుకుందాం. Ultimate decision - you leave to the chair. ఏమైనా దయచేసి మీకు అవకాశం యివ్వాలని నేను ఒప్పుకుంటున్నాను. But not by pressure. We request all of your support. We leave it to the discretion of the chair.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాసాగరరావు గారు,క్వశ్చన్ ఇచ్చిన వారిలో మీరూ ఉన్నారు. కాని ఆ సమయంలో మీరు లేకపోయినా, లాస్ట్‌లో వచ్చినా మీకు అవకాశం ఇచ్చాను. 3, 4 సార్లు ఈ క్వశ్చన్ విషయములో మాట్లాడారు. 5 నిముషాలలో పూర్తి చేసుకోవాలని అనుకున్నాము. మీరు మాట్లాడిందే కనీసం ఈ విషయం 10 నిముషాలు ఉంది. ఈ క్వశ్చన్‌కి సంబందించి మీకు ఇంకా ఎంత టైమ్ ఇవ్వాలి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మా హక్కులను వారి పణంగా పెట్టి బాపిరాజు గారికి దత్తం చేయలేదు. మేము సహకరిస్తాము అన్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీకే కాదు హక్కులు, ఇక్కడ ఉన్న 294 మందికి హక్కు ఉంది. అందరి ప్రశ్నలకు జవాబులు రావాలి కదండీ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అందరికి హక్కు ఉంది. మీరు ఏది చెబితే అది వింటున్నాము. మాకన్నా ఎక్కువ మీరే చెపుతున్నారు. మీరు దయచేసి రికార్డ్ తీయండి. మేము ఎన్ని ప్రశ్నలు వేశాము. ఎన్ని సమాధానాలు వచ్చాయో తెలుస్తుంది. గౌరవనీయ రోశయ్య గారు చాలా సామరస్యంగా చెప్పారు. మా అందరి బాధ ఒక్కటే. ఆ ప్రాజక్టు క్రుంగి పోయిందో లేక కూలిపోయిందో కాని ఆ మాట వాస్తవం. ఆ కంట్రాక్టర్ డిస్‌క్వాలిపై కావాలనే మా ఆవేదన. మా అప్రహెన్షన్ ఏమిటంటే వరల్డ్‌బ్యాంక్, మిగతా కాంట్రాక్ట్స్‌కి ఆయన టెండర్స్ వేసి క్వాలిపై అవుతున్నాడు. ఆయనకు టెండర్స్ రాబోతున్నాయన్నదే మా అప్రహెన్షన్. నేను ఏమీ చేయలేను అని మంత్రిగారు అంటున్నారు. రోశయ్య గారిని, సమరసింహా రెడ్డి గారిని, బాపిరాజు గారిని, అతిరధ మహారధులైన వారిని వేడుకొంటున్నాను. అయ్యా అన్ని డిపార్ట్ మెంటులకూ మీరు తెలియజేసే ఈ మహాశయుడికి మళ్లీ ఇంకో కంట్రాక్టు రాకుండా చూడమని మేమంటే, మేము చూడలేమని వారంటే ప్రజలే నిర్ణయిస్తారు. మేము కూర్చుంటాము / He is a culptrit and again he is likely to get that tenders. మేము అందరమూ చూడమని రిక్వెస్టు చేస్తున్నాము. అతను వరల్డ్ బ్యాంక్ కంట్రాక్టులు చేసినా అవి కూడా నాశనం అయిపోతాయి. అతనికి టెండర్సు రాకుండా మీరు డిపార్టుమెంటుకి లెటర్సు వ్రాయండి. ఒక్క లెటరుతో అవుతుంది. రోశయ్య గారు తలచుకుంటే 5 నిముషాలలో అయిపోతుంది. కాబట్టి మీరందరూ ఆలోచన చేసి ఒక అస్యూరెన్సు ఇవ్వండి. మేము కూర్చుంటాము.

9.30 ఉ॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అస్యూరెన్సు అంటే మరి ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీకు నమస్కారం చేస్తాను. దయచేసి మీరు రిప్లయి ఇవ్వకండి.

శ్రీ కె. విద్యాధరరావు :- గౌరవ రోశయ్య గారు చాలా అనుభవజ్ఞులు. పెద్దవారు. ఇద్దరు లేచారా, ముగ్గురు లేచారా మాట్లాడడానికి చూడండి అంటారు. శాసనసభ వ్యవహారాలు కానీ, పద్ధతులు కానీ మాకు తెలియకుండా లేవు. వయసులో చిన్నవాళ్లం అయినా డిసిప్లిన్ అంటే ఏమిటో, క్రమశిక్షణ అంటే ఏమిటో వారికన్నా మాకు ఎక్కువ తెలుసు. వారి లాగా నేను అవకవతవక ఆరోపణలు చేయడం లేదు. కుక్కలు కట్టి ఊరేగించారన్న ఆరోపణలు చేయడం లేదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షం మేమయినప్పుడు - ఒకసారి మేము అడిగినప్పుడు దానికి చక్కగా తమరు కనుక గుర్తించి ప్రతిపక్షానికి ఒకసారి మైకు ఇస్తే ఇంతమంది లేవరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారికి ఒకసారి ఇస్తే మీకు ఎనిమిది మంది లేడర్స్‌కూ ఇస్తున్నాను. ఒకసారి ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు :- ఏమిటి సర్? లీడర్స్‌కు ఇస్తున్నామూ అంటే 'ఇటీజ్ ఆవర్ రైట్ టు డిమాండ్". మా ఆరోపణ ఏమంటే - విద్యాసాగర రావు గారు చెప్పినా, ఏ ప్రతిపక్షం వారు చెప్పినా కూడా - మంత్రి గారు స్పెసిఫిక్‌గా ఒప్పుకొన్నారు. బ్రిడ్జి కృంగిపోయింది. ఆర్.ఇండ్‌బి.లో డిస్ క్వాలిఫై చేసామని చెప్పారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని అన్నారు. ఈ బ్రిడ్జి కృంగిపోయాక, కమిటీ ఆఫ్ ఎంక్వయిరీ వేసాక, మళ్లీ అదే కంట్రాక్టర్‌ని ఇరిగేషన్ డిపార్టుమెంటులో పెద్ద ఘనుడని - కేంద్రం స్థాయిలో ఉండే పబ్లిక్ అండర్ టేకింగ్స్‌ను అన్ని డిస్‌క్వాలిఫై చేసి 8 పాకెజెస్ రూ. 150 కోట్లకు ఒక్కడిని ప్రీ క్వాలిఫై చేసారు. అందులో ఈ జి. రామచంద్రారెడ్డి, ఎక్స్ ఎం.ఎల్.సి ఆఫ్ కాంగ్రెస్ పార్టీని మీరు క్వాలిఫై చేసారు. బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నాడు, అతని పైన రిపోర్టు వచ్చేంత వరకూ అతనికి టెండర్ షెడ్యూల్ ఇవ్వకుండా ఆపుతామని సుమోటో ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూ మాకు హామీ ఇవ్వండని ఒక మాట అడిగాము. రోశయ్య గారు చెబుతున్నారు. మేము ఎవరినీ సీల్ చేయవలసిన అవసరం లేదు, ఎటువంటిదీ దాయవలసిన అవసరం లేదూ. కరప్షన్‌ను మేము వెనకేసుకు రావలసిన అవసరం లేదూ అంటున్నారు. అటువంటి కంట్రాక్టర్‌ను ఒక హైవే మీద బ్రిడ్జి కట్టలేని కంట్రాక్టర్‌ను - అతను కట్టిన బ్రిడ్జి ప్రారంభించక ముందే కృంగిపోయిందీ అని చెబుతూనే - అతనికి రూ. 150 కోట్లు మేజర్ భాగం ప్రపంచ బ్యాంకు సహాయంతో నిర్వహిస్తున్న దానిని - ఆ కంట్రాక్టర్‌కు మీరు ప్రీ క్వాలిఫై చేసి టెండర్ షెడ్యూల్స్ ఇచ్చారని మేము స్పష్టంగా చెబుతుంటే - మేము ఏమీ దాయడం లేదూ - అతనికి టెండర్స్ ఇవ్వడానికి వీలు లేదని మీరు ఆదేశాలు ఇస్తారా? హామీ ఇస్తారా? ఇందాక మీరు జాయింట్ రెస్పాన్సిబిలిటీ అన్నారు. హామీ ఇస్తారా అని అడిగితే ఎందుకు జవాబు చెప్పరు? జవాబు చెబితే ఇంత రభస ఎందుకు అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జవాబు చెప్పారండి.

శ్రీ కె. విద్యాధరరావు :- మీరు కాదండీ సర్. ఆయనను చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మినిస్టరు గారూ మీ జవాబుతో వారు తృప్తిపడక కంటిన్యుయస్ యాజిటేషన్ చేస్తున్నారు. మీరు కూడా పంతాలకూ పట్టుదలలకూ పోకుండా కొంచెం కన్సిడర్ చేసినా సరిపోతుంది. మరి వారు సర్దుకున్నా సరిపోతుంది. అంతేగానీ ఈ రకంగా హౌస్‌ని డిస్టర్బ్ చేయాలని చెప్పి ...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- వాళ్లు కావాలన్న ఆన్సర్ చెప్పమంటారా? లేకుంటే వాస్తవం చెప్పమంటారా ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఎవరినీ కూడా రక్షించాలీ అన్నది ప్రభుత్వ ధ్యేయం కాదు. కాబట్టి అంత స్పష్టంగా మేము కూడా ఎవరూ అడగకపోయినా కూడా ఎక్స్‌పర్ట్ కమిటీని వేసాము. రిపోర్టు అడుగుతున్నాము. అధ్యక్షా, తమరికి తెలియనిది కాదు. నేరం చేసారని 10 మందికీ తెలిసిన తరువాత ఒక జడ్జి దగ్గరకు పోయిన తరువాత, ఒక న్యాయమూర్తి దగ్గరకు పోయిన తరువాతనే వారికి శిక్ష వేయడం. వేయకపోవడం జరుగుతుంది. ఎక్స్‌పర్ట్ కమిటీ ఉంది. నేరారోపణ చేస్తారు. చేసిన తరువాత బోర్డ్ ఆఫ్ సి.ఇ.ల దగ్గర ఈ విషయం వస్తుంది. దానిలో ఇరిగేషన్ సి.ఇ. గారు, పంచాయతీరాజ్ సి.ఇ. గారు మరియు పబ్లిక్ హెల్త్ సి.ఇ. ఉన్నారు. ఈ

ముగ్గురూ నిర్ణయం తీసుకొంటారు. ఎప్పుడయితే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందో అప్పుడు ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరుగుతుంది. అది మిగతా డిపార్టుమెంటులకు కూడా వర్తిస్తుంది. వారు ముగ్గురూ ఉన్నారు కాబట్టి మిగతా డిపార్టుమెంటులకూ ఆటోమ్యాటిక్‌గా వర్తిస్తుంది. దీనిని గురించి ఎందుకు సభ్యులు ఇంత ఆందోళన చెందుతున్నారో నాకు అర్థం కావడం లేదు. అయ్యా ప్రాసెస్ జరుగుతోంది. అది రెండు, మూడు నెలలో కంప్లీట్ చేస్తామూ అని చెబుతుంటే కూడా వెంటనే శిక్ష వేయండి అంటే ఎట్లా? ఇదెక్కడ అధ్యక్షా? న్యాయమూర్తి వద్దకు పోవాలా? వారు వినాలా? చెప్పాలా? ఇదేదీ లేకుండా సూమోటో అంటే ఎట్లా? రీజనల్ టైం ఇవ్వాలి. ఆపర్చ్యునిటీ ఇవ్వాలి. లేకపోతే కోర్టుకు పోయే దానికి అవకాశం ఉంది. వాళ్లు కోర్టులో చేసుకోవడానికి అవకాశం ఉంది. అది లేకుండా పకడ్‌బందీగా చేస్తుంటే పదే పదే చేయమని వారంటున్నారు. ఎవరినీ రక్షించే దానికి కాదు. రక్షించే దానికిపోతే ఎంక్వయిరీ వేయవలసిన అవసరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు :- ఆదేశాలు ఇవ్వలేదూ అంటున్నారు. ఎవరినీ రక్షించేది లేదూ అంటున్నారు. ఈ లోపు టెండర్ షెడ్యూల్స్ అన్నీ ఇచ్చేస్తారు. టెండర్స్ పిలుస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మిగతా డిపార్టుమెంటులకు కూడా ఇంటిమేట్ చేస్తాము అంటున్నారు. అయినప్పుడు అందరికీ కూడా విషయం తెలుస్తుంది అని చెప్పారు కదా :

(అంతరాయం)

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :- అది కాదు సర్. ఆఫ్టర్ ఎంక్వయిరీ అంటున్నారు. ఈ లోపల ఏమి యాక్షన్ తీసుకొంటారు?

Mr. Dy. Speaker :- I request the Hon'ble Minister to take the feelings of the opposition Members into consideration and act upon.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- తప్పకుండా మీ అడ్వయిస్ పాటిస్తాము.

శ్రీ డి. శివరామరాజు :- మినిస్టరు గారు అస్యూరెన్సు ఇవ్వమనండి.

Mr. Dy. Speaker :- You have utilised so much time for that.

శ్రీ కె. విద్యాధరరావు :- మైక్‌లో రావాలి. I do agree. Give me an opportunity.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ది రూలింగ్ పార్టీ మస్ట్ సమ్‌హౌ అడ్జస్ట్.

(అంతరాయం)

శ్రీ డి. శివరామరాజు :- అన్ని డిపార్టుమెంటలకూ అప్పగించే బాధ్యత లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆ మేరకు యాక్ట్ చేస్తామూ అన్నారు.

శ్రీ డి. శివరామరాజు :- తమరు ఇచ్చింది అస్యూరెన్ కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ ఫీలింగ్స్ కన్సిడరేషన్‌లోకి తీసుకుని యాక్ట్ చేయమని నేను కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. ఆ మేరకు వారు కూడా యాక్ట్ చేస్తామని చెప్పారు. హీ వాజ్ అగ్రీడ్ టు యాక్ట్ అపావ్. మళ్లీ తిరగతోడితే ఎట్లా.

నాగార్జున విశ్వవిద్యాలయంలో దుర్వినియోగం

45-

* 1705-(ఒ)-సర్వశ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు), టి. వెంకయ్య (తాడికొండ), జి. వీరాంజనేయులు (మంగళగిరి), ఎస్. సంతోష్ రెడ్డి (అర్మూర్), శ్రీమతి పి.జె. అమృతకుమారి (పాలకొండ) :- ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) నాగార్జున విశ్వవిద్యాలయంలో 4.5 కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసికొన్న చర్య ఏమి :

(ఇ) విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ యొక్క వ్యయంపై ఏవైనా ఆంక్షలున్నాయా : అయినచో అందుకు సంబంధించిన వివరాలేమి :

(ఈ) 1988 నుండి 1990 వరకు నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ యొక్క టెలిఫోను బిల్లుల నిమిత్తం ఎంత చెల్లించారు ?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి) :- (అ) లేదండీ

(ఆ) నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎల్‌డి క్లర్క్ శ్రీ డి. వెంకటరావు రూ. 52,658/-ల మేరకు సాంఘిక సంక్షేమ ఉపకార వేతనాల మొత్తాలను దుర్వినియోగపరచినందుకు గాను ఆయనను 1983లో విశ్వవిద్యాలయం సర్వీసు నుండి డిస్మిస్ చేయడమయింది.

(ఇ) వైస్ ఛాన్సలర్‌కు రూ 2.00 లక్షల వరకు వ్యయం చేయడానికి అనుమతిస్తూ కార్యనిర్వహక మండలి తీర్మానించింది. ఈ వ్యయం 2.00 లక్షలకు మించినట్లయితే, కార్యనిర్వహక మండలి అనుమతి పొందవలసి ఉంటుంది.

(ఈ) నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నివాసంలోని టెలిఫోన్‌కు 1988-89 సంవత్సరంలో రూ. 16,016లు, 1989-90 సంవత్సరంలో రూ. 22,269లు ఖర్చయింది.

9.40 ఉ॥ శ్రీ సి.హెచ్. జయరాంబాబు :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో నాగార్జున యూనివర్శిటీలో రూ. 4.5 కోట్లు దుర్వినియోగం జరిగిందా అంటే, లేదని, కొన్ని వేల రూపాయలు మాత్రమే దుర్వినియోగం జరిగిందని, ఎల్‌డిసిని డిస్‌మిస్ చేశారని చెప్పారు. ఇది ఒక పెద్ద తెలుగుదేశం క్యాంప్ ఆఫీసు లాగా తయారైందని, ఎందుకంటే, యూనివర్శిటి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రారు గాని, వారి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ అక్కడ ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను, బ్యాక్‌వర్డ్ క్లాసు వారిని, హరిజనులైన ఎంప్లాయీస్‌ను హెరాస్ చేస్తున్నారు. వారి సమాధానంలో టెలిఫోన్ విషయంలో కూడా చాలా కొద్దిగా ఖర్చు చేయడం జరిగిందని, అడ్‌హక్ కౌన్సిల్ ఆమోదం ఇచ్చిందని తెలియజేశారు. దుర్వినియోగం జరిగింది కాబట్టి, ఒక సభా సంఘాన్ని వేసి విచారణ జరిపించాలని కోరుతున్నాను, అందుకు మంత్రిగారు ఒప్పుకుంటారా లేదా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- సభాసంఘం అక్కరలేదు. నేను క్లియర్‌గా చెప్పాను. వారు అడిగినట్లుగా రూ. 4.5 కోట్లు దుర్వినియోగం అయినట్లు దాఖలాలు ఏమీ లేవు. సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించి స్కాలర్‌షిప్‌లో రూ. 52,648 డ్రా చేస్తే, డిపాజిట్ చేయడంలో క్లర్కు దుర్వినియోగం చేశారనే మిషతో అతన్ని ఉద్యోగం నుంచి తీసేశారు. ఇక్కడ నేను అనుమానపడుతున్నాను. కారణం ఏమిటంటే the responsible principal who has done this should be made answerable, but not the clerk. 1983లో కేసు జరిగితే, మంగళగిరి పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు పెడితే ఈనాటి వరకూ కూడా చర్య తీసుకోలేదు. దాని గురించి చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. రాబట్టడానికి క్లర్కు దగ్గర ఏమీ లేదు. పైగా, దీని మీద ఎంక్వయిరీకి ఎవరు అయితే బాధ్యులో ఆ ప్రిన్సిపాల్‌నే ఎంక్వయిరీకి వేశారు. నాకు అనుమానం కలుగుతున్నది. దిస్ ఏస్‌పెక్ట్ విల్‌బి లుక్‌డ్ ఇన్‌టు.

శ్రీ సి.హెచ్.జయరాంబాబు :- అక్టోబరులోనే టెలిఫోన్ 20 వేలు వచ్చింది. అక్కడ చాలా దుర్వినియోగం జరిగిందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మినిస్టరు గారు ఎగ్రీ అయ్యారు. విచారణ జరిపిస్తారు.

విశ్వవిద్యాలయ సిబ్బంది వేతనముల హెచ్చింపు

46-

*1706-(జడ్)-సర్వశ్రీ జి. నరసయ్య (ఎల్లందు), ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల) :- ఉన్నత విద్యాశాఖ మంత్రి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల బోధనేతర సిబ్బంది, వారియొక్క వేతన స్కేళ్లు హెచ్చించుటకు మరియు ఎడ్వాన్స్ మెంట్ స్కీమును వర్తింపజేయుటకు ఒక మెమోరాండంను 1990, జనవరిలో మంత్రిగారికి సమర్పించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : (అ) అవునండీ.

(ఆ) 1986 నవరించిన వేతనపు స్కేళ్ళను వర్తింపచేస్తూ 30-3-1988 నాటి ఆర్థిక ప్రణాళిక శాఖ ఎం.ఎస్.నెం. 78 జి.ఓలో ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. 22 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసిన సందర్భంలో అడ్వాన్సుమెంటు పథకం మొదలగు వాటిని వర్తింపచేయడానికి సంబంధించి ఆర్థిక భారం ఏ మేరకు ఉండగలదన్న విషయమై విశ్వ విద్యాలయాల నుండి సమాచారం ఇంకా అందవలసి ఉంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- అధ్యక్షా, ఇది 1986కు సంబంధించిన విషయం. ఈనాటికీ దానికి సరైన సమాధానం రాలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో రాలేదు, కాంగ్రెసు ప్రభుత్వంలో రాలేదు. విద్యాశాఖ మంత్రులు అనేక మంది హేమాహేమీలు మారారు - మారినప్పటికీ కూడా దానికి సరైన సమాధానం రాలేదు. ఇది చాలా అన్యాయం. దానివల్ల సమస్య పరిష్కారం కాదు. ఏదో ఇక్కడ శాసనసభ్యులు ప్రశ్నలు వెయ్యడం సమాధానాలు తెప్పించుకోవడం ఆనవాయితీగా

ఏర్పడింది కాని వాస్తవంగా దానికి సంబంధించిన విషయంలో ఎందుకు ఆలస్యం అవుతుంది? ఇంత దీర్ఘకాలంగా ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ఇప్పుడు, ప్రశ్నను అంగీకరించానని గౌరవనీయులైన జనార్ధనరెడ్డి గారు చెబుతున్నారు. అయితే, ఇంతకాలం ఆలస్యం కావడానికి కారణం ఎవరు? గత తెలుగుదేశ ప్రభుత్వం కారణమా? ఇప్పటి కాంగ్రెసు ప్రభుత్వం కారణమా? కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్న హేమాహేమీలు - విద్యాశాఖ మంత్రులు కారణమా? ఆ వివరాలు సభకు కావాలి?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- నా జవాబులోనే ఉందండి. విశ్వవిద్యాలయాల నుంచి రావలసినటువంటి జవాబు యీ 22 సంవత్సరాల ప్రమోషన్స్ స్థాయి తీసుకుంటే, సైనానియల్ కమిట్‌మెంటు ఎంత ఉంటుందని అడిగితే, అది యూనివర్సిటీస్ నుంచి రావాలి. బహుశ అక్కడికి రాస్తే కూడా నాన్‌టీచింగ్ స్టాఫ్ కారణం కావచ్చు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- వారే కారణం నిజమే అయితే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి? వారు కారణమని తప్పించుకోవడం ; ఇది కేవలం బాధ్యతారాహిత్యం. ఇచకారణం తప్ప ఇంకొకటి ఏమీ కాదు.

హైదరాబాద్, అడిక్‌మెట్‌లోని అంజయ్యనగరులో చెత్తకుప్పలను పడవేయుట

47-

* 1773- శ్రీ యమ్. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- పురపాలక శాఖ మరియు న్యాయస్థానముల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) అడిక్‌మెట్ ఏరియాలో గల అంజయ్యనగరులో హైదరాబాదు పురపాలక సంఘము వారు చెత్తకుప్పలను పడవేసి వాటిని కాల్చి దగ్ధం చేస్తున్న విషయము వాస్తవమేనా?

(ఆ) ఆ చెత్తను కాల్చుటవలన వచ్చు చెడ్డవాసన మరియు పొగలవలన అచ్చట ప్రజలకు చాలా అసౌకర్యముగ ఉన్న విషయము ప్రభుత్వమునకు తెలుసా :

(ఇ) అయినచో, ఆ చెత్త కుప్పలను నివాస ప్రాంతములలో పడవేసి కాల్చకుండుటకు తీసికొన్న చర్యలేమి?

పురపాలకశాఖ మంత్రి (శ్రీ ఎం. నర్సింహారెడ్డి) :- (అ) అవునండీ. దోమల ఉత్పత్తికి స్థావరాలైన గోతులను పూడ్చేందుకు గాను, ఇప్పుడు ఉపయోగంలో లేని చిన్న చిన్న చెరువులలో చెత్తను నింపడం జరిగింది. కార్పొరేషన్ చెత్తను తగుట బెట్టడం లేదు. అయితే చెత్తకుప్పలపై మట్టి పోసి పూడ్చడం జరుగుతున్నది.

(ఆ) అవునండీ. చెత్తకుప్పల మీద మట్టిని పోయడంలో అప్పుడప్పుడు జాప్యం జరిగింది. అందువల్ల దుర్వాసన వచ్చి ఉండవచ్చు.

(ఇ) కార్పొరేషన్ ఆరు నెలల నుంచి చెరువులో చెత్తను నింపడం ఆపివేసింది. చెత్తను తగులబెట్టలేదు. కార్పొరేషను జాగ్రత్తవహించి నంఘ విద్రోహులు చెత్తను తగులబెట్టడాన్ని నివారించేందుకు ప్రయత్నిస్తున్నది.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా. ముషీరాబాదు నియోజకవర్గంలోని అడిక్‌మెట్, అంజయ్యనగర్ అనే ప్రాంతాలలో - నివాస స్థలాలు ఉన్న ప్రదేశాలలో జంటనగరాలలో ఉన్న చెత్తా చెదారం అంతా రోజూ కొన్ని వందల లారీలలో తెచ్చి కాల్చడం జరుగుతుంది. దాని వల్ల అక్కడ ఉండే ప్రాంతవాసులకు రాత్రి అంతా పడుకోలేని పరిస్థితి ఉంది. అనారోగ్య కారణాలకు కారణం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి, గతంలో నేను ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యునిగా మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారిని అక్కడ దొరా చేయించడం, ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. దానిమీద ఇంతవరకు కూడా మునిసిపల్ కార్పొరేషన్ వారు, మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఆరోగ్య సిబ్బంది కూడా ఇంతవరకు ఏమీ చర్యలు తీసుకోలేదు. విపరీతమైన చెడ్డ పొగవల్ల అనారోగ్య కారణాలకు గురి అవుతున్నారు. మంత్రిగారు తగలపెట్టడం లేదన్నారు. నేను మంత్రి గారితో మనవి చేస్తున్నాను. మీరు ఒకసారి వెళ్లి చూడండి? అక్కడ పరిస్థితి ఏమిటో. అక్కడ ప్రజలను కలవండి? ఉస్మానియా యూనివర్సిటీ, లలితనగర్, అడిక్‌మెట్, విద్యానగర్ ప్రాంతాలలో రాత్రి అంతా పొగలతో కమ్ముకుని ఉంటుంది. కాబట్టి, దయచేసి దానికి మీరు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా నిర్దుష్టమైన చర్య ఏమి తీసుకోబోతున్నారో చెప్పాల్సిందిగా మనవి చేస్తున్నాను.

Sri N. Narasimha Reddy :- This dumping of garbage was stopped from January, 1990. As a result, a small portion was left over which is still causing some nuisance. I have directed the authorities to cover it with debris so that foul smell does not emanate.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఏమిటి, తెలుగు రాదా? స్పీకరు గారి రూలింగు ఉన్నది. ఇంగ్లీషులో చెప్పినా, తెలుగులో సమాధానం చెప్పలేని మంత్రిగారు ఉంటే, దయచేసి తెలుగులో ఆ సమాధానం అందచేయాలని రూలింగు ఉన్నది. ఇది ఆంధ్రప్రదేశ్ శాసనసభ - ఇది ఇంగ్లండు కాదు.

9.50 ఉ॥ శ్రీ ఎం. నరసింహ రెడ్డి :- డంపింగ్ చేయడానికి నగరంలో మూడు స్థలాలు ఉన్నాయి. హయత్‌నగర్ వద్ద ఉన్న మన్సూరాబాద్, గోల్కొండ, కొంపల్లి. నిజామాబాద్ రోడ్. అయితే గార్బేజి ఫిల్ చేసి, డెబ్రిస్ చేస్తే, ఆ బొందలు పూడుతాయని, బొందలలో నీరు నిలిచి, దోమలు ఎక్కువగా వస్తున్నాయి కనుక ఈ రకంగా చేయాలన్న నగరవాసుల విజ్ఞప్తి మేరకు ఈ రకంగా చేయడం జరుగుతుంది. డంపింగ్‌కి మాత్రం అప్పుడప్పుడు గార్బేజి లెవల్ చేసి, దాని మీద ఒక వరుస మన్ను వేయడం జరుగుతోంది. ఒక్కొక్కసారి మునిసిపల్ కార్పొరేషన్‌లో లెవెలర్స్ తక్కువగా ఉండడం కారణంగా లెవలింగ్ ఆలస్యంగా జరుగుతోంది. మునిసిపల్ కార్పొరేషన్ కాలబెట్టడం లేదు. కొంతమంది మిస్‌క్రియెంట్స్ చెత్తను తగలబెట్టి, అందులో గాజు ముక్కలు, మూతలు, బారెన్ పీసెస్‌ను ఏరుకుంటున్నారు కనుక ఇటువంటివి జరుగుతున్నాయి. నేను మునిసిపల్ కార్పొరేషన్ వారికి చెప్పాను. ముందు ముందు ఇట్లా కాలబెట్టడం కానీ, బొందలలో వేసినా సరే, మన్నుతో డెబ్రిస్ వరుస వేయించాలని ఆజ్ఞాపించడం జరిగింది. ముందు ముందు ఇటువంటివి రావు. కోదండరెడ్డి గారు చెప్పారు. నేను కూడా వ్యయంగా వెళ్లి, చూసి నివారణ చేయించే ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్) :- నాకు అవకాశం ఇవ్వండి. సిటీ అంతా చెత్త కుప్పలతో నిండి ఉంది. ఒక్క చోటకు మంత్రిగారు వెళ్లి చూస్తానంటె ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు చెప్పారు. ఇక సప్లిమెంటరీలకు అవకాశం లేదు. (మంత్రి గారితో) చాలామంది కంప్లెయింట్ చేస్తున్నారు. సీరియస్ యాక్షన్ తీసుకోండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- మన్సూరాబాదు విషయంలో షిఫ్ట్ చేసేందుకు ప్రపోజల్ ఉంది. ఆల్టర్‌నేటివ్ సైట్ ఈజ్ బీయింగ్ సెర్చ్డ్

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. బాల్‌రెడ్డి :- నగరంలో శానిటేషన్ బాగాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మంత్రిగారూ, సంబంధిత ఎం.ఎల్.ఎలను పిలిచి మాట్లాడండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- సిటీ ఎం.ఎల్.ఎలతో మీటింగ్ పెట్టడానికి ఒక డేట్ ఫిక్స్ చెప్పి పిలవడానికి సిద్ధంగా ఉన్నాను. అక్టోబరు మొదటి వారంలోనే పిలుస్తాను. వారు అడగకముందె పెట్టడానికి సిద్ధమయినాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రైట్. సిటీ ఎం.ఎల్.ఎ.లను పిలిచి డిస్కస్ చేస్తారు. నెక్స్ట్ క్వశ్చన్ నెం. 1304.

శ్రీ పి. సుధీర్‌కుమార్ (మలక్‌పేట్) :- ఒక్క విషయం ఎనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లేదండీ ఇంక. మీ ఫీలింగ్స్ మంత్రిగారు అర్థం చేసుకున్నారు. మీటింగ్ పెడతామని అన్నారు.

శ్రీ పి. సుధీర్‌కుమార్ :- మంత్రిగారు చెప్పింది నిజం కాదు. అఫిషియల్స్ మిస్‌లీడ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అందుకే మీటింగ్ పెడతామని ప్రామిస్ చేశారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో క్వశ్చన్ ఆఫ్ మైకు టు ఎనిబడీ. దయచేసి కో ఆపరేట్ చెయ్యండి. సుధీర్‌కుమార్ గారూ మీ అభిప్రాయాలను తీసుకుని యాక్ట్ చేస్తారు. ఎం.ఎల్.ఎలతో మీటింగ్ పిలుస్తారు. అప్పుడు చెప్పండి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- అడగనివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సుధీర్‌కుమార్ గారూ దయచేసి కూర్చోండి. ప్రొసీజర్ డీవియేట్ కాకండి.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా) :- అడ్వయిజరీ కమిటీలో అనుకున్నాము. ఈ రోజు రెండు ప్రశ్నలకే ఇంత టైం పడితే ఎట్లా? మీరు ఆపాలి.

శ్రీ పి. సుదీర్‌కుమార్ :- రూల్‌కి భిన్నంగా పోతే ఎట్లా? మాకూ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూల్ అంటే రూలే. డీవియేట్ కమ్మని నన్ను ఫోర్స్ చెయ్యకండి. నో. విత్‌డ్రా ఆల్ ది మైక్స్.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ఇదేమి అన్యాయం అధ్యక్షా. మాకు పూర్తిగా సమాధానం రాలేదు.

శ్రీ పి. సుదీర్‌కుమార్ :- అధ్యక్షా ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంక వదిలేయండి.

శ్రీ ఇబ్రహీం చిన్ అమ్దుల్లా మస్కతి :- ఒక్క సప్లిమెంటరీకి ఒప్పుకుని, ఇదేమిటి? ఒక్క ప్రశ్నకే అరగంట సమయం తీసుకుంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎవరూ కోఆపరేట్ చెయ్యడం లేదు. ప్లీజ్ అడ్వయిజ్ చేయండి మెంబర్స్‌ని. ఫస్ట్ వీక్‌లో సిటీ ఎం.ఎల్.ఎలతో మీటింగ్ పెడతామన్నారు. అప్పుడు అభిప్రాయాలు చెప్పండి. విత్ డ్రా ఆల్ ది మైక్స్. మినిస్టర్ ఫర్ సివిల్ సప్లయిస్ ...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. సుదీర్‌కుమార్ :- అభిప్రాయాలను తీసుకోనివ్వండి. కానీ ఇప్పుడు అడగనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు మీరు అడగడానికి వీలు లేదండీ. అర్థం చేసుకోకపోతే ఎట్లా? వన్ అవర్ తరువాత, ప్రశ్నకి ఒక సప్లిమెంటరీనే. క్వశ్చన్ చేసిన వారిలో మీ పేరు కూడా లేదు. దయచేసి కూర్చోండి. సిటీలో ఇబ్బందులు తెలుసు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- నా ప్రశ్న పూర్తి కాలేదు. సమాచారం రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వచ్చిందండీ, మీటింగ్ పెడతామన్నారు. సభ్యులు కోఆపరేట్ చెయ్యకపోతే ఎట్లా?

శ్రీ కె. బాపిరాజు :- రూలింగ్ పార్టీ అయినా అందరు సభ్యులూ కోఆపరేట్ చేస్తేనే జరుగుతుంది. రూలింగ్ పార్టీలో 180 మంది ఉన్నారు. ఎంతో సహకరిస్తేనే జరుగుతుంది. చిన్న చిన్న సమస్యలుంటే రెక్టిఫై చేసుకోవచ్చు అన్ రికార్డ్ కామెంట్ చేయరాదని కొరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూల్ ఫాలో అయ్యేట్లుగా రూలింగ్ పార్టీని అదుపు చేస్తే, తరువాత నేను వారిని అడిగే అవకాశం ఉంటుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఇది పెద్ద ఇష్యూ. చిన్నది కాదు. మంత్రి గారికి తెలుసు. అడగనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ డోంట్ పోర్స్ మీ. ఈ విషయంలో సుదీర్‌కుమార్ గారికి అవకాశం ఇస్తే, మిగతా విషయాలలో అందరూ అడుగుతారు. రూల్ రూలే. అంత ప్రాబ్లం ఉంటే అర్జెంట్ క్వశ్చన్ ఒకటి ఇవ్వండి. అడ్మిట్ చేసి తప్పకుండా అవకాశం ఇస్తాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్ :- హవుస్‌లో మేము చెప్పదలచుకున్నాము.

10.00 ఉ॥

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- అధ్యక్షా, సిటీ ఎం.ఎల్.ఏలతో ఇది వరకు నేను ఆలోచించాను. వారి సమస్యల గురించి నేను ఒకమీటింగ్ కన్వీన్ చేస్తున్నాను. డేటు ఫిక్స్ చేయలెదు. ఫస్ట్ వీక్ అక్టోబరులో మీటింగ్ పెట్టవచ్చు. వారితో మొదట అజెండా తెప్పించుకొని వారికి ఏమీ ఇబ్బందులున్నాయో తెలుసుకొని మునిసిపల్ అధారిటీస్‌కు సర్‌క్యులేట్ చేసి నేను వాళ్ల సమస్యలు తీర్చే ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్ :- అధ్యక్షా ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సుధీర్‌కుమార్ గారూ మీ ప్రాబ్లెమ్స్ ముందు వారికి ఇవ్వండి. వారి రిప్లయిస్ తెప్పించి ఇస్తారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సమస్యలు ఇచ్చి జవాబులు తెప్పించి, ఇదంతా కాలయాపన అవుతుంది. మీటింగ్ పెట్టమనండి. అది ఎప్పుడో చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఫస్ట్ వీక్ ఆఫ్ అక్టోబరులో పెడతాము అన్నారు కదా? ఈ లోపల మీ సమస్యలు వారికి ఇవ్వండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- ఫస్ట్‌వీక్ ఆఫ్ అక్టోబర్‌లో పెడతాము. ఇప్పుడు వారు అడిగే దానికి మన్సూరాబాద్ వారి కాన్‌స్టిట్యుయన్సీలో ఉంది. నియర్ హయత్‌నగర్. ఇక్కడ ఏదయితే డంపింగ్ చేస్తున్నారో అది వాసన వస్తోంది. దానిని షిఫ్ట్ చేయాలని వారు కోరుతున్నారు. షిఫ్ట్ చేయాలనే ప్రపోజల్ ఉంది. ఆల్టర్నేటివ్ సైట్ కొరకు చూస్తున్నాము. ఆల్టర్నేటివ్ సైట్ వెతకగానే అక్కడ డంప్ చేస్తాము. ఏజ్ సూన్ యాజ్ పాజిబుల్ - డంపింగ్ ప్లేస్ ఎంత త్వరలో దొరికితే అంత త్వరలొ ప్రయత్నం చేస్తున్నాము. అధికారులతో చర్చించాము. ఎంత త్వరలో వీలయితే అంత త్వరగా షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- జంట నగరాలలో ఏ కాలనీలలొ చూసినా చెత్త చెద్దారంతొ నిండి ఉంటున్నది. వీధి వీధీ చెత్తతో ఉంది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ లీవిట్ దేర్. ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడానికి మీ అందరితో మీటింగు పెట్టి చర్యలు తీసుకొంటామని వారు చెప్పారు. మీరు అక్కడికి వదిలిపెట్టకపోతే సభా సమావేశం వ్యర్థం అవుతుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- చెత్త క్లీన్ చేయడానికి కంట్రాక్ట్‌కి ఇస్తారా? ఎట్లా క్లీన్ చేస్తారు అన్నది చెప్పలేదు. ఎక్కడ చూచినా పెంటకుప్పలున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ వాళ్లు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. వీధి వీధికి చెత్తకుండీలు ఉన్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చెప్పారండీ. చెప్పారు. కోదండరెడ్డిగారూ మినిస్టర్ గారు అందుకోసమే సిటీ ఎం.ఎల్.ఏలతో మీటింగ్ కన్వీన్ చేస్తున్నారు. మీ ఫీలింగ్సు వారు నోట్ చేసుకున్నారు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- మీ అందరి సలహాలు తెప్పించుకొని తప్పకుండా త్వరలొ చెత్త కుండీలు కానీ, ఇంకేవయినా కానీ క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

బియ్యం సేకరణ మరియు పంపిణీ

48-

*1304-సర్వశ్రీ సి.హెచ్. గోవర్ధన్‌రెడ్డి, జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల) :- సివిల్ సప్లయిలశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా : (అ) ధాన్యం ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగులు రాష్ట్రంగా ఉన్న విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, బియ్యం సేకరణ మరియు పంపిణీ పనిని చేపట్టు అవసరం ఏదైనాగలదా ;

(ఇ) ప్రస్తుత పద్ధతిలో ఉత్పత్తిదారులు ధాన్యానికి గిట్టుబాటుకాని ధరలవల్లనూ, వినియోగదారులు బియ్యపు అధిక ధరల వల్లనూ బాధపడుతున్న విషయం వాస్తవమేనా :

(ఈ) అయినచో, యీ విషయంలో ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయ చర్యలను గూర్చి యోచిస్తున్నారా?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ ఎం. పద్మనాభం) :- (అ) అవునండీ.

(ఆ) బడుగువర్గాలకు చౌకధరలతో నిష్పక్షపాతంగా పంపిణీ చేయడానికి బియ్యం సేకరణ, ప్రభుత్వ పంపిణీ విధానం చాలా అవసరం.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి :- మన రాష్ట్రం ఫ్రీజోన్ చేసి ఔటాఫ్ స్టేట్ పోకుండా రిస్ట్రిక్ట్ చేసి రైతులకు గిట్టుబాటు ధరను కలుగజేస్తారా? రైతులకు ప్రాక్యూర్ చేసేదానికి అవకాశం ఉంది.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- ఇది చాలా ఇంపార్టెంటు విషయం కనుక హాఫ్-ఏన్-అవర్ డిస్కషన్‌కు ఎలా చేయండి.

శ్రీ ఎం. పద్మనాభం :- లేవీ తీసుకోవడం వల్లనే రైతులకు చాలా వరకూ గిట్టుబాటు ధర వస్తోంది అనుకొంటున్నాను. కొంతమంది గౌరవ సభ్యులు ఈ యొక్క ట్రేడ్‌ను నేషనలైజ్ చేసి పేద వారికి చౌకగా బియ్యం వచ్చేలా చూడమనీ, రైతులకు గిట్టుబాటు ధర ధాన్యం మీద వచ్చేలా చేయమని చాలా మంది చెప్పారు. ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి పరిశీలన చేస్తాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- స్పీకర్ సర్.. ఈ ప్రశ్న చాలా ఇంపార్టెంటు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- గవర్నమెంటు పరిశీలనలో ఉందని చెప్పారు కదా అక్కడికి వదిలేయండి. మీరు నోటీసు ఇవ్వండి. ఇచ్చినట్లయితే ఐ విల్ కన్సిడర్ ఇట్.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- థాంక్యూ, సర్.

సహకార చియ్యపు మిల్లులు

49-

* 1708 సర్వశ్రీ పి. వీరన్న (మహబూబ్‌నగర్), కె. రామచంద్రరావు (కోలాపూర్) గురునాథరెడ్డి (కోడంగల్) సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చియ్యపు మిల్లుల స్వయంభరణ శక్తిని పరిశీలించి, ఖాయిలా పడ్డ మిల్లులను మూయించు నిమిత్తం ఒక సర్వే నిర్వహించుటకు ఒక కమిటీని నియమించిన విషయం, రిజిస్ట్రారు, మరియు కమీషనరు పనికిరాని చియ్యపు మిల్లులను మూసివేయవలసినదిగ సిఫారసు చేసి, ఈ విషయంలో ప్రభుత్వ అనుమతిని కోరిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, రాష్ట్రంలోని ఖాయిలా పడిన సహకార చియ్యపు మిల్లుల మూసివేతకు తీసికోదల్చిన చర్య ఏమి:

(ఇ) ఖాయిలా పడిన సహకార చియ్యపు మిల్లుల మూసివేతకు ప్రభుత్వం అనుమతించినారా?

ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి) :- (అ) అవునండీ.

(ఆ), (ఇ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ కె. రామచంద్రరావు:- మంత్రివర్యులు కొత్తగా శాఖ తీసుకున్నట్లుగా ఉంది. ఒకటి పరిశీలనలో ఉంది. రెండు పరిశీలనలో ఉంది మరొకటి ఏమీ లేదు అన్నారు. అసలు ఖాయిలా పడ్డ మిల్లులు ఎన్ని? అవి ఎక్కడెక్కడ ఉన్నాయి. వివరాలు ఏమయినా చెప్పగలుగుతారా?

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- మన రాష్ట్రంలో 141 మిల్లులు ఉన్నాయి. వాటిలో 20 మిల్లులు కండెమ్ చేయడం జరిగింది. 44 మిల్లులు రన్నింగ్‌లో ఉన్నాయి. 72 మిల్లులు పొజిషన్‌ను బట్టి అదే పరిస్థితిలో ఉన్నాయి.

శ్రీ కె. రామచంద్రరావు:- కండెమ్ చేసిన మిల్లులు అంటున్నారు. వాటినేమయినా ఆక్షన్‌కి పెడుతున్నారా?

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- అమ్మకానికి పెట్టమని అధికారులు వ్రాసారు. వాటి గురించి ఆలోచన చేస్తున్నాము.

ప్రణాళిక మరియు ప్రణాళికేతర వ్యయము లోటును భర్తీ చేయుటకు గ్రాంట్ - ఇన్ - ఎయిడ్

50-

* 2115 పి. నాగేశ్వరరావు, పిహెచ్. విరల్ రెడ్డి (నర్సాపూర్), ఎన్.రాఘవరెడ్డి, మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), వి. నారాయణరావు (మునుగోడు), పిహెచ్. విద్యాసాగర్ రావు, ఎ. మాధవరెడ్డి, కె. చంద్రశేఖరరావు (సిద్ధిపేట్):- ఆర్థిక, రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990-95, 8వ పంచవర్ష ప్రణాళికా కాలలో ప్రణాళిక మరియు ప్రణాళికేతర రెవెన్యూ ఖాతాలలోని లోటును భర్తీ చేయుటకై రాష్ట్రాలకు పదిహేనువేల కోట్ల రూపాయలను గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా 9వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, దాని వివరములేవి:

(ఇ) ఈ అంశము క్రింద రాష్ట్రాలకు యింతవరకు ఏవైనా మొత్తాలను విడుదల చేశారా?

శ్రీ కె. రోశయ్య :- (అ) అవునండీ.

(ఆ) వివరాలను తెలిపే వివరణను సభాసమక్షంలో వుంచమయింది.

(ఇ) ఇప్పటివరకు రూ.23.02 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది.

శ్రీ వి. నాగేశ్వరరావు, మరికొంతమంది శాసనసభ్యులు ఇచ్చిన ప్రశ్న నెం.2115కు ఇచ్చిన వివరణ.

1990-95లో 9వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన గ్రాంట్లను చూపే పట్టిక

(రూ.కోట్లలో)

రాష్ట్రాలు	ప్రణాళికేతర రెవిన్యూ లోటు గ్రాంట్లు	అభివృద్ధి గ్రాంటు	మొత్తం
1. ఆంధ్రప్రదేశ్	-	341.25	341.25
2. అరుణాచల్ ప్రదేశ్	302.79	-	302.79
3. అస్సాం	560.32	313.91	874.23
4. బీహార్	-	1374.27	1374.27
5. గోవా	166.58	-	166.58
6. గుజరాత్	-	-	-
7. హర్యానా	-	-	-
8. హిమాచల్‌ప్రదేశ్	523.09	-	523.09
9. జమ్ము కాశ్మీర్	1083.12	13.30	1096.42
10. కర్నాటక	-	-	-
11. కేరళ	-	412.54	412.54
12. మధ్యప్రదేశ్	-	1047.81	1047.81

13. మహారాష్ట్ర	-	-	-
14. మణిపూర్	371.65	-	371.65
15. మేఘాలయ	256.18	-	256.18
16. మిజోరామ్	379.79	-	379.79
17. నాగాలాండ్	458.67	-	458.67
18. ఒరిస్సా	528.48	554.50	1082.98
19. పంజాబ్	-	53.91	53.91
20. రాజస్థాన్	486.39	960.40	1446.79
21. సిక్కిం	84.68	-	84.68
22. తమిళనాడు	-	43.79	43.79
23. త్రిపుర	466.01	-	466.01
24. ఉత్తర ప్రదేశ్	348.60	2886.50	3235.10
25. పశ్చిమబెంగాల్	-	998.65	998.65
మొత్తం	6016.35	9000.83	15017.18

శ్రీ సి.హెచ్.విరల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇంతవరకూ మన బడ్జెటు లోటు ఎంత? ఈ ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో లోటు బడ్జెటును పూర్తిటానికి రు. 341కొట్లు నైన్త్ ఫైనాన్స్ కమీషన్ ఇవ్వడానికి అంగీకరించింది. మన స్టేట్‌కు ఏ బేసిస్ పైన విడుదల చేసారు? జన సంఖ్యపైన ఒప్పుకున్నారా? ఎందుకంటే ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే మన రాష్ట్రానికి తక్కువ కేటాయించడం జరిగింది. దీనికి ప్రభుత్వం ఏమి చేయబొతున్నది? నాన్ ప్లాన్ రెవిన్యూ డెఫిసిట్‌లో డబ్బు ఇతర రాష్ట్రాలకు ఇచ్చారు. మన రాష్ట్రానికి ఎందుకు ఇవ్వలేదు? దయచేసి మంత్రిగారు అన్ని వివరాలతో కూడిన సమాధానం చెబుతారా?

10.10 ఉ॥ శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో 9వ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్లు ప్రకారం మన రాష్ట్రానికి ఎంత వాటా వస్తుంది? మిగతా రాష్ట్రాలకు ఎంత వాటా వస్తుంది? దాని ప్రభావం ఎలా? బేసిస్ ఫార్ ఎలాట్‌మెంట్ కూడా సంపూర్ణంగా ఒక నివేదిక సభా సమక్షంలో వుంచడం అయింది. వారి దగ్గర లేకపోతే మరల నేను ఒకటి పంపిస్తాను. రెండవది జనరల్‌గా రాష్ట్రాలన్నీ కూడా 9వ ఫైనాన్స్ కమీషన్‌నే గాకుండా 7, 8 ఫైనాన్స్ కమీషన్ దగ్గర నుంచి కూడా రాష్ట్రాలకు పంచే డబ్బును టాక్స్‌ల ద్వారా వచ్చి కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పర్సన్‌టేజ్ పెంచాలని అడుగుతూ వచ్చాము. ఇప్పుడు గౌరవ సభ్యులు

రిఫర్ చేస్తున్న మన రాష్ట్రానికి వచ్చిన ఈ గ్రాంటు రు. 341 కోట్లు వేరు. డెవల్యూషన్ ఆఫ్ టాక్స్ వేరు. అనేక పద్దుల క్రింద రాష్ట్రాలకు మొత్తం కేటాయించడం కోసం 1990-95లో మొత్తం రు. 1 లక్షా 6 వేల 36.43 కోట్లు అంటే రు.1లక్ష 6వేల 36కోట్ల 43లక్షలను రాష్ట్రాలకు పంపిణీ చేయడం కోసం 9వ ఫైనాన్స్ కమిషన్ నిదేశించింది. దానిలో 15 వందల 17 కోట్ల 10 లక్షల రూపాయలు ఇప్పుడు వారు రిపర్ చేస్తున్న గ్రాంటు క్రింద వస్తుంది. ఇప్పుడు మిగిలినవన్నీ కూడా డెవల్యూషన్ క్రిందకు వస్తుంది. ఇప్పుడు మిగిలినవన్నీ కూడా డెవల్యూషన్ క్రిందకు వస్తాయి. రెవిన్యూ డెఫిషీట్ ఆధారం చేసుకొని గ్రాంట్లు యివ్వడం జరిగింది. మనకు గత 2, 3 యేళ్లుగా రెవిన్యూ డిఫిషీట్ లేదు. అందువలన మనకు కొన్ని కేటాయింపులలో కొంత డబ్బులు పంపిణీ చేయడంలో అన్యాయం జరిగిన మాట వాస్తవమే. ఏమయినప్పటికీ కూడా ఇది దేశం మొత్తం మీద వారు కొన్ని సూత్రాల ప్రకారంగా చేసినందువలన ఆంధ్రప్రదేశ్‌కే అన్యాయం చేశారని అనడానికి వీలు లేదు. కొన్ని, కొన్ని రకాల పంపిణీలలో మనకు కొంచెము ఉపయోగం వున్నది. కొన్ని, కొన్ని సందర్భాలలో మనకు అన్యాయం జరిగిన మాట నిజమే.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- ఈ గ్రాంటు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అన్నమాట. ఈ రు.341 కోట్లు డెవలప్‌మెంట్ గ్రంట్ అని ఇచ్చారు. ఇది డెవలప్‌మెంట్‌కు ఉపయోగిస్తారా? డెఫీషీట్‌కు ఉపయోగిస్తారా?

శ్రీ కె.రోశయ్య:- కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రాలకు వున్న వనరులు మూడు. వారు చాలా అనుభవజ్ఞులు. వారికి తెలియనిది కాదు. రాష్ట్ర ఆదాయం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు, ప్రజల దగ్గర నుంచి తీసుకునే రుణం. ఈ మూడు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని మనం ఖర్చు పెట్టే సందర్భంలో సాధ్యమయినంత వరకు ప్రాధాన్యత ఇచ్చి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ పట్ల శ్రద్ధతో పనిచేయాలనేది ఈ ప్రభుత్వ ధ్యేయం.

మండలాలలో బస్సురూట్ల వేలము

51-

* 429-సర్వశ్రీ సి.హెచ్.రామచంద్రరావు (తాళ్ళరేవు), కె. ఎర్రంనాయుడు (హరిచంద్రపురము), జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట):- ఆర్థిక, రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మండలాలలో క్రొత్తగా ప్రవేశ పెట్టిన బస్సు రూట్లను వేలం ప్రాతిపదికపై కేటాయించుటకు ఏదేని ప్రతిపాదన కలదా:

(ఆ) అయినచో, దాని వివరాలేవి?

శ్రీ కె. రోశయ్య:- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, వేలంపాట ప్రాతిపదికపై మండలాల్లో క్రొత్తగా బస్సులను ప్రారంభిస్తారా అంటే మంత్రిగారు లేదండీ, తావులేదన్నారు. ప్రతి పల్లెకు కూడా బస్సు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నట్లు చెప్పడం జరిగింది. బస్సులు మాత్రం అవ్వి గ్రామలకు వేయడం వాస్తవం. అయితే గ్రామాల్లో రోడ్లు లేవని అనేక రకాల ఇబ్బందులు

వున్నాయని బస్సులు వేయడంలేదు. మేము చెబుతున్నది ఏ గ్రామాలకు అయితే వారు బస్సులు కల్పించలేక పోయారో ఆ గ్రామాల్లో రోడ్లు వేసే నిమిత్తం ఆ మండలాలకు అప్పజెప్పినట్లు అయితే యాక్షనులో పెట్టి ఆ ఆదాయంతో రోడ్లు వేసుకోడానికి ఉపయోగపడుతుందని చెప్పి గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం కాదా? మంత్రిగారు తావు లేదన్నందుకు మంచి సూచన మేము ఇస్తున్నాం. ఏ గ్రామాలలో రోడ్లు లేవని బస్సులు వేయలేకపోతున్నారో అక్కడ యాక్షన్ పెట్టి ఆ డబ్బును ఆ రోడ్లకు కెటాయించి బస్సులు వేయాలని. ఆ విధంగా పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాము. పల్లె పల్లెకు బస్సులు వేస్తామని మొన్న సుధాకరరావుగారు వారి డిమాండ్‌లో అన్నారు. వారు ఏ రకంగా ప్రతి గ్రామానికి బస్సులు వేస్తారు?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇప్పుడున్న బస్సులకు తోడుగా అదనంగా [illegible] చేసేది ఒకటి. అలాగాకుండా జిల్లా పరిషత్తులకు, మండలాలకు ఆధిపత్యం యివ్వాలనేది మరొక బస్సులకు సంబంధించినంత వరకు ఇప్పుడు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి ఆధ్వర్యంలో 13 5[illegible] బస్సులు ఉన్నాయి. 1990-91 ఈ ఆర్థిక సంవత్సరం మరొక 2,500 అదనపు బస్సుల సంఖ్య కూడా చేరిస్తే మొత్తం 16,000 అవుతుంది. కనుక బస్సుల సంఖ్య పెంచే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ 2,500లలో కూడా మనకు ఉన్న 175 డిపాలలో కనీసం ప్రతి డిపోకు తక్కువలో తక్కువ వేసినా 5 బస్సులకు తక్కువ లేకుండా క్రొత్తగా బస్సులు యివ్వాలి ఈ సంవత్సరం అని కూడా అనుకున్నాము. రెండవది మండలాలకు, జిల్లా పరిషత్తులకు ఈ భారం అప్పగించాలనే ఆలోచన 1985లో అప్పటిలో వున్న ప్రభుత్వానికి రావడం తరువాత క్యాబినెట్ అప్రూవ్ చేయడం దానికి కావలసిన చట్టాన్ని కూడా తయారుచేయడం జరిగింది. దీనిమీద రెండు అభిప్రాయాలు వున్నాయి. ఇదివరలో నిర్వహణలో కొన్ని దేవస్థానాలకు బస్సులు ఉన్నాయి. అయ్యో మాకు ఇబ్బంది కరంగా వున్నది. ఆర్.టి.సి. తీసుకుంటే అన్నీ అప్పజెప్పని పరిస్థితి కూడా వున్నది. అందువలన ఒక మండలం ఒక బస్సును నిర్వహించాలంటే దానికి చాలా కథ కావాలి. ఒక వర్క్‌షాప్ కావాలి. అలాగాకుండా మనకు ఉన్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ద్వారానే ఇంకా విస్తృతంగా బస్సు సర్వీసులను పెంచుకొని మన ప్రజల రవాణా సౌకర్యం కొసం ఇతోధికమైన శ్రద్ధతో చేయాలనేమేము ఆలోచిస్తున్నాము. రోడ్లు స్ట్రెంగ్తనింగ్ కోసం కూడా ఇందాకా చర్చ వచ్చింది. ఇదివరలో కూడా అనేక సందర్భాలలో వచ్చింది. రోడ్ల పరిస్థితి ఏమాత్రం కూడా తృప్తికరంగా లేదనేది అందరు అంగీకరిస్తున్నారు. ఈ రోడ్లను మెరుగుపరుస్తే తప్ప ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి కానీ, ట్రాన్స్‌ఫోర్టుకు కూడా సాలీనా కొన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తూ వున్నది. ఆ నష్టాలు కూడా లేకుండా ప్రయాణం సౌకర్యవంతంగా వుండడం కోసం రోడ్లను బాగు చేసుకోవడానికి ఆలోచన చేస్తున్నాం. మన ప్లాన్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచరే కాకుండా వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో కూడా కొన్ని రోడ్లను బేకప్ చేసే దానికి కూడా ఆలోచన చేస్తున్నాము. ప్రత్యేకంగా తుఫాను పీడిత ప్రాంతాలలోని రోడ్లను గురించి ఆలోచన చేస్తున్న మాట వారికి తెలుసు. ఈ రోడ్లను పంచాయితీలకు, మండలాలకు అప్పగిస్తే వారు బాగు చేయగలుగుతారు. వాళ్లు ఎక్కడ నుంచి వేస్తారనే ఆలోచన సరైనది కాదు.

శ్రీ సి.హెచ్. రామచంద్రరాజు:- బస్సులు అన్ని గ్రామాలకు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నాను. ఏదో రకంగా యివ్వండి. యాక్షన్ వద్దు అంటున్నారు కాబట్టి అన్ని గ్రామాలకు

బస్సులు ఎప్పటి నుంచి వేస్తారో స్పష్టంగా చెప్పాలి. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని మొన్న సుధాకర రావుగారు వారి డిమాండ్‌లో చెప్పారు.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, అలాంటి శుభ దినం ఎంత త్వరలో వస్తే అంత మంచిదని సంతోషించే వారిలో నేను ఒకడిని. ఆ దిశలోనే ప్రయాణం చేస్తున్నాము. అన్ని ప్రయత్నాలు చేస్తాము.

రాష్ట్రంలో ద్రాక్షసాగు

52-

* 1852-సర్వశ్రీ ఎం.వి.కృష్ణారావు (ఇచ్ఛాపురం), కె. కళావెంకట్రావు (వినుకూరు), సిహెచ్. రామచంద్రరావు:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ద్రాక్ష సాగు క్రింద ఎన్ని ఎకరాల భూమి వున్నది.;

(ఆ) ద్రాక్ష సాగుకు అనుకూలమైన జిల్లాల పేర్లేవి;

(ఇ) గింజలు లేని రకపు ద్రాక్ష పండ్లను ఎగుమతి చేయడానికి అవకాశాలున్నాయా?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ డి.కె.సమరసింహారెడ్డి) :- (అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,806హెక్టార్ల భూమిలో ద్రాక్షసాగు కొనసాగుతుంది.

(ఆ) రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాలో కొన్ని భాగాలు, అనంతపురం, మహబూబ్‌నగరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలు.

(ఇ) ఉన్నదండీ.

శ్రీ ఎం.వి. కృష్ణారావు:- అధ్యక్షా, ఈ ద్రాక్ష సాగును మెరుగు పర్చడానికి ప్రభుత్వ పరంగా ఏమయినా రీసర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందా? ఈల్డ్ ఫార్ ఏకర్ గతంలో ఏమయినా పెంచగలిగారా? మనం పండిస్తున్న ఈ గ్రేప్స్ వైన్ ఇండస్ట్రీకి పనికి వస్తాయి? క్రొత్తగా గ్రేప్స్ కల్టివేషన్‌ను టేకప్ చేయబోయే ఫార్మర్స్‌కు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఏమయినా ఇస్తున్నారా? ఇస్తే ఈనాటి వరకు ఎంత అప్పులు యివ్వడం జరిగింది? తరువాత ఎక్స్‌పోర్ట్ ప్రాస్పెక్టివ్ వుందని సీడ్‌లెస్ వెరైటీ అని చెబుతున్నారు. ఏ, ఏ దేశాలకు ఇది ఎక్స్‌పోర్ట్ చేయడానికి వీలు అవుతుంది? యాక్చువల్‌గా ఎక్స్‌పోర్ట్ ఏమయినా జరుగుతూ వున్నదా.

10.20 శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ గ్రేప్ రీసర్చ్ విషయములో already the Andhra Pradesh Agriculture University has got Research Station. It has been doing some research and necessary action is there from their part. So far as the varieties of grapes are concerned, there are six varieties of grapes. They are, అనాబ్‌షాహి, సీడ్‌లెస్ థంప్సన్, బెంగుళూరు బ్లూ, కాలీ సాహిదీ, గులాబీ, దిల్‌ఖుష్, ఈ వెరైటీస్‌లో వైన్ వచ్చే వెరైటీస్ మాకున్న యివ్వర్మేషను ప్రకారము ఒక అనాబ్‌షాహికి కాస్త అవకాశం వుంది, గులాబీ వెరైటీకి అవకాశం వుంది. సీడ్‌లెస్ థంప్సన్ వెరైటి వైన్‌కు అంత వుపయోగంగా లేదు. ఇక పబ్లిక్ విషయములో - మన రాష్ట్రములో పబ్లిక్

యిచ్చే ఎలాంటి ప్రతిపాదన లేదు. భవిష్యత్తులో యివ్వడానికి ఏదైనా అవకాశం ఉంటుందేమో పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను.

ISSUE OF CASTE CERTIFICATES BY M.R.OS.

53-

* 1860Q.- **Sarvasri D. Rajgopal (Achanta), B. Venkateswara Rao, (Madira), N. Raghava Reddy and P. Ramaiah (Nidumulu):- Will the Minister for Secondary Education and Social Welfare** be pleased to state:

(a) whether it is a fact that the Mandal Revenue Officers are delaying the issue of Caste Certificates to Scheduled Caste people at several places in the State;

(b) whether it is also a fact that the Christian names of some of the students is causing a lot of difficulty in not issuing the said Certificates;

(c) whether it is also a fact that the several students are not getting seats in the Colleges and Scholarships due to this: and

(d) if so, the steps taken to expedite the issuing of the Certificates?

Minister for Secondary Education (Dr. J. Geetha Reddy):-

(a) No Sir,

No such instances of delay in issue of caste certificates has been brought to the notice of Government.

(b) No such instances have been brought to the notice of Govt. If any certificate issuing authority gets doubt regarding the christian nameof any of the candidates he has to make a thorough enquiry at the native place of the candidate, get detailed report and issue the caste certificate after satisfying himself of the bonafides of the claim.

(c) No such instances have been brought to the notice of this department.

(d) Does not arise.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు అలాంటి కేసులు మా దృష్టికి రాలేదని చెబుతున్నారు. కుల ధృవీకరణ పత్రాలు యివ్వడములో ఆలస్యం అవుతున్నది. దయచేసి ఆలస్యం చేయకుండా అప్లికేషను యిచ్చిన వెంటనే, 24గంటలో, 48గంటలో లైము పెట్టి వారికి యిచ్చే విధంగా ఏర్పాటు చేయకపోతే అక్కడికి పోయి వారి చుట్టూ తిరుగుతూ మీ వద్దకు వచ్చి ఎక్కడ కంప్లైంటు యిస్తారు? నో నచ్ కంప్లైంటు అని చెప్పడం ఎట్లా వుండో

ఆలోచించండి. అలాంటి వందల కేసులు మా దృష్టికి వచ్చాయి గాబట్టే యీ ప్రశ్న వేయడం జరిగింది. కాని అనవసరంగా సభా సమయం వృధా చేయడానికి కాదు. అలాంట్ సమస్యలు వస్తున్నవి. ఇప్పటకైనా జనరల్ యినస్ట్రక్షన్సు యిచ్చి అప్లికేషను యిచ్చినటువంటి టైము నుండి 48గంటల్లో వారికి యివ్వాలి. లేకపోతే మీ పైన యాక్షను తీసుకోబడుతుందని చెప్పాలి. అలాంటి యినస్ట్రక్షన్సు యిస్యూ చేస్తారా? రెండవది, క్రిస్టియన్ పేరు వున్న హరిజనుడు వున్నప్పుడు అతని గ్రామానికి వెళ్లి విచారించాలంటారు. విచారించడానికి అభ్యంతరం లేదు. కాని విచారణ పేరుతో అక్కడి ఆర్.ఐ. వరుసగా వారాల తరబడి పెట్టుకుంటే విద్యార్థులకు దొరికే స్కాలర్‌షిప్స్ పోతాయి. అవి వీలైనంత త్వరగా చేయడానికి ఒక డెడ్‌లైను పెట్టి ఫలానా టైము లోపల యివ్వాలని ఆదేశాలు యిస్తారా?

డాక్టర్ జె. గీతారెడ్డి:- విద్యార్థులకు యిబ్బంది గాకుండా త్వరలో చేయమని ఆదేశాలు యిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- త్వరలో అంటే యాజ్ సూన్ యాజ్ అంటే శాసన సభలో మనం చూస్తున్నాము ఎంత చక్కగా వుంటుందో - అలాంటిది వద్దు. ఖచ్చితంగా 48గంటలో, 36 గంటలో, 64గంటలో అని పెట్టండి. త్వరలో అంటే ఎన్ని రోజులు అని? అది ప్రమాదకరమైనటువంటి మాట. దయచేసి టైము పెడితే ఎక్కువ వుపయోగము. విద్యార్థులు, చిన్నపిల్లలు, అందులో హరిజనులు, ఆఫీసర్సు వద్దకు పోయి చెప్పుకునే స్తోమత కలిగిన వారు కాదు. వారికి యిబ్బంది కలుగుతుంది.

డాక్టర్ జె. గీతారెడ్డి:- మీరు చెప్పిన విషయం నిజంగా ముఖ్యమైనటువంటిది. ఆఫీసర్సుతో చర్చించి త్వరగా అంటే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చేయమని చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- రాఘవరెడ్డి గారు చెప్పింది రాష్ట్రమంతా వున్న సమస్య. ప్రాసెస్ చేయడానికి తొందరగా యాక్షను తీసుకుంటే బాగుంటుంది.

Smt. Mary Ravindranath (Secunderabad):- Sir, I would like to raise a very relevant question.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- నాట్ నౌ. వీలు లేదు. మీరు రూల్సు తెలుసుకోవాలి.

Smt. Mary Ravindran:- Sir, this is very relevnt in this context. You please permit me.

మిస్టరు డిప్యూటి స్పీకరు:- లేదమ్మా.

Smt. Mary Ravindranath :- Sir, I would request the Hon'ble Minister for Social Welfare, as to what the Government desires to do in this issue: Most of the M.R.Os are refusing to issue S.C. certificates to S.C. Christians and what is the action of the Goverment i.e., from the Minister for Social Welfare.

Mr. Dy.Speaker:- I withdraw the mike.... అవకాశం లేదు. దయచేసి కూర్చోండి.

54-

* 689 This question is postponed because this is marked for the Minister for Women & Child Welfare. This has to be referred to Minister for Backward Classes. Therefore it will be postponed and referred.

శ్రీ ఎర్రంనాయుడు:- అధ్యక్షా, ఈ సెషనులో వస్తుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వస్తుంది.

CIRCULATION OF URDU MAGAZINE "QUAMI ZAQAM"

55-

***1841-Q Sri Syed Sajjad (Asif Nagar):-** Will the Minister for Wakfs be pleased to state:

(a) whether it is a fact that circulation of an Urdu Magazine by name "Quami Zaqam" issued by A.P. Urdu Academy had been stopped for the last three years; and

(b) if so, the reasons therefor?

سوال نمبر ۵۵ ۔

وزیر اوقاف (شری محمد علی شبیر) :۔ مسٹر اسپیکر صاحب

(الف) جی ہاں ۔ ۱۹۸۵ء سے اس کی اشاعت مسدود ہے ۔

(ب) آندھرا پردیش اردو اکیڈیمی کے بورڈ آف گورنرس، اگزیکٹیو کونسل نے اس رسالہ کی اشاعت کی تجدید کے تعلق سے کوئی اقدام نہیں کیا ہے ۔

شری سید سجاد :۔ جناب ڈپٹی اسپیکر صاحب سب سے پہلے یہ ہے کہ منسٹر اس سوال کو دیکھنا چاہیئے تھا کیونکہ سوال میں قومی زبان کے تعلق سے تھا

لیکن اردو کا جو ترجمہ کیا گیا ہے قومی زبان کے بجائے قومی زخم۔ اس سے ایسا معلوم ہوتا ہے کہ اسمبلی کا اسٹاف کتنا تعصب برت رہے ہیں اردو کے تعلق سے۔ وہ ہمارے زخموں پر نمک چھڑک رہے ہیں۔ قومی زبان جو رسالہ ہے اس رسالہ کی اشاعت تقریباً تین سال سے نہیں ہو رہی ہے۔ جبکہ اردو اکیڈیمی کے پاس کافی فنڈس موجود ہے کیوں اس رسالہ کی اشاعت نہیں ہو رہی ہے۔ اسکی کیا وجوہات ہیں۔ اور یہ رسالہ کب سے اشاعت کرنے والے ہیں؟ محکمہ نشر و اشاعت میں تلگو اور انگریزی رسالہ شائع ہو رہے ہیں لیکن اردو میں رسالہ کیوں شائع نہیں ہو رہے ہیں۔ تیسری بات یہ ہے کہ تقریباً آپ کی حکومت آکر ۱۰ مہینہ کا عرصہ ہو چکا۔ اردو اکیڈیمی کی تشکیل عمل میں نہیں لائی گئی۔ اس محکمہ کو روی کی ٹوکری میں ڈال دیا گیا ہے۔

شری محمد علی شبیر:۔ جناب اسپیکر صاحب قومی زبان کی بجائے قومی زخم ہو گیا ہے۔ یہ پرنٹنگ کی غلطی ہوئی ہے۔ یہ رسالہ ۱۹۸۱ء سے شائع ہو رہا تھا۔ اس رسالہ کے ڈائرکٹر اور سکریٹری مسٹر چندر سریواستو اور یوسف ندوی صاحب تھے۔ ۱۹۸۴ء تک شائع ہوتا رہا لیکن ۱۹۸۵ء سے یہ رسالہ شائع ہونا بند ہو گیا۔ ۱۹۸۵ء میں نئی حکومت آنے کے بعد خلیل الرحمٰن صاحب کو اردو اکیڈیمی کا چیرمن بنایا گیا انھوں نے کوئی توجہ نہیں کی تھی۔ اب اردو اکیڈیمی باڈی کی تشکیل عنقریب میں عمل میں آنیوالی ہے۔ اسکے بعد اس رسالہ کی اشاعت عمل میں لائیں گے۔

شری سید سجاد:۔ اردو اکیڈیمی کو کب تشکیل دینے والے ہیں۔

شری محمد علی شبیر:۔ اس باڈی کو عنقریب میں تشکیل دیا جائیگا۔

ఎ.సి.బి. కేసులో చిక్కుకున్న పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని వెంటనే తిరిగి ఉద్యోగము కొనసాగించుట

56-

1697 (ఎ) శ్రీ సర్వశ్రీ కె. జయప్రకాశ్ రెడ్డి, కె. రాజగోపాల్ చౌదరి (కర్నూలు).- పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని వెంటనే తిరిగి ఉద్యోగములో చేర్చుకొనుటకు ఆదేశాలు జారీ చేయుటకు ఏ.సి.బి. కేసులో చిక్కుకున్న ఒక అధికారికి ఇటీవల ఉద్యోగము కొనసాగింపు ఉత్తర్వులు వచ్చిన విషయం ప్రభుత్వమునకు విదితమేనా:

(ఆ) అయినచో, ఆ అధికారిని కొనసాగించుటకు గల కారణములేవి?

పశువంవర్ధక శాఖ మంత్రి (శ్రీ జి.వి. కేశవ్) :- (ఆ) అవునండి.

(ఆ) ఆతనిపై వచ్చిన అభియోగములపై శాఖా పరమైన విచారణలో రుజువు కానందున ఆతనిని సస్పెన్షను నుండి విడుదల చేసి తిరిగి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా పద స్థాపన చేసిరని ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య వారు తెల్పిరి.

శ్రీ కె. జయార్జున రెడ్డి:- అధ్యక్షా, ప్రశ్నలోని ఎ భాగమునకు మంత్రిగారు సమాధానం చెబుతూ అవునండి అని అన్నారు. ఆయన పేరేమిటి. పాల ఉత్పత్తి దారుల ద్వారా ఈ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషను వడుముచున్నది. దీనిలో కొన్ని కోట్ల రూపాయల కుంభకోణం ఉంది. ఈ కుంభకోణం ఈ కేసుకు సంబంధించినది. పాల ఉత్పత్తి దారులు ఎంతో కష్టపడి గేదెలు పెంచి పాలు ఉత్పత్తి చేసి ఈ పెడరేషనుకు ఇస్తూ ఉంటే ఆ డబ్బు అంతా అధికారుల ద్వారా మిస్‌యూజ్ అవుతున్నది. అధ్యక్షా, మీ నియోజక వర్గంలో వంగం డెయిరీ ఉంది. అక్కడ కూడా ఇదే పరిస్థితి ఉంది. ఆ అధికారియైన ఉన్న ఛార్జెస్‌మీద డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు, ఆయన సస్పెన్షనులో ఉన్నప్పుడు ఆయనకు ప్రభుత్వం ఎక్స్‌టెన్షను ఇచ్చింది. ఆయన పైన క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయి. 711/97, 1189- ఈ రెండు క్రిమినల్ కేసులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దగ్గర పెండింగు ఉన్నాయా, లేదా? హైకోర్టు డబుల్ బెంచ్ ఎంక్వయిరీ ఆర్డర్ చేసిందా ఆయనను ట్యూటీలోకి తీసుకోవద్దని ఉన్నదా లేదా? ఆయన 31-12-1989న రిటైర్ అయితే ఎంక్వయిరీ అవుతున్నదని 6నెలలు ఎక్స్‌టెన్షను ఇచ్చారు. అది డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ. 6నెలలు అయిన తరువాత ఆయనకు మళ్లీ అప్పుడు ముఖ్యమంత్రిగారు అమెరికాలో ఉండగా ఫాక్స్ ద్వారా ఆర్డరు ఇప్పించారు మీనయ్య అనే కరప్షను ఆఫీసరుకు ఎక్స్‌టెన్షన్ ఇస్తే ఆయనను తీసివేయడం జరిగింది. ఫాక్స్ ద్వారా ఆర్డరు ఇచ్చి రీ ఇన్‌స్టేట్ చేయవలసిన తొందర ఏమి వచ్చింది? కరప్షను ఛార్జెస్ మీద కేసు పెండింగులో ఉండగా ఆర్డరు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందా? లేకపోతే పెడరేషనుకు ఉందా అవి వేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ సందర్భంలో పైన కేసు పెండింగులో ఉండగా అటువంటి అధికారులను తీసుకోవాలని పెడరేషను వారు ఎందుకు రికమెండు చేస్తున్నారు? దాని వెనుక ఏమైనా కుంభకోణం ఉందా? దానిని మంత్రిగారు ఎందుకు మద్దతు చేస్తున్నారు? గవర్నమెంటు ఎందుకు ఆర్డరు ఇచ్చిందనే విషయం తెలియజేయాలని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి.వి. కేశవ్:- ఆ ఆఫీసరు పేరు శ్రీ ఎ. పంచిరెడ్డి గారు. ఆయనపైన మొత్తంమీద 3 ఎంక్వయిరీలు వేయబడి ఉన్నాయి. అందులో హీరా మానేజింగ్ గారియొక్క రిపోర్టు వచ్చింది.

ఏది ఏమైనా ఇది పాల సమాఖ్యవారికి వారికి సంబంధించినంత వరకు రీఇన్‌స్టేట్ చేసారు కాని ప్రభుత్వం చేసినటువంటి విషయంకాదు. ఏది ఏమైనా గౌరవ సభ్యులు చెప్పినటువంటి దానిని పరిశీలించి ఎప్రాప్రియేట్ యాక్షను తీసుకుంటామని సభాముఖంగామనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు శాసనసభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. గవర్నమెంటు ఆర్డరు ఇచ్చింది. మీరు కావాలని అంటే హౌసు కమిటీ వేయండి. నేను నిరూపిస్తాను. లేకపోతే నేను నా శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తాను అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు అది కాదని చెబుతున్నారు. అవును అని నేను నిరూపిస్తాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి కేకలు వేశారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరు గారు జవాబు చెప్పకుండా మీరు హడావిడి చేస్తే ఎలాగ? (తెలుగు దేశం పార్టీ సభ్యులనుద్దేశించి) శ్రీ జనార్దనరెడ్డిగారు స్పెసిఫిక్‌గా చెప్పారు. మినిస్టరు గారిని జవాబు చెప్పనీయండి.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, హౌసు కమిటీని వేయమని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మంత్రిగారూ - హౌసు కమిటీకి ఒపపకుంటారా?

శ్రీ జి.వి. శేషు :- పైలు అంతా క్రుణ్ణంగా పరిశీలించిన తరువాత ఎప్రాప్రియేట్ యాక్షను తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి:- మంత్రిగారు హౌసును మిస్‌గైడ్ చేస్తున్నారు. నేను ప్యాక్టు చెబుతున్నాను. ఇందులో కొట్ల రూపాయలు కుంభకొణం ఉంది. పాలు ఉత్పత్తిచేసే రైతులు నఫర్ అవుతున్నారు. దీనిలోని నిజానిజాలు బైట పడాలి. గవర్నమెంటు ఆర్డరు ఇవ్వలేదని అంటున్నారు. గవర్నమెంటు ఆర్డరు ఇచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డెయిరీ తాలూకు ఫండ్సు దుర్వినియోగం అయినాయనే ఒక యాస్పెక్టు. దానికి ఫలానా ఆపీసరు బాధ్యులు అని మరొక యాస్పెక్టు ఉన్నాయి.

శ్రీ పి. జనార్దన రెడ్డి:- ఆయన పేరు చెప్పమని చెప్పండి.

శ్రీ జి.వి. శేషు:- ఆయన పేరు ఇందాకా చెప్పాను. ఆయన పేరు శ్రీ ఎ.సంజీవ రెడ్డి. ఎంక్వయిరీ నడుస్తున్నది.

(ఇంట్రప్షన్సు)

శ్రీ పి. జనార్దన రెడ్డి:- అధ్యక్షా, హౌసు కమిటీ వేయించండి.

(ఇంట్రప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ జనార్దన రెడ్డిగారూ - గవర్నమెంటు ఒప్పుకోకుండా స్పీకరు ఇష్టంతో హౌసు కమిటీలు వేసిన సందర్భాలు ఉన్నాయా?

శ్రీ పి. జనార్దన రెడ్డి:- గవర్నమెంటు ఒప్పుకున్నది ఆర్డరు గవర్నమెంటు ఇచ్చింది. మీరు హౌసు కమిటీ వేయమని చెప్పండి. అది నిజమా, కాదా చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంటు ఒప్పుకోకుండా హౌసు కమిటీ వేయడం రూల్సులో ఎక్కడ ఉంది?

(ఇంట్రప్షన్సు)

శ్రీ కె. విద్యాధరరావు:- గౌరవ సభ్యులు ముఖ్యమంత్రిగారి మీద ఆరోపణ చెసారు. అందుచేత హౌసు కమిటీని వేయండి.

(ఇంట్రప్షన్సు)

Mr. Deputy Speaker:- Please show me the rules whereby I am empowered to appoint a House Committee without the consent and against the will of the Government.

Sri. N. Yethiraja Rao:- There is.

10.40 ఉ॥

Mr. Deputy Speaker:- Please show me a rule under which the Speaker can appoint a House Committee wihtout the consent of the Government and against the will of the Government?

Sri Ch. Vidyasagar Rao :- There is a Rule.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు :- ఛాలెంజ్ చేస్తున్నారు. కొన్ని కోట్ల రూపాయలు మి ఎప్రోప్రియేషను జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- మీరు మమ్మల్ని అడిగారు రూలు ఎదా అని మంత్రిగారు సమాధానంలో తెలియచేయలేకపోతే - ప్రభుత్వ పరంగా వారు హౌస్ కమిటి అంగీకరిస్తే సంతోషం. లేకపోతే మీరు వేయవచ్చు. రూల్ గురించి అడిగరు రూల్ కన్నా కన్వెన్షనుకు ప్రాధాన్యత ఉంటుంది. మీరు ఈ వైపు నుంచి ఉన్నప్పుడు ఎన్నోసార్లు నిర్ణయాలలో డైరక్టు చేశారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లేదు, లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అయినవి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంటు కన్సిడరు చేస్తెనే హౌస్ కమిటీ వేసే ప్రాసీజరు ఉంది. Please show me a Rule which empowers the Speaker to appooint a House Committtee without the consent o the Government?

Sri Ch. Vidyasagar Rao :- you can direct the Government. The Member is challenging.

Mr. Deputy Speaker:- To my knowledge, there is no such rule.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మిగతా ఆఫీసర్సును హెరాస్ చేయడానికి పెట్టారు.

His appointment is illegal. You should direct the Government for thre appointment of a House Committee.

Mr. Deputy Speaker: Where is the Rule?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- తమరు డైరక్షను యివ్వండి. మీరు కన్వెన్స్ అయ్యారు. మీ హృదయంలో ఉంది. మీరు తలచుకుంటే హౌస్ కమిటీని వేయగలరు. మీరు సజెషను యివ్వండి.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- గవర్నమెంటు ఆర్డరు యిచ్చినది. కరప్షను ఆఫీసరు అవునా కాదా? అతని మీద క్రిమినల్ కేసెస్ పెండింగులో ఉన్నాయా లేదా? అడగండి. అవన్నీ ఉండగా ఎందుకు తీసుకున్నారు?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- హౌస్ కమిటీని వేసే అధికారం మీకు ఉంది.

Mr. Deputy Speaker:- With their consent I can appoint.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- హౌస్ కమిటీ వేసే అధికారం మీకు ఉంది.

(చాలామంది గౌ. సభ్యులు లేచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అంతా దయచేసి కూర్చోండి. లేకపోతే ఫేర్‌దర్‌గా పోవడానికి వీలు ఉండదు.

శ్రీ పి.నాగేశ్వరరావు:- యిక్కడ రోశయ్య గారు ఉన్నారు. యిందాక ఇంటర్‌వేన్ చేశారు. అది వారి ఇంటర్నల్ మాటరు అనుకోండి. దాని జోలికి పోవడం లేదు. Now, it is the property of the House. నేను తమరిని రిక్వెస్టు చేసేది ఏమిటంటే - సభ్యులు జనార్దన్ రెడ్డి గారు ఒక ఎలిగేషను చేశారు. వారు ఒక సవాలు కూడా విసిరారు. తాను ఎవరిమీద అయితే ఎలిగేషన్సు చేశారో వారు తప్పు చేయలేదని రుజువు అయితే రాజీనామా చేస్తానని వారు సవాలు విసిరారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సవాల్ ఏమిటి. ఫ్యాక్టును ఎసర్ట్ చేశారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఎట్లాగు అనుకున్నా నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు ప్యాక్ట్ ఎసర్ట్ చేశారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా చేస్తానని సభ్యులు అన్నారు. ఒక బాధ్యతాయుతమైన అభిప్రాయాన్ని వారు వ్యక్తము చేశారు. రాజీనామా చేస్తానని వారు అన్నారంటే వారి దగ్గర తగునైన ఆధారాలు ఉన్నాయన్నమాట. ఎంతో విలువైన సమాచారం ఉంటే గాని వారు అటువంటి సవాలు విసరరు. బాధ్యత కలిగినా - శేషు గారిని మధ్యలో నలిపివేయడం మంచిది కాదు. రోశయ్యగారు, బాపిరాజు గారు ఉన్నారు. మీ కాంగ్రెసు సభ్యులు ఎలిగేషను చేస్తున్నారు. నేను యిందాకనే చెప్పాను... వారి ఇంటర్నల్ మాటరులోకి పోదలుచుకోలేదు. రోశయ్యగారు గాని, బాపిరాజు గారు గాని చొరవ తీసుకని స్పీకరు గారికి సహాయం చేయండి. Let us have a House Committee. What is there? There are several allegations like that. Please accept the challenge, otherwise cloud will be there and you cannot get out of it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిదే అభిప్రాయం మీరు అంతా - అన్ని పార్టీలు వారు హౌస్ కమిటీ వేయమని అభిప్రాయం... వెలిబుచ్చుతున్నారన్నమాట...

శ్రీ కె. విద్యాదరరావు:- పాలకపక్షం సభ్యులు అటువైపు ఉండి ఆరోపణలు చేస్తున్నారు. వారు ఫ్యాక్ట్ చెబుతున్నారు. ఒక లంచగొండి అధికారిని ఎందుకు రీఇన్‌స్టేట్ చేశారు. ముఖ్యమంత్రిగారు అమెరికాకు వైద్యానికి వెళ్లి అక్కడ నుంచే వీరిని ఎందుకు రీ ఇన్‌స్టేట్ చేయవలసి వచ్చింది? ఆ అవసరం ఎందుకు వచ్చింది? సభ్యులు హౌస్ కమిటీ వేయాలని సవాల్ విసిరారు. It is an allegation against the Chief Minister, against the concerned Minister and this Government. If this Government has got any

decency and moral right to continue, they have to immediately concede to the request of their own Member and appoint a House Committee. యింతకంటె ఆరోపణ ఉంటుందా? He has also challenged the Government that if he cannot prove, he is prepared to resign. Still the Minister does not come forward and concede, it clearly indicates the callousness.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు ఫ్యాక్ట్‌ను ఎసర్ట్ చేశారు.

(చాలామంది గౌ॥సభ్యులు లేచారు)

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట్):- స్పీకరు గారు ప్రతిదీ ప్రభుత్వ ఆమోదంతో వేయాలనుకుంటే వీలు కాదు. ఒకొక్కసారి ప్రభుత్వం ఒప్పుకొకపోయినా మీ చేతిలో విశేషాధికారాలు ఉన్నాయి కాబట్టి అవసరం అయినప్పుడు అటువంటి విశేషా . లను ఉపయోగించుకోవచ్చు. హౌస్ కమిటీ వేయాలని మీరు డైరక్షను యివ్వవచ్చు. హౌస్ కమి... ఎపాయింట్ చేసే అధికారం మీకు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా చెందినటువంటి సమస్య యిది యిది పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థకు చెందినటువంటిది. హౌస్ కమిటీని ఎపాయింట్ చేసే అధికారం మీకు ఉంది. దయచేసి మీరు ఆ అధికారాన్ని ఉపయోగించుకోవాలని కొరుతున్నాను.

Mr. Deputy Speaker:- You are specific about the House Committee.

(శ్రీ సి. నర్సిరెడ్డి, శ్రీ ఎన్.రాఘవరెడ్డి లేచారు)

మీ అందరి అభిప్రాయాలు హౌస్ కమిటీ ఎపాయింట్ చేయమనే కదా.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఒక నిముషం మా అభిప్రాయం కూడా వినండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- యిట్లాగ ఒక్క నిముషం, ఒక్క నిముషం అంటే గంటలు పడుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము చెప్పే అభిప్రాయం వినరా? మేము చెప్పేది వినకపోతే ఎట్లాగు?

Mr. Deputy Speaker:- It is a serious allegation made by a responsible Member. The Minister is young and new. నా ఉద్దేశ్యం ఏమిటంటే ఈ క్వశ్చను పోస్టుపోను చేసి ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత వారి ద్వారా మనం పూర్తి సమాచారం వింటే బాగుంటుంది.

(చాలామంది గౌ॥ సభ్యులు లేచారు)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- హౌస్ కమిటీ వేయాలని నిర్ణయం తమరు తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌస్ కమిటీని వేయడానికి నేను సిద్ధము కాదు. ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత రిప్లయి చెప్పించడానికి ప్రయత్నం చేస్తాను. ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత వారి చేతి మనం రిప్లయి చెప్పించుకుంటే బాగుంటుంది. Let it go to some other day so that the Chief Minister can answer.

Sri K. Vidyadhara Rao:- This is the property of the House and you cannot postpone suo motto. Even if the Member concerned asks, you cannot postpone. We want a House Committee. There are precedents. Twice House Committee has been appointed.

(ఇంటరప్షన్స్)

10.50 ఉ॥ గతములో రెండు పర్యాయములు ప్రభుత్వము అంగీకరించకపోయినప్పటికీ స్పీకరు గారే సూమోటోగా వేసిన సందర్భాలు రెండు వున్నాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, నాకు అవకాశము ఇవ్వరెందుకు?*** ఎందుకు... (ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు *** మాట్లాడతారేమిటి? 70-80 సంవత్సరాల వయస్సులో దెబ్బలాడటం ఏమిటండీ? ఇప్పటివరకు అరడజన్ మంది మాట్లాడితే విన్నాను. తరువాత మంత్రిగారు చెప్పేది వినాలా లేదా? అందరూ మాట్లాడుతూ వుంటే ఈ సభ రూల్సు ప్రకారం నడుస్తుందా? ఎలా నడుస్తుంది? మీ ఇష్టము ప్రకారం నడవదు రాఘవరెడ్డి గారు.

శ్రీ సి.నర్సిరెడ్డి :- మీరు నేను చెప్పేది వినదలచుకోకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్- ప్రతిపక్షము నుండి ఫ్లోర్ లీడర్స్ ముగ్గురు మాట్లాడారు.

శ్రీ సి. నరసిరెడ్డి:- నేను మాట్లాడలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రైట్ మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- మా పార్టీకి అవకాశమిచ్చారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మనమిప్పుడు ఒక సప్లిమెంటరీలా వున్నాము. మీ పార్టీ ఫ్లోర్ లీడరు లేరు. కావాలంటే మీకు ఇమ్మంటే మీకు ఇస్తాను. ముందు నర్సిరెడ్డి గారు నిల్చొని వున్నారు. వారి తరువాత ఇస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మా లీడర్ లేకపోతే నాకు ఇవ్వరా? స్పీకర్‌గా మీరు ఎందుకు వున్నారు?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆవేశంగా మాట్లాడుతున్నారు. హార్ట్ ఎటాక్ వస్తుంది రాఘవరెడ్డి గారు. పెద్ద వారు అంత తొందరపడవద్దు. అంత శ్రమపడవద్దు. నర్సిరెడ్డి గారి తరువాత ఇస్తాను.

శ్రీ సి.నరిశిరెడ్డి:- ఇది ప్రసంగము కాదు. ఇపుడు హౌస్‌లో ఒక ప్రత్యేకమైన విషయంగా పరిగణించవలసిన అవసరం ఏర్పడింది.

(ఇంటరప్షన్స్)

ఒక పాలక పక్షము సభ్యుడు ప్రభుత్వము పైన ఒక ఆరోపణ చేశారు. ఎవరో ప్రతిపక్షము వారు చేశారని అంటే సాధారణంగా మామూలుగా తీసుకుంటారు. దాన్ని ప్రక్కకు పెట్టండి. పాలక పక్షము సభ్యుడు ఆరోపణ చేశారు. ఆ ఆరోపణ నిజమైనదా కాదాయని

*** Expunged as ordered by the chair.

నిరూపణ చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వము పై ఉంది లేకపోతే అభాసుపాలు అవుతారు వారు దీనికి నిజంగా, న్యాయంగా చూస్తూ. ఒప్పుకొవాలి. వారే స్వయంగా హౌస్ కమిటికి అయ్యా మేము తప్పు చేయలేదని నిరూపించుకోవలసిన బాధ్యత వారిమీద వుంది. ఒకవేళ దాన్ని నిష్క్రమిస్తే. తమరు అధ్యక్ష స్థానములొ వున్నారు. ఈ హౌస్ యొక్క మూడ్‌ను కనుగొని. ఈ సమస్య యొక్క ప్రాముఖ్యతను కనుగొని. తమరే చొరవ తీసుకొని. హౌస్ కమిటీని వేయడానికి ఎంతయినా వుందని తమరితో సవినయంగా మనవి చేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మొట్టమొదట తమరికి మనవి చేసేది ఏమంటే- ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ఇష్టము వచ్చినట్లు లేస్తూ వుంటే బిజినెస్ ఎట్లా నడుస్తుందండి? ఆ విధంగా ఇస్తే బిజినెస్ జరగదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- టేపు తీసి చూడండి. ఎవరు ఎక్కువ మాట్లాడారో తెలుస్తుంది. ప్రొసీడింగ్స్ కూడా ఎవరివల్ల భంగము జరుగుచున్నదో అర్థమవుతుంది. కనీసము అడిగితే మైకు ఇచ్చేదానికైనా....*** (ఇంటరప్షన్స్).. (ఇంటరప్షన్స్) ఇది శాసన సభ. ఇక్కడకు వచ్చిన ప్రతి యొక్కరికి చెప్పుకునే హక్కు వుంది. మా వాయిస్‌ను నొక్కే అవకాశం ఎవరికీ లేదు. నేను గంట *** అడుగుతున్నాను... మిగతా పార్టీతోపాటు, మా పార్టీమాకు *** మా మీద అంత ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు మీమీద విరోధం లేదు. ఏమీ లేదు. అందరికంటే ఎక్కువసార్లు మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- స్పీకరు గారు లేకపోతే మీరు కూర్చోవడం లేదా? మా లీడర్ లేకపోతే నాకు మాట్లాడే హక్కు లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అన్ని పార్టీలకు ఇవ్వవలసిన సమస్య కాదు. ఇప్పటికే మూడు పార్టీల వారు మాట్లాడారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడయినా ఆలోచన చేయండి. అయ్యా మీరు ఇపుడు ఎం.ఎల్.ఎ అయి ఇపుడు కూర్చున్నారు. కాని నేను 20 ఏండ్ల నుండి ఆ సింహాసనము మీద కూర్చున్న వారిని చూస్తున్నాను. నాకు అనుభవం వుంది. *** సార్ నిజంగా చెబుతున్నాను. *** ఇది మాత్రం గత 20 సంవత్సరాల అనుభవంగా చెబుతున్నాను. ఒకటే అడుగుతున్నాను. ప్రభుత్వము పైన తీవ్రమైన ఎలిగేషన్ వచ్చింది. ఆ ఎలిగేషన్....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి (చిమకొండ):- అధ్యక్షా. అధ్యక్షా.. (ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డి గారు మీరేదో స్పీకర్‌ను మీ చేతుల్లోకి తీసుకోవాలని చూస్తున్నారు. మీ అనుభవానికి అది తగదు. ఇది మర్యాద కాదు రాఘవరెడ్డి గారు. (ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the chair.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ***శాసనసభ అందువల్ల మీరు ఎక్కువ మాట్లాడవలసిన*** మీ గౌరవము మీరు పుచ్చుకోవడం, మా గౌరవం మాకు ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మిస్టర్ రాఘవరెడ్డి మీ అనుభవానికి తగవు ఆ మాటలు It is a very serious allegation. The remarks made by N. Raghava Reddy will not go into record.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు ఈ సమస్య మీద మాట్లాడండి.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ప్రభుత్వముపైన తీవ్రమైన ఎలిగేషన్ వచ్చింది. కనీసం ఏ ప్రభుత్వానికి సభ్యత వున్నా, ప్రభుత్వానికి ఏ మాత్రం ఇంగిత జ్ఞానం ఉన్నా, ప్రభుత్వము తప్పనిసరిగా వచ్చిన ఆరోపనలను రుజువు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. గతములో స్పీకర్ నారాయణరావు గారు వున్నప్పుడు, కమిటీని వేశారు. దేనిపైన అంటే, ఇండస్ట్రీస్ మీద వేశారు. కంపెనీలలో వర్కర్స్. ఎవరయితే కాంట్రాక్ట్ లేబర్ వర్కర్స్‌గా పని చేస్తున్నారో ఆ సమస్యపైన వారు స్వయంగా కమిటీని వేశారు. వేసినటువంటి 2-3 సందర్భాలున్నాయి. అటువంటి కన్వెన్షన్ ఈ సభకు వుంది. లేదని ఇనుకొంటె, ఏవిధంగా వారికి సేవ చేయదలచుకొన్నారో చేయండి. మాకు అభ్యంతరం లేదు.

Mr. Deputy Speaker:- I Withdraw the remarks. The remarks are unwarranted and baseless. It is a very malicious remark.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అధ్యక్షా,

శ్రీ కె. విద్యాధర రావు:- హౌస్ కమిటీని వేయడానికి ఎందుకు... వున్నటువంటి కన్వెన్షన్‌ని విత్‌డ్రా చేస్తున్నారా?

(Interuptions)

Mr. Deputy Speaker:- Mr. Vidyadhara Rao, I will not give you permission. You cannot talk as and when you like. I have given sufficient opportunity and you have availed it. You have no chance. I have not permitted you.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మీరు ఈ శాసనసభను ప్రశాంతంగా నడిపే సందర్భంలో అన్ని పార్టీలకు అవకాశం ఇస్తాము మీ పార్టీకి మాత్రము ఇవ్వము అనే వైఖరి ఏ మాత్రం సబబు అయిందో మీరే ఆలోచించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ పార్టీకి అవకాశం ఇవ్వకుండా ఎపుడైనా అన్యాయం చేశానా. మీకు నేను ఇవ్వలేదా. మీరు హృదయం మీద చెయ్యి వేసుకుని చెప్పండి

*** Expunged as ordered by the chair.

వెంకటేశ్వరరావుగారూ, ఎపుడైనా మీకు అన్యాయం చేశానా? తక్కువ ఇచ్చానా? ఆయన వాంటన్‌గా, మేలిషియన్‌గా మాట్లాడుతున్నాడు. అన్‌వారెంటెడ్ రిమార్క్స్ చేస్తున్నాడు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- విషయం వరకే పరిమితం కావాలి అంటే తమరిమీద ఆరోపణ చేయడం కాదు గాని మీ విసుగులో మీరు కొంచెం సహనం వహించాలి. ఆ టెన్షన్ రాకుండా చూడాలి. ఇవ్వను అనే అభిప్రాయం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎప్పుడైనా మీకు అన్యాయం చేశానా? మీరులీడరు. ఇంతవరకు మీరు చూస్తూ ఉన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కన్‌వెన్‌షన్ లేదు అన్నారు మీరు ఆయన మా పార్టీ అభిప్రాయం చెప్పాలి అని అంటే కన్‌వెన్షన్ లేదు అనడం సరి అయిన పద్ధతి కాదు సభ సాఫీగా నడవాలి అనే మా అభిప్రాయం.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దీనిలో ఒకటి. ఒక విషయం చర్చకు వచ్చింది వాద ప్రతివాదనలు విన్న తరువాత వారు మాట్లాడేది అంతా ఆరోపణలే కానివ్వండి. అపోహలు కానివ్వండి. అవును కమిటి వేయమని అడిగారు వాటిని దృష్టిలో పెట్టుకుని....

శ్రీ కె. విద్యాధరరావు:- మేము అడగలేదు.

శ్రీ కె. రోశయ్య:- ప్రతిపక్షాలు అడిగారు. అడగకపోతే నడే. హృదయ పూర్వక ధన్యవాదాలు చెబుతున్నాను. అడిగారనే అభిప్రాయంలో ఉన్నాను. మీ ఉపనాయకుడు అడగలేదు అంటున్నాడు. అడగకపోతే చాల సంతోషం. పెద్దలు రాఘవరెడ్డిగారు అంటే మా కందరికి చాల గౌరవం ఉంది కాని దురదృష్టవశాత్తు ఇపుడు వారు ఎంత పరుషంగా మాట్లాడారో ప్రశాంతంగా కూర్చుని వారే ఒకసారి ఆలోచించుకోవాలి. ఎంత పరుషమైనటువంటి మాటలు సభాధ్యక్షుని గురించి వాడారొ ఆలోచించుకోవాలి. గవర్నమెంటుకి ఇంగితజ్ఞానం లేదన్నారు. గవర్నమెంటుకి ఇంగిత జ్ఞానం ఉంటె ఉంటుంది. లెకపోతే లేదు మీ సర్టిఫికెట్ అక్కరలేదు. ఇంగితజ్ఞానం ఎవరికి ఉండాలొ ఏమిటొ ప్రజలు కూడ ఆర్థము చేసుకుంటూ ఉంటారు. ఒక మాట మాత్రం వాస్తవం ఈ కొజున మీరు కొరినటువంటి చానిని గురించి అధ్యక్షా, వాద ప్రతివాదనలు విన్న తరువాత - నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు రేపుగారు కొత్త కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టకండి అన్నారు. మీరు చెప్పండి అన్నారు. ఈ క్వశ్చనును పోస్టుపోన్ చేయండి. రేపు చీఫ్ మినిస్టరు గారు వచ్చిన తరువాత వారిలొ కూడ మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

అలాకాదు. ఏ విషయం అయినా మేము చెప్పినప్పుడే అప్పటికప్పుడె మెము ఎప్పుడు అడిగితే అప్పుడే కావాలి అంటే వారు కూడ ఇదివరలో ఇక్కడ పెత్తనం చేసినటువంటివారే. భవిష్యత్తులో మరల ఇక్కడకు రావాలి అని కొరుకుంటున్నారు వారు దేశ్ స్థాయిలో ఇప్పుడు పెత్తనం చేస్తున్నటువంటి వారే. కాబట్టి కొంచెం ఆలోచించాలని కొరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు కేవలం ముఖ్యమంత్రి గారు లేరు, మేము నిర్ణయం తీసుకోలేము. ముఖ్యమంత్రి గారు వచ్చిన దాకా దీనిని పోస్టుపోన్ చేయండి. అని

సీనియర్ మంత్రి అయిన రోశయ్యగారు చెప్పడం చాల హాశ్యాస్పదంగా ఉంది. జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంది. ప్రతి పక్షాలు చేసినదె కాదు, పాలక పక్షం వారు కూడ ఆరొపణ చేశారు. ఈనాడు ఒక లంచగొండి ఆడికారిపైన రిటైరు అయిపోయిన అధికారి పైన ఫాక్సు ద్వారా అమెరికానుంచి ఇన్‌స్టేట్ చేస్తె ఆర్డరు చేశారు.....

EXCESS STAFF IN ANDHRA PADESH DAIRY DEVLEOPMENT CORPORATION

96 —

355 Q — **Sarvasri K. Prabhakar Rao and P. Rajam** :- Will the Minsiter for Dairy Development be pleased to state :

(a) whether it is fact that the staff appointed in avarious posts in the A.P.D.D.C is more than its requirement

(b) it is, the excess staff identified at present ;

(c) whether it is also a fact that the expenditure on the said excess staff is finding its way into the cost of milk sold to the consumers : and

(d) if so, the steps proposed to be taken to relieve theconsumers from excess over-head charges ?

A — (a) The A.P.D.D.C is not in existance . However in the A.P.D.D.C. and its District Unions tehre is excess staff ;

(b) The following staff is identified as excess in the district Unions which are under control of A.P.D.D.C.F

Visakha Union	24
Krishna Union	336
Warangal - Khammam Milkshed	1
Nalgonda - Rangareddy Union	11
Mahbubnagar Milkshed	3
Medak-Nizamabad Milkshed	21
	396

(c) No, Sir

The expenditure on the excess staff is refelected in losses of the Federation as the sale price of milk does not fully cover all the over-heads of the Federation In order to supply milk to the consumers at a reasonable price, as a social objectives, total over - heads of theFederation have not been included in the sale price of milk and the Federation is incurring loss.

(d) The Federation is contemplating to take the following steps to reduce the over-head charges and to improve its performance.

1. By redeployment of surplus staff in expansion programmes without going in for fresh recruitment :

2. Enhance the milk procurement handle more milk increase turnover resulting the higher capacity utilisation and reduce over - heads.

3. Economise over all operations by observing strict economy and budget control and unproductive expenditure ;

4. Loaning programme to supply milch cattle to the farmers in order to enhance milk production to achieve increased capacity utilisation in the villages surrounding the dairy units in the State;

5. Development of nearby districts of Hyderbad to enhance the milk procurement and reduce the long distance transport cost of milk to the city consumers by transporting milk from Chittoor to Nandyal ;

6. Increase in the fluid milk sales and cut down manufacturing of products facing competition in the market.

Closure of Dairy Units During 1983 - 84

97 —

1695 **(D) Q. —Sarvasri P. Purushotham Rao G. Mukunda Reddy, G.M. Gaddanna, S. Chandra Sekhar, D. Redya Naik and C. Narsi Reddy.**:- Will the Minsiter for Dairy Development be pleased to state :

(a) whether it is a fact that 14 dairy Units have been closed during 1983- 84 on the pleas of un-economic units ; and

(b) whether there is any proposals to allow gestation period of 10 years for such units as is done in Maharashtra State and Re -open and said units ?

97 —

A — (a) 24 un-economical Dairy Units were closed due to very low milk procurement and very high operational costs.

(b) The Government have agreed to provide subsidy for meeting the operational deficits for re-opening and running of the above un-

economical Dairy Units. Accordingly 15 Units have been re-opend. However some of them have to be closed again due to poor milk procurement and high over heads.

ESTABLISHMENT OF MILK CHILLING CENTRE IN VJAYANAGARAM DISTRICT

98 —

1705 (U) Q —**Srimati P. Aruna, K. Prathibha Bharathi Sarvasri Dr. S. Venugopala Chary and P. Ashok Gajapathi Raju**:- Will the Minister for Dairy Development be pleased to state :

(a) whether there is any proposal to establish Milk Chilling Centre in Vizianagaram District ; and

(b) whether there is any proposal to increase the procurement rate of Milk ?

A — (a) As per the Operation Flood -III Appraisal Report of National Dairy Development Board there is no provision for establishment of a new Milk Chilling Centre in Vizianagaram District.

However, keeping in view of a resolution received from Zilla Praja Parishad, Vizianagaram andletter from Smt. Uma Gajapathi Raju. M.P. Visakhapatnam, theBoard of Srivijaya, Visakha District Co-operative Milk Producers Union in their Board meeting dated 23-5-1990 resolved to establish one Distrcit Dairy at Vizianagaram with an initial capacityof 25,000 litres per day expandable to 50,000 litres per day and to request National Dairy Devleopment Board and District authorities to provide the required funds.

(b) The Visakha Union has already enhanced Milk purchase price with eflect from 16-5-90 as detailed below :

Buffalo Milk price increased form Rs. 70 to Rs . 80 per Kg. Fat.

Cow Milk Price increased from Rs. 30 to 34 per Kg Total solids.

Milk Chilling Centre at Duthaluru Mandal

99.

2415 Q — **Sarvasri M. Janakiram and C.V. Sesha Reddy** :- Will the Minsiter for Dairy devleopment be pleased to State :

(a) Whther there is any proposal to open a milk chilling centre under Operation. Flood - III Scheme at Duthaluru village in Duthaluru Mandal, Nellore District ; and

(b) if so, the stage at which the matter stands at present ?

A — (a) Yes, Sir

(b) The National Dairy Developemnt Board has approved the establishment of a Chilling Centre with a handling capacity of 10,000 litres perday at Duthaluru under Operation Flood- III for Nellore District. The Nellore District Co-operative Milk Producers Union Limtied. has taken action for acquiring suitable site and preparing the plans and estimates.

B.C. HOSTELS IN VISAKHAPATNAM DISTRICT

100 —

1627 Q— **Sri R. Satyanarayana** :- Will the Minsiter for Backward Class Welfare be pleased to state :

(a) the number of Backward Class Hostels existing in Visakhapatnam District at presnet ; and

(b) whether there is any proposal to increase their number ?

A — (a) There are 57 Backward Class Hostels in Visakhapatnam District. Besides, there are 9 Ashram School Hostels for the children of Fishermen.

(b) During the year 1990 -91 it is proposed to open 46 new Backward Class Hostels in the State. The desirability of opening new hostels in Visakhapatnam District wil be kept in view

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ప్రశ్నలు - సమాధానములు ముగిసినవి.

సభా కార్యక్రమము

శ్రీ. సిహెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. గవర్నరుగారి ఆదేశానుసారం చాలామంది మంత్రుల పోర్ట్ పోలియోలు మార్చారు. ఇప్పుడు ఏ మంత్రికి ఏ పోర్ట్‌పోలియో ఉందో నాకు తెలియదు. మీకు కూడా తెలియదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీకు కూడా తెలుసండి.

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు :- నాకు తెలియదు. నా ముందు పేపర్ లేదు. సెక్రటరీ గారికి తెలిసి ఉండవచ్చు. శాసన సభ నడిచే సందర్భంలో పోర్ట్‌పోలియోలు మారితే ఈ మంత్రిగారికి ఈ పోర్ట్‌ఫోలియో ఇచ్చారని చెబితె బాగుంటుంది. లెకుంటే ఏ ప్రశ్నకు ఎవరు జవాబు చెపుతారో కూడా తెలియదు. నాకు మాత్రం తెలియదు. మీకు తెలిసి ఉండే చెప్పండి. మాకు సర్క్యులేట్ చేయండి. మీ మనసులో పెట్టుకోవడానికి వీలులేదు. బాపిరాజుగారికి వున్న పోర్ట్ ఫోలియో ఉందో, పోయిందో తెలియదు. గవర్నరు గారు సంతకం చేశారు సెక్రటరీగారిని తెలుసుకొని మీరు ఒక ప్రకటన చేయండి. ఏ మంత్రికి ఏ పోర్ట్‌ఫోలియో ఉంది చెపితే వారి హృదయం కూడా కొంత కుదుట పడుతుంది.

Sri K. Bapi Raju :- We have already circulated it. We will see that every member gets it.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అంతవరకు ఏమనుకోవాలి? ఎవరికి ఏ పోర్ట్‌ఫోలియో ఉందను కోవాలి. కన్‌ఫ్యూజన్‌గా ఉంది. ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వానికి చెప్పండి. ఇప్పుడు బాపిరాజుగారికి ఏ పోర్ట్‌పోలియో ఉందో తెలియదు. వారే అంటున్నారు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నామని అసలు మీకు ఏ పోర్ట్‌ఫోలియో ఉంది ? ఏవిధంగా చెప్పగలగుతున్నారు.

శ్రీ కె. విద్యాధర్ రావు :- ఉదయం మార్పులు వస్తే ఇమిడియట్‌గా హౌజ్‌కు తెలియచేయాలి. మేము డిమాండ్ చేసేది ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పోర్టిఫోలియోలు మారినా లేక ఒక డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చే బాధ్యతను ఇంకొక మంత్రికి అప్పగించినా హౌస్‌కు తెలియ చేయడం అవసరం.

శ్రీ కె. బాపిరాజు :- అట్లా ఇవ్వడం జరిగింది. టేబుల్‌మీద పెట్టడం జరిగింది. సభ్యులు తీసుకొని ఉండకపోవచ్చు. విద్యాసాగర్‌రావుగారూ. నేను ఏశాఖా మంత్రినో తెలుసుకోకుండానే నన్ను కంగ్రాట్యులేట్ చేశావా? నన్ను దేవస్థానం మంత్రిగా శంఖుస్థాపనకు అడిగావు. శాసన సభా వ్యవహారాల మంత్రిగా అప్రిషియేట్ చేశావు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- బాపిరాజుగారిని నేను ఆహ్వానించాను. వారు ఆ నియోజకవర్గంలో ఫౌండేషన్ స్టోన్ చేయవలసి ఉంది. మేము అన్నీ సిద్ధం చేసుకొన్నాం. వారి

పోర్ట్‌ఫోలియో మారిందేమోనన్న బాధ నాకు. మా జిల్లా మంత్రిగారి పోర్ట్‌ఫోలియో ఉందా లేదా తెలుసుకోవాలి. వారికి సంబంధించి ఏమైనా ఎడిషన్స్ డిలీషన్స్ వున్నాయేమో మేము తెలుసుకొవాలి.

శ్రీ కె. రోశయ్య :- ఏమి మారినా బాపిరాజుగారి మధ్య, మామధ్య మారుతాయి కాని ఇందులో విద్యాసాగర్ రావుగారికి వచ్చేది ఏమీ లేదు.

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- రోశయ్యగారు ఇచ్చినా మాకు ఏమీ వద్దు. మేము కోరుకోవడం లేదు.

శ్రీ కె. విద్యాదర్ రావు :- అధ్యక్షా, జీరో అవర్ మెన్షన్స్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సరే, జీరో అవర్‌కు ఎలా చేస్తాను. పార్టీకి ఒకరు చొప్పున చెప్పండి. ఇక ముందుగా పిటిషన్స్ ఇచ్చేవారు ఉంటే ఇవ్వండి.

అర్జీల సమర్పణ

(1) 60 సంవత్సరాల పైబడిన వారికి, 10 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించిన జీవిత ఖైదీలకు శిక్షాకాలం తగ్గించడం గురించి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- 60 సంవత్సరాల పైబడినవారికి, 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన లైఫ్ కన్విక్ట్స్ విషయం గతంలో శాసన సభలో ఉంది. మళ్ళీ ఒక పిటీషన్ ఇస్తున్నాను. దీనిని పిటీషన్ కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

(2) రంగారెడ్డి హెడ్‌క్వార్టర్‌ను గచిబౌలికి మారునూ చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడం గురించి.

రంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్‌ను గచ్చిబౌలీకి మారుస్తున్నారు. అది ఇన్‌కన్వినియంట్‌గా ఉంటుందని ప్రజల నుంచి ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. అది సమర్పిస్తున్నాను.

(3)ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విషయమై ఏ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మరియు సుప్రీంకోర్టు తీర్పులను అమలుచేయకపోవడం గురించి.

ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విషయంలో ఏ.పి. అడ్మినిస్ట్రేట్ ట్రిబ్యునల్ సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చినా ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఈవిషయమై పిటిషన్‌ను ఇస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పిటిషన్స్ సమర్పించబడినవి.

(4) రాష్ట్రంలోని సహకార బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలనుగురించి

శ్రీ డి. వీరభద్రరావు :- అధ్యక్షా, రాష్ట్ర సహకార బ్యాంకులో పని చేస్తున్న ఉద్యోగులు గత పది సంవత్సరాలుగా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. 31-12-89న

బ్యాంక్ యాజమాన్యంతో ఒక ఒప్పందం కూడా కుదుర్చుకొన్నారు. వాటిపైన ఇంకా ఇతర సమస్యల విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా స్వయంగా యూనియన్‌వారు వచ్చి స్పీకర్‌గారికి రిప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. వారి సమస్యల విషయంలో తగు చర్య తీసుకోవలసిందిగా ఈ పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పిటిషన్ సమర్పించబడింది

సభాకార్యక్రమము

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, మన రాష్ట్రంలోని 4,500 మంచి పేనల్ టీచర్స్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. వారు ఆరు నెలలుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. 25 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరిలో కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకొనే పరిస్థితి ఉంది. సుప్రీం కోర్టు ఒక తీర్పు కూడా ఇచ్చింది. పోయిన బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖా మంత్రిగారు ఆనాడు విద్యాశాఖను కూడా నిర్వహిస్తున్నప్పుడు ఈ 4.5000 మంది టీచర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది కాబట్టి. స్పష్టమైన హామీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది శాంతిభద్రతల సమస్యగా పరిణమించే పరిస్థితి ఉంది. ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిపై స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఈ సమస్యపై రూల్ 74 క్రింద. రూల్ 304 క్రింద కూడా నోటీసులు ఇచ్చాం. దయచేసి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అది అడ్మిట్ చేశాము. సెకండరీ ఎడ్యుకేషన్ మినిష్టరు గారు ఏమైనా చెపితే చెప్పాలి. కాని వారు ఇప్పుడు లేనట్టు ఉంది. 304 రూల్ క్రింద ఇచ్చిన నోటీసు అడ్మిట్ అయింది.

11-30 ఉ॥ శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి అనుబంధ సంస్థ అయిన ఎఐ.ఎస్ ఎఫ్ విద్యార్థులను నలుగురికి డిఎస్‌పిగారు కిడ్నాప్ చేసి చిత్రహింసల పాలు చేస్తున్నారు. నేను వెళ్ళి స్వయంగా చెప్పినప్పటికి నాకు నమ్మక ద్రోహం చేసి, ఆయన ఆ విద్యార్థులను చితకబాది లేని సమాచారాన్ని రాబట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా రంగాపూర్‌లో మల్లేశం అనే విద్యార్థి మా ఆఫీసులో ఉంటే, ఆఫీసు ముందుకు పోలీసులు వచ్చి నెంబరులేని జీపులో వచ్చి, డ్రెస్‌లు లేకుండా వచ్చి కిడ్నాప్ చేసుకొని తీసుకెళ్లారు. ఆ పార్టీలో తగువు ఉన్నదని, ఎబివిపి వారు చేశారని చెప్పారు.. మేము అవిధంగా అప్లికేషన్స్ ఇస్తే వారిని కూడా పట్టుకుపోయారు. పోలీసులు దగ్గరనేమో కిడ్నాప్ చేసిన వ్యక్తులను పెట్టుకుని వారిని ఎబివిపి వారిని గుర్తుపట్టమని ఆవ్యక్తిని చిత్రహింసల పాలు చేశారు. దీనిని ఎస్‌పిగారు కనుగొని ఆయనను కోర్టుకు సరెండర్ చేశారు. చాలా మందిని..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- హోం మినిష్టరుగారు లేరు. దెవిల్ నోట్ ఇట్ రిప్లయి చెప్పడం మెనాటబి పాసిబుల్. జీరో అవర్‌లో రిప్లయి చెప్పడం మె నాటిబ్ పాసిబుల్.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఎవరు బాధ్యత వహిస్తున్నారండి? ..

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సమ్ మినిష్టర్ మె కైండ్లీ నోట్ ఇట్ అండ్ పాస్‌ఇట్‌ఆన్.

శ్రీ డి. చినమల్లయ్య :- పోలీసులు కిడ్నాప్ చేసినా అప్లికేషన్స్ చూసిన తరువాత కూడా మళ్ళీ మా దగ్గర ఉన్నారని చెప్పకుండా రెండు పార్టీలకు తగువు పెంచే ఉద్దేశ్యంతో మిమ్మల్ని మభ్య పెడుతూ , ఆ మనిషిని చిత్ర హింసల పాలు చేస్తూ, అనేక మందిని కిడ్నాప్ చేస్తున్నారు. ఎఐఎన్ఎఫ్ వారు టెర్రరిస్టులు కాదు. గతంలో కూడా నేను జీరో అవర్‌లో లేవనెత్తాను. మా కార్యకర్తలు దొంగలు అంటే నేను స్వయంగా తీసుకుని అప్పగించి పరిశోధన చేయమంటె 24 గంటల్లో విడిచిపెడతామని 24 రోజుల్లో విపరీతంగా కొట్టడం జరిగింది. అందులో ఒక పిల్లవాడు తండ్రి ఈ బాధతో, బెంగతో చనిపోయిన దానిని పురస్కరించుకొని విడిచిపెట్టారు. విపరీతమైన చిత్రహింసలు పెడుతున్నారు. ఆ డిఎస్పి ఆ ప్రాంతంలో ఉన్నాడు. ఎఐఎస్ఎఫ్ కార్యకర్తల మీద సాగిస్తున్న బాధను వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకుని ఆపకపోతే అయోమయ పరిస్థితులు రానున్నాయి. రేపు, అక్కడ రానున్న రోజులలో ఎఐఎస్ఎఫ్ లేకుండా చేయాలనే దురుద్దేశ్యంతో, కుతంత్రంతో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వివరాలు నేను డిస్‌పిగారికి, ఎస్‌పిగారికి, డిఐజిగారికి చెప్పినా దానిపై చర్య లేదు. వెంటనే చర్య తీసుకుని కిడ్నాప్ చేసిన కార్యకర్తలను విడిచిపెట్టి వారి మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ఆ డిఎస్పిని ట్రాన్స్‌ఫర్ చేయాలని మీ ద్వారా హోం మినిష్టరు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రెడీ పార్టీకి ఒకరిని...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- జీరో అవర్‌లో పార్టీకి ఒక సభ్యునికి అభిప్రాయాలు తెలిపే అవకాశం ఇచ్చారు. చాలా ధన్యవాదాలు. జీరో అవర్‌లో పార్టీ సభ్యుడు అభిప్రాయం చెప్పినప్పుడు ప్రభుత్వం తరపునుంచి కూడా వీలు అయితే సమాధానం చెప్పితే అప్పుడే పరిష్కారం అయ్యే ఆనవాయితీ ఉన్నది. హోం పోర్టుఫోలియో ఉంటే, ఇద్దరు మంత్రులు ఉన్నారని మీరు అన్నారు. అటువంటి సమాధానం నాకు రావచ్చు. ఇద్దరు మంత్రులు ఉంటే, ఒకరు లాఠీ చార్జీకి ఒకరు టియర్‌గ్యాస్‌కు అన్నట్లుగా మాకు ఒక మంత్రిగారు సమాధానం ఇచ్చేటట్లు శ్రీ బాపిరాజుగారు రెస్పాన్సిబిలిటీ తీసుకుని చెప్పాలి. ఈ శాసనసభ నడుస్తున్న కాలంలో మండల్ కమీషన్‌కు వ్యతిరేకంగా గాని, అనుకూలంగా గాని ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ ఎజిటేషన్ యువకులకు సంబంధించినటువంటిది. అధ్యక్షా. ఇది రాజకీయ నాయకులు సృష్టించిన అంశం. ఇది ఏ పార్టీలకు సంబంధించినా యువకులు ఈనాడు బజారులో పడ్డారు. నానా బాధ పడుతున్నారు. శాసనసభ ఈ విషయాన్ని పట్టించుకోన్నట్లుగా ఉండడం భావ్యం కాదు. ప్రభుత్వ పరంగా ఇదివరకే స్టేటమెంటు రావాలి.

మండల్ కమీషన్ మీద మీ అభిప్రాయం ఏమిటి? ప్రభుత్వ పరంగా డిటేల్డు స్టేట్‌మెంటు కావాలి. ఇప్పుడు అయినా ప్రభుత్వ పరంగా ఒక వివరణ ఇప్పించాలి. మండల్ కమీషన్ మీద మీ అభిప్రాయం ఏమిటి? కాంగ్రెసు పార్టీ యొక్క అభిప్రాయం భిన్నంగా

ఉంది. కనీసం రాష్ట్రంలో ఈ శాంతిభద్రతలను పరిరక్షించుకోవడానికి ఇరు పక్షాలను శాంతింపచేయడానికి ప్రభుత్వ పరంగా మీ అభిప్రాయం ఏమిటో తెలయచేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తరపున సమాధానం చెప్పితే వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- స్పీకర్ సార్, ఆయన ఇచ్చినటువంట్ సలహాను తప్పని సరిగా చీఫ్ మినిష్టరుగారి దృష్టికి తీసుకెళ్తాము అని హామీ ఇస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ప్రభుత్వ పరంగా చొరవ తీసుకొని స్టేటుమెంటు ఇప్పించాలి. దృష్టికి తీసుకుపోవడం ఏమిటి సార్. టోటల్ బంద్ జరుగుతున్నది. దానికి కూడా ఒక స్టాండు లేకుంటే ఎట్లా?

శ్రీ కె. బాపిరాజు :- విచిత్రమైన మనుషులు తయారయ్యారు వారు. ముఖ్యమంత్రిగారే రావాలి. వారి ముఖము చూడాలి అంటారు. ఆయన లేనప్పుడు ఏమో..

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- చీఫ్ మినిష్టరుగారు....

శ్రీ కె. బాపిరాజు :- చాలా సీరియస్‌గా తీసుకుంటాము.....

శ్రీ సి. నర్సిరెడ్డి :- మహబూబ్‌నగర్‌లో ఆర్‌డిఎన్ కెనాల్‌లో నీరు రావడం ఆగిపోయింది. అందువల్ల పంటలు ఎండిపోతున్నాయి. దానికి కారణం ఏమిటంటే ఆం ఆర్‌డిఎస్ మెడ్‌వర్క్సులో కర్నూలు జిల్లా రైతులు అంతా ఒక అయిదు, ఆరు వేల మంది అనకట్టను తెగగొట్టడం అక్కడ ప్లాంట్సును తీసెయ్యడం వల్ల వాటర్ లెవల్ పడిపోయి నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి నేను తెస్తున్నాను. మంత్రిగారైన, గౌరవ నీయులైన శ్రీ సమరసింహారెడ్డితో సహా రైతులు అంతా ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. అప్పటికప్పుడే వారు కుమారస్వామిరెడ్డిగారికి ఆదేశాలు ఇచ్చారు. ఏంటిస్టేటస్‌కో మెయిన్‌టెయిన్ చేయాలని చెప్పారు. పూర్వం ఉన్న స్థితిని నిర్మాణం చేయాలని ప్రస్తుతానికి ఆదేశాలు జారి చేశారు. కాని, ఆ ఆదేశాలు అక్కడికి వెళ్ల లేదు. అమలు జరగలేదు. పంటలు ఎండి పోతున్నాయి. దీనికి ప్రభుత్వం ఏమైనా చేస్తుందా లేక పంటలు ఎండగొట్టు కోమంటుదా? మీడియం ఇరిగేషన్ మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. వారు సమాధానం చెప్పితే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :- వెంటనే ఆదేశాలు పోయేటట్లుగా చూస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- వెంటనే వైర్‌లెస్ ద్వారా ఆదేశాలు పంపించాలని తమరితో రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- దాదాపు ఇప్పుడు 4500 మంది పార్టు టైమ్ లెక్చరర్ జూనియర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి ప్రొసెషన్ తీశారు. తమరు కూడా

ఒక కాలేజ్ సెక్రటరీ - కరస్పాండెంటుగా పని చేశారు. తమకు బాగా తెలుసు. దాదాపు 1980 నుంచి కూడా 4500 మంది పార్ట్ టైమ్ లెక్చరర్స్ దాదాపు 20 గంటలు వారానికి పని చేస్తారు. 1200 జీతం మాత్రమే తీసుకుంటున్నారు. కనీసం వారిని రెగ్యులరైజ్ చేస్తున్నారా? సర్వీసు కమీషన్ ఎగ్జామినేషన్‌లో వారికి ప్రిఫరెన్సు ఇవ్వాలని స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఆ రిజల్ట్సును పబ్లిష్ చేయకుండా అట్లాగే ఆపివేయడం జరిగింది. వారు ఒక ప్రొసెషన్‌గా వచ్చి పిటిషన్ ఇచ్చారు. అది తమకు పంపిస్తున్నాను. వారి గురించి ప్రభుత్వం ఏమి చేస్తుంది ? వారిని రెగ్యులరైజ్ చేసి, ఫుల్ స్కేల్ మీద అప్పాయింటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(ఉపసభాపతికి అందజేశారు)

شری سید سجاد :۔ ڈپٹی اسپیکر صاحب ریاست اتر پردیش کے چیف منسٹر مسٹر ملائم سنگھ یادو کے دورے حیدرآباد کے وقت ان پر حملہ کیا گیا تھا۔ آج تک بھی پولیس ان غیر سماجی عناصر کے خلاف کوئی قانونی کارروائی نہیں کی ۔ مسٹر ملائم سنگھ یادو ایک سیکولرزم کے سچے سپاہی ہیں ۔ اس میں ہماری اسمبلی کی بدنامی ہوگی ۔ میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اس کا جواب دیں ۔

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అది ప్రభుత్వ దృష్టికి తెచ్చారు కాబట్టి వారు ఆలోచిస్తారు.

శ్రీ సయ్యద్ సజ్జాద్ (ఆసిఫ్ నగర్) :- మినిష్టరుగారు ఆన్సర్ ఇవ్వాలి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో.. నో..

శ్రీ సయ్యద్ సజ్జాద్ :- ఒక రాష్ట్రానికి చీఫ్ మినిష్టరుగా ఉన్నారు. రెస్పెక్టెబుల్ పర్సన్, గొడవ అయింది దాని కోసం అడుగుతున్నాను. మన స్టేట్‌కు వచ్చారు. మన చీఫ్ మినిష్టరు గారు అక్కడకు పోవచ్చు. దాని కోసం అడుగుతున్నాను. ఆన్సర్ ఇవ్వండి? ఆన్సర్ ఎందుకు ఇచ్చారు?

11.40 ఉ॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ లీడర్‌కు తెలుసు. వారిని అడగండి.

శ్రీ సయ్యద్ సజ్జాద్ :- లీడర్‌కు తెలుసు ఉంటే మాత్రం ఏమిటి ? ఆన్సర్ ఇవ్వాలి కదా ?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రయాణ గుట్ట) :- ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. యుపి. ముఖ్యమంత్రిగారు మన స్టేట్‌కు వస్తే, గొడవ అయింది. బిగ్గెస్ట్ స్టేట్ సి.ఎం ఆయన అటాక్ అయింది. అందరికీ జవాబు ఇస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సి.ఎం. గారు లేరు. వారి పార్టీపాలియో. అయినా జీరో అవర్‌లో రైజ్ చేసిన వాటికి ఆన్సర్ కావాలని అనడానికి లేదు. నోటీసు ఇస్తే చూద్దాము. రిప్లయ్ కావాలని మీరు డిమాండ్ చేయడానికి లేదు. ఇట్ విల్ బి టేకెన్ ఇన్‌టు కన్సిదరేషన్.

(ఇంటరప్షన్స్)

శ్రీమహమ్మద్ అమానల్లాఖాన్ :- అధ్యక్షా, నాకు జవాబు రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో. జె.సి.రెడ్డి గారూ మీరు మాట్లాడండి.

(ఇంటరప్షన్సు)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, ఒక్క విషయం చెబుతాను. మన ఆతిదులు ఎవరైనా, వారి పట్ల ఏమాత్రం అగౌరవం జరిగినా చాలా బాధాకరమైన విషయం. ముఖ్యమంత్రిగారికి సంపూర్ణంగా తెలుసు. వారు యాక్షన్ కూడా తీసుకొవడం జరుగుతొంది. ప్రత్యేకంగా ఇంకా వివరాలు కావాలంటే ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు రైజ్ చేస్తే తప్పకుండా సమాధానం ఇస్తారు.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- అసలు కేసు రిజిస్టర్ చేశారా ? ఏం చర్య తీసుకున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అందరికీ స్ప్రెడ్ చెయ్యకండి. వారు రైజ్ చేశారు. యాక్షన్ తీసుకుంటున్నట్టు చెప్పారు కదా ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- కేసు రిజిస్టర్ చేశారు. చర్య తీసుకొవడం జరుగుతొంది. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చెప్పారు కదా ? దయచేసి కూర్చోండి.

శ్రీ జె.కె. రెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో నేషనల్ హైవేస్ లోని రొడ్స్ గురించి కానీ బ్రిడ్జెస్ గురించి కానీ చర్చ ఇంతకు ముందు జరిగింది. ఈనెల మొదటి వారంలో ఒక రోడ్డు ప్రమాదం జరిగి, 10 మంది చనిపోయారు. 26 మంది గాయపడ్డారు. ఆర్.టి.సి. బస్సు - ట్రాక్టరు మధ్య జరిగిన ప్రమాదం ఇది. నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, వెంకటాచలం గ్రామం వద్ద జరిగింది. ఈ ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల జరిగింది కాదు. నేషనల్ హైవేస్‌కు చెందిన అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగింది. ఇంతమంది చనిపోయారు. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాలో నేషనల్ హైవేస్ రోడ్లను హార్వెస్టింగ్ ప్లాట్‌ఫార్మ్‌గా ఉపయోగించుకోవడానికి అధికారులు తొడ్పడుతున్నారు. వారి వైఖరి వల్లనే ఈ ప్రమాదం జరిగింది. చెత్త కుప్పలు పెట్టి, రోడ్ల మీద తగలబెట్టినందున అకస్మాత్తుగా మంటలు, పొగ వచ్చి యాక్సిడెంట్ జరిగిన కారణంగా 10 మంది చనిపోయారు. 26 మంది గాయపడ్డారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? నెల్లూరు జిల్లాకు సంబంధించిన

మంత్రి గత ప్రభుత్వంలో ఉన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా మొన్నటి వరకు ఉన్నారు. అయినా మా దురదృష్టం ఏమిటో కానీ, ఇక్కడ రోడ్లు మాత్రం అత్యంత ఛండాలంగా ఉన్నాయి. నేషనల్ హైవేస్ కానీ, ఆర్ అండ్ బి రోడ్స్ పరిస్థితి కానీ ఇట్లాగే ఉంది. ఎన్.హెచ్. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ యాక్సిడెంట్ జరిగింది. ఇంతమంది చనిపోవడం జరిగింది. దీని మీద ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందా ? సంబంధిత అధికారుల మీద చర్య తీసుకుంటారా? వారి యొక్క నిర్లక్ష్య వైఖరి వల్లనే ఇంతమంది బలి అవుతున్నారు. వారి బాధ్యతారాహిత్యం వల్లనే జరిగింది. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- తీసుకుంటాము.

శ్రీ జె. కె. రెడ్డి :- అధ్యక్షా, ఇదేమిటి ? తీసుకుంటాము. అని అసంపూర్తిగా చెప్పడం ఏమిటి? కనీసం పూర్వాపరాలు కూడా తెలిసినట్లు లేదు. ఎంత మంది చనిపోయారు. చర్య ఏమిటి అవేది కూలంకషంగా చెప్పాలి. అదేం లేకుండా చెబితే ఎట్లా ? ఇంత పెద్ద యాక్సిడెంట్ జరిగింది, ఇంత మంది చనిపోయారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- ఇటువంటి విషయాలతో పాటు, ప్రభుత్వమే కాకుండా, ప్రజలు కూడా సహకరించాలి.

శ్రీ జె.కె. రెడ్డి :- ప్రజల సహకారం అంటే ప్రజలేం చేస్తారు? ప్రభుత్వం ఏంచేస్తోంది? ప్రభుత్వాధికారులు ఏం చేస్తున్నారు? లంచాలు తీసుకుని రోడ్ల మీద కళ్లాలు వేయనిస్తున్నారు. ప్రజలేం చేస్తారండీ? ఇక ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు? వారేం చేస్తున్నారు ? ఇన్ని కోట్లు ఖర్చు చేసి, యంత్రాంగం చేసేదేమిటి? మంత్రులెందుకు స్పీకర్‌గారూ. మీరు చెప్పండి. 10 మంది చనిపోయారు. 26 మంది గాయపడ్డారు. ఇంకెవరికి చెప్పాలి ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధికారులతో పాటు ప్రభుత్వానికి ప్రజలు కూడా సహకరించాలి. ప్రతి రోడ్డు పైనా, వంతెన పైనా కూడా ఇదే జరుగుతోంది. కేవలం ప్రభుత్వమే అంతా..

శ్రీ జె. కె. రెడ్డి :- అధికారుల బాధ్యతారాహిత్యం వల్లనే జరుగుతోంది ప్రభుత్వం చర్య తీసుకోదా ? మీ చేతకానితనంతో ప్రజలు ఏం చేస్తారు ?

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- రైతులే వాళ్ళ వరి కళ్లాలు వేస్తుంటే ఎవరు మాత్రం ఏం చేస్తారు.

శ్రీ జె. కె. రెడ్డి :- అధికారులు లంచాలు తీసుకొని కళ్లాలు వేయడానికి ఎలవ్ చేస్తున్నారు. వారిపైన ఎందుకు చర్య తీసుకోరాదు? ఎంక్రోచ్‌మెంట్స్ మీద ఎందుకు చర్య తీసుకోరు. ప్రజల సహకారం అంటారేమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జె.కె. రెడ్డి గారూ, ఇంక వదిలేయండి. ఇంత ఎద్ద ఉపన్యాసం చేస్తే ఎట్లా ? ఇది జీరో అవర్.

శ్రీ జె. కె. రెడ్డి :- ఇంత పెద్ద ప్రమాదం జరిగి, 10 మంది చనిపోయారు 26 మంది గాయపడ్డారు. ఎవరికి చెప్పుకోవాలి? ఎంత మంది ప్రాణాలో పోతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు నోటీసు ఇవ్వాలి. ఇవ్వకుండా జీరో అవర్‌లో ఉపన్యాసం చేస్తే ఎట్లా? ఇంక వదిలేయండి. ఓంకార్ గారూ చెప్పండి.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖామంత్రి గారికి చెందినది. రాష్ట్రంలో నలుమూలల నుంచి వస్తున్నారు. కాల్షియం నైట్రేటు, అమ్మోనియం సల్ఫేటు రైతులకు దొరకడం లేదు. కృత్రిమ కొరత వీటికి ఏర్పడింది. వీటి అసలు ధర రు. 87.50 ఉంటే, దానిని రు. 130 నుంచి రు 140 వరకూ కూడా అమ్ముతున్నారు. బ్లాక్‌లో బహిరంగంగా జరుగుతోంది. మా వరంగల్ జిల్లా నుంచి చాలా మంది రైతులు వచ్చారు. వస్తే. నేను స్వయంగా తీసుకుని వెళ్లి, డైరెక్టరేటుకు వెళ్లాను. అక్కడ దానికి సంబంధించిన జాయింట్ డైరెక్టరును కలిసి. విషయాలు మాట్లాడితే అమ్మోనియం సల్ఫేటు, కాల్షియం నైట్రేటు వరికి వేయరాదు. వేస్తే ప్రమాదం అన్నారు. రైతులేమో కావాలి. అది లేకుండా పని జరగదు అంటారు. అధికారులేమో మిర్చికి, పొగాకుకు పనికి వస్తాయి కానీ వరికి కాదు. అమ్మోనియం సల్ఫేటు వేయకూడదు. శాస్త్రీయంగా పనికి రాదు అంటారు. వరి పంటకు వేయకూడదని వారూ. అది లేకుండా పని కాదు అని రైతులు అంటారు. ఏమయినా, రైతులకు కావలసింది లభ్యం కావాలి కదా? డీలర్లు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. డైరక్టరేటులో ఒక కంట్రోల్ రూం ఉంది. కనెక్షన్ రూం అని కాక కలెక్షన్ రూం అంటే బాగుంటుందేమో ? డీలర్స్‌తో సంబంధాలు పెట్టుకుని, బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోంది. డైరెక్టరేటులో ఎవరూ పట్టించుకోని పరిస్థితి. నేను బ్రతిమాలితే రెండు గ్రామాలకు 30 టన్నుల కాల్షియం నైట్రేట్ ఇచ్చారు. అమ్మోనియం సల్ఫేటుకు 15 రోజుల తరువాత రమ్మని చెప్పారు. అన్న ప్రకారం వెడితే వారిని వెళ్ళ గొట్టడమే కాకా, నేను పది సార్లు ఫోన్ చేస్తే కూడా, ఉండి కూడా లేరని అనిపించడం జరిగింది. ఇది రాష్ట్రవ్యాప్త సమస్య. వరంగల్ జిల్లాలో తీవ్రంగా ఉంది. రైతులందరికీ అందే ఏర్పాటు మంత్రిగారు చేయాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, వారు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవించకున్నా, కొన్నిటిలో ఏకీభవిస్తాను. ఈ మధ్య నేను ఒక ప్రోగ్రాంకు వెళ్లిన సందర్భంలో నాకు రిప్రజంటేషన్స్ వచ్చాయి అక్కడికక్కడే ఫర్టిలైజర్స్ అధారిటీస్‌కు చెప్పి. 3.200 టన్నులు కంపెనీల నుంచి డైవర్ట్ చేయడానికి పార్టేజిని తగ్గించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. డైవర్ట్ కూడా అయింది. వరంగల్ జిల్లా గురించి చెప్పారు. ఎరువులు అందరికీ లభ్యమయ్యేలా చర్య తీసుకుంటాను. I will direct immediately the Addl. Director to investigate that place and see that the fertiliser is regulated properly in that area.

శ్రీ ఎం. ఓంకార్ :- సరుకు దొంగతనంగా గోడవున్స్‌లో పెట్టుకున్నారు. షాప్స్‌లో ఉండడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :- ఎక్కడున్నా కానీ ఫర్టిలైజర్స్ కంట్రోల్ యాక్ట్ క్రింద అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు అవసరమైన పవర్స్ ఉన్నాయి. I have already convened a meeting and discussed about it at length and necessary instructions have been issued and we are not going back in this regard.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చిన్నారెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ పి. సుధీర్‌కుమార్ :- అధ్యక్షా, నాకూ అవకాశం ఇవ్వండి. ఇంపార్టెంట్ సబ్జెక్ట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూలింగ్ పార్టీలో ఒకరికే అవకాశం ఇస్తాను. ఎవరో ఒకరు సర్దుకుని ఒకరు మాట్లాడండి. చిన్నారెడ్డిగారూ వారికి ఇవ్వమంటారా?

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- నాది కూడా ఇంపార్టెంట్ ఇష్యూనే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సరే. ఇంపార్టెంట్ అంటున్నారు కనుక ఈ రోజుకి మాత్రం ఇద్దరికీ ఇస్తాను. బ్రీఫ్‌గా చెప్పండి.

డా. జి. చిన్నారెడ్డి :- ఇది సెకండరీ విద్యాశాఖకు చెందినది. 10 వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూలు పట్టణంలో జరుగుతున్న అవకతవకల గురించి ఈ మధ్యనే పత్రికలలో వచ్చింది. 10వ తరగతి పరీక్షలు వ్రాయడానికి గాను దూరప్రాంతమైన రాయలసీమ నుంచి కొందరు అబ్యర్థులు -16-46 సంవత్సరాల మధ్య వారు కూడా ఈ ప్రాంతానికి వచ్చి, ఇక్కడ ఎం. ఆర్.వో. నుండి బోగస్ నేటివిటీ సర్టిఫికేట్స్ తీసుకుని, అక్కడి ప్రధానోపాధ్యాయుడు. ఉపాధ్యయులతో కలసి, సెంటర్ వేయించుకుని పూర్తిగా కాపీ చేసి వ్రాస్తున్న విషయం పత్రికలలో వచ్చింది. ఈ పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి కారణం ఏమంటే ఈనాడు

11.50 ఉ॥ ఆర్.టి.సి. లో కండక్టర్ ఉద్యోగాలు అప్లయి చేసుకోవాలంటే 10వ తరగతిలో మెరిట్‌లో పాసయిన వారికే ఈ అవకాశం ఉంది. మెరిట్‌లో పాసయిన వారికే ఈ కండక్టర్ ఉద్యోగం వస్తుంది. కాబట్టి పెద్ద ఎత్తున అవకతవకలూ, అవినీతి జరుగుతోంది. ఒక్కో అబ్యర్థి వద్ద కనీసం రూ. 2 లేక 3 వేలు తీసుకుని లోకల్‌గా ఉండే ప్రధాన ఉపాధ్యాయులు మిగతా ఉపాధ్యాయులు ఎం. ఆర్.ఓ గారు కలిసి బయటి నుంచీ వచ్చిన వాళ్లను ఒక రూమ్‌లో సపరేట్‌గా కూర్చోబెట్టి ఎగ్జామినేషన్ వ్రాయిస్తున్నారు. పూర్తిగా వాళ్లంతా చూసి వ్రాస్తున్నారు. నాగర్ కర్నూలు కాకుండా వనపర్తి మిగతా పెద్ద పెద్ద పట్టణాలలో కూడా జరుగుతోంది.ఇటువంటి అవకతవకలను అరికట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని విద్యాశాఖ మంత్రిగారని తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జె. గీతా రెడ్డి :- సభ్యులు నాకు ఇంతకు ముందే దీని విషయం చెప్పారు. అధికారులకు నేను ఇమీడియట్ యాక్షన్ తీసుకోమని చెప్పాను. తగిన ఆదేశాలు కూడా ఇచ్చాను.

శ్రీ పి. సుధీర్ కుమార్ :- అధ్యక్షా, ఇది పొల్యూషన్ బోర్డుకి సంబంధించిన విషయం. కాలుష్యం ఏ మంత్రిగారి వద్ద ఉన్నదో నాకు తెలియదు. రంగారెడ్డి జిల్ల సరూర్‌నగర్ మండలంలో సిరీస్ కంపెనీ ఉంది. దాని ద్వారా వాయు కాలుష్యం, బూగర్భ కాలుష్యం అవుతోంది. సిరీస్ కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం ద్వారా అక్కడున్న ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. దీనిని మంత్రి గారు ఒకసారి సందర్శిస్తే బాగుంటుంది. సిరీస్ కంపెనీకి చుట్టు ప్రక్కల నాలుగు కి.మీ వరకూ ఉన్న కాలనీలలో సిరీస్ కంపెనీ నుంచి వచ్చే పొల్యూటెడ్ వాటర్ బయటకు వచ్చి కాలనీలలో ప్రవహిస్తున్నది. ఆ కాలనీలలో నేను పాదయాత్రలు జరిపాను. మిగతా కాలనీలలో తిరిగాను. అక్కడ పేద వాళ్లు ఉన్నారు. మహిళలూ, వృద్ధులూ ఉన్నారు. వాళ్ల పిల్లలు పెద్ద వాళ్ళు అవుతున్నారు. పెళ్ళిళ్ళు చేసుకోలేక పోతున్నాము అని చెబుతున్నారు. దాని వల్ల వ్యాధులు వస్తున్నాయి. యువజన కాంగ్రెసు కార్య కర్తలు కాలుష్య వ్యతిరేక సంఘాల వారూ సిరీస్ కంపెనీకి ఎదురుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో బీద ప్రజలకూ, కాలనీ వాసులకు ఇబ్బంది అవుతున్నది. దాని మీద ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- గవర్నమెంట్ మే మేక్ నోట్ ఆఫ్ ఇట్.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, మామూలుగా జీరో అవర్‌లో మనం ప్రాసేజర్ అడాప్ట్ చేసుకున్న ప్రకారంగా చెప్పగలిగిన వాటికి అప్పటికప్పుడు చెబుతాము. లేని వాటికి తరువాత వ్రాసి ఇస్తాము.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఈనాడు ఈ విషయం ప్రస్తావించడం చాలా దురదృష్టకరం. ఈ సంఘటన ఈ విధానం ప్రజాస్వామ్యంలో కొనసాగటం ఎంతయినా ఖండించవలసిన అవసరం ఉంది. కేవలం మధ్యంతర ఎన్నికలు వస్తాయన్న భయాందోళనలతో - తెలుగుదేశం పార్టీ నాయకులు, మా పార్టీ నాయకులు, ప్రజాభిమానం పొందిన వ్యక్తి, జాతీయ స్థాయి నాయకుడి పైన కేవలం వారి ప్రతిష్ఠ దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతో - ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి అత్యంత స్నేహితులయిన ఒక పార్లమెంటు సభ్యునకు సంబంధించిన దిన పత్రికలలో ఆధారం లేని పిర్యాదు లేని ముచ్చట్లు ప్రచురించి దానిపైన ఒక దురుద్దేశంతో ప్రతిష్ఠ దెబ్బ తీయాలనే చెప్పి ఈనాడు ఒక విచారణకు ఆదేశాలు ఇస్తే కేవలం ఒక విండిక్టివ్ యాటిట్యూడ్‌తో వారి ప్రయోజనాలకు అనుగునంగా చెప్పించాలనే ఉద్దేశంతో ఈనాడు ఈ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని మేము ఖండిస్తున్నాము. అధ్యక్షా, 6వ తేదీన ఆహ్వానం హోటల్‌లో చోరీ జరిగింది. 7వ తేదీన అబిడ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దానిపైన దర్యాప్తు ప్రారంభించారు. 9వ తేదీన నేరస్థులను పట్టుకొని 13 న వాల్లవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వద్ద ఎఫ్. ఐ.ఆర్. దాఖలు చేసి ముద్దాయిని హాజరు పరిచారు. వారి దగ్గర కొంత సామ్మును వసూలు చేసి ఈనాడు జుడిషియల్ కస్టడీకి హ్యాండోవర్ చేసారు 16,17 వ తేదీలలో వారికి సంబంధించిన దిన పత్రిక, వారి పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యునికి చెందిన దినపత్రిక డెక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి పత్రికలలో ఒక

'డిస్సెర్' ఐటెం ఆధారం లేని ఫిర్యాదు లేని ముచ్చట్లు ప్రచురించారు. ఎక్కడ నాచారం స్టూడియోలో రు. 1 కోటీ 75 లక్షలు చోరీ జరిగిందని ఆరోపించి వ్రాయించారు. నాచారం స్టూడియోకు మా పార్టీ నాయకుడికీ ఎటువంటి సంబంధం లేదు. ఈనాడు ప్రభుత్వం అధికారం వారి చేతులలోనే ఉంది. ఈ నాడు ఆహ్వానం హోటల్ కానీ, నాచారం స్టూడియో కానీ వేరే ఏదీ కానీ, ఎన్.టి.ఆర్ ఎస్టేట్స్ ఏదీ కాదని ఈ నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, నేషనల్ ఫ్రంట్ చైర్మన్ ప్రతిపక్ష నాయకులూ అయిన ఎన్.టి. రామారావు గారికి ఎటువంటి సంబంధం లేదు. దానికి స్పష్టంగా ఈనాడు ఆధారం ఉంది. అటువంటి దశలో ఈనాడు కొంతమంది పాలక పక్షం చేసిన ఆరోపణ పైన 'సూమోటో' ఎంక్వయిరీ ఆర్డర్ చేసారు. మీరు ఎంక్వయిరీ ఆర్డర్ చేసుకోండి. ఏదయినా చేసుకోండి. కానీ ఈనాడు మీరు ఇష్టానుసారం మీరు చెప్పిన విధంగా అధికారి వినలేదని ఈనాడు 16 వ తేదీన మీ ప్రభుత్వం నియమించిన పోలీసు కమీషనర్ స్పష్టంగా పత్రికలలోకి వెళ్లడం జరిగింది. 'ఆహ్వానం' హోటల్‌లో 6వ తేదీన జరిగింది. 7వ తేదీ ఫిర్యాదు అందితే 9వ తేదీన ముద్దాయిలను పట్టుకోవడం జరిగింది. 1 6 వ తేదీన నాల్గవ మెట్రోపాలిటన్ ముందు హాజరు పరిచారని వారు స్పష్టంగా వివరాలు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- బ్రీఫ్. బ్రీఫ్..

శ్రీ కె. విద్యాధర రావు :- అటువంటప్పుడు 17వ తేదీన సూమోటో సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ ఎవరూ అంటే ఐ.జి. ప్రభాకరరావు గారు లంచగొండి ఆరోపణ పైన సస్పెండు చేయబడ్డ..

(అంతరాయం)

శ్రీ జె.సి దివాకరరెడ్డి :- చెప్పవలసింది ఏదయినా బ్రీఫ్‌గా చెప్పవచ్చు. అంతేకానీ ఉపన్యాసాలు ఇవ్వవలసిన అవసరం లేదు. చెప్పడానికి అన్ని మంచినీళ్ళు త్రాగవలసిన పని లేదు.

శ్రీ కె. విద్యాధర రావు :- ఎవరినీ రెచ్చగొట్టకండి. చాలా ప్రశాంతంగానేను ఐటెమ్స్ చెబుతున్నాను. అనవసరంగా మంత్రులు జోక్యం చేసుకుని వాతావరణం కాలుష్యం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :- Waht relief do you want? Please come to the point.

శ్రీ కె. విద్యాధర రావు :- ఈ పొలిటికల్ విండిక్టివ్‌నెస్ 7వ తేదీన గత ప్రభుత్వం సస్పెండు చేసిన ప్రభాకర రావు లంచగొండి సస్పెండు చేయబడ్డ వ్యక్తి కేవలం మా పార్టీ వాయకుల పైన బురద చల్లాలని ప్రభుత్వం యొక్క మెప్పు పొందాలనే దురుద్దేశ్యంతో ఆఫీసర్ ఎవరియితే ప్రాథమిక విచారణ చేస్తారో వారిని వెంటనే 17వ తేదీన ట్రాన్స్ఫర్ చేసారు. 16వ తేదీన రిపోర్టును కమీషనర్ మెచ్చుకొన్నారు. 17వ తేదీన అదే కమీషనర్ నిజామాబాద్, కరీంనగర్‌కు బదిలీ చేసారు. ఎవరయితే ప్రాథమిక దర్యాప్తు చేసారో ఎస్.ఐ. రామకృష్ణారావు

వారు స్పష్టంగా వివరాలు ఇవ్వడం జరిగింది. నా ఇల్లు నేను లేని సమయంలో సోదా చేసారు. నా భార్యను ఇబ్బంది పెట్టారు. ఇంటిలో ఉన్న సామాను అంతా ఇష్టం వచ్చినట్లు గిరవాటు వేసారు. నన్ను బెదిరిస్తున్నారూ అని చెప్పడం జరిగింది.

Mr. Deputy Speaker :- Please come to the point.

12.00 మ॥ మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇది జీరో అవరులో వచ్చే సమస్యా. మీరు ఆలోచించండి.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. విద్యాధర రావు :- ప్రతిపక్ష నాయకుడికి, ఒక జాతాయ స్థాయిలో నాయకుడు అయిన మాజీ ముఖ్యమంత్రికి ప్రతిపక్ష నాయకుడికే రక్షణ లేకపోతే సామాన్య పౌరుడికి ఎక్కడ ఉంటుంది. ప్రతిపక్ష నాయకుడి మీదనే ఈ విధమైన విండిక్టివ్‌గాతో ఆరోపణ చేసి వారిని ఇబ్బంది పెడుతున్నారే సామాన్య పౌరుడికి ఎక్కడ ఉంది రక్షణ? కాబట్టిఈనాడు మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ సబ్ - ఇన్‌స్పెక్టరుని ఇబ్బంది పెట్టి దాడి జరిపారు. అంటే ఏబిడ్సు పోలీసు స్టేషను దౌర్జన్యంగా రెయిడ్ చేసి అక్కడ ఉండే సిబ్బంది దుస్తులు చెల్లా చెదరు చేసి.....

(ఇంటరప్షన్సు)

శ్రీ సి హెచ్. వి. హరిరామజోగయ్య :- పాయింట్ ఆఫ్ ఆర్డరు..

శ్రీ కె. విద్యాధర రావు :- ఆయన ఎవరు ? వీలు లేదు. అధక్షా, ఆ విదంగా అక్కడ ఏబిడ్సు స్థానిక సిబ్బందిని ఇబ్బంది పెట్టి, దర్యాప్తు చేసే అధికారిని ఇబ్బంది పెట్టి దానికి సంబంధించి నాచారం స్టూడియో సిబ్బందిని ఇబ్బంది పెట్టి చేసే ఈ విధానానికి వెంటనే స్వస్తి చెప్పాలి. ప్రతిపక్ష నాయకుడిపై ఇటువంటి విండిక్టివ్ గా చూసే విధానానికి స్వస్తి చెప్పాలని ఈ వేదింపు చర్యలకు స్వస్తి చెప్పాలని ఒక హామీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక హరిజన ఎస్.ఐ.ని ఏడిపిస్తున్నారు అంటే ఈ ప్రభుత్వానికి ఏ విధంగా నైతిక బాధ్యత ఉంది....

Mr. Deputy Speaker :- It is over. anyhow, though it is not a matter concerned to Zero Hour issue, he has raised it and the Goernment have noted it.

Sri K. Vidyadhara Rao :- Sir, the Officers have been transferred by the Government. can they deny it ?

Mr. Deputy Speaker :- You have sufficiently and elaborately explained it. You have brought it to the notice of the Government and the House.

Sri D.K. Samarasimha Reddy :- Sir, let us go to the regular business. ఇప్పటికే 12-00 అయింది. ఇంకా చాలా బిజినెస్ ఉంది. కాల్ అటెన్షన్స్ తీసుకుందాము.

మిస్టరు డెప్యూటీ స్పీకర్ :- విద్యాధర రావుగారూ. మీరు అంతా చెప్పారు. ఇది జీరో అవరులో గవర్నమెంటు రెడీ గా ఉంటే రిప్లయి ఇస్తుంది. లేకపోతే లేదు. జీరో అవరులో ఎస్యూరెన్సు ఇవ్వడం అనేది.ఎక్కడైనా ఉందా?

శ్రీకె. విద్యాదరరావు :- ఒక ప్రతిపక్ష నాయకుడికి రక్షణ లేకపోతే ఇంక ఎవరికి ఉంటుంది? ఎవరికి దాసోహం చేయాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ -: మీరు సఫీషియంటుగా హైలైటు చేశారు.

శ్రీ డి.కె సమర సింహారెడ్డి :- మనం రెగ్యులర్ బిజినెస్‌కి పోదాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు గవర్నమెంటు దృష్టికి తెచ్చినారు. మీ పర్పస్‌సర్వ్ అయింది. Now, the Hosue is adjuourned for 15 minutes.

(The House then adjourned at 12.06 PM)

(సభ తిరిగి మధ్యాహ్నం 12-27 గంటలకు సమావేశమైనది)

(ఉప సబాపతి అధ్యక్షా స్థానములో ఉన్నారు)

సభాకార్యక్రమము

శ్రీ కె. విద్యాదర రావు :- అధ్యక్షా, ఇందాక జీరో అవర్‌లో మేము లేవదీసిని విషయం అదేదో కాదు. ఒక ప్రతిపక్ష నాయకుడికి జాతీయ స్థాయిలో ఉన్న ఒక రాజకీయ నాయకుండికి ఈ వేధింపు జరిగితే ఈ రాష్ట్రములో ఏ వ్యక్తికి రక్షణ కలుగుతుంది? శాసన సభ్యులకు ఎట్లా రక్షణ కలుగుతుంది ? ఈ వేదింపు చర్యలకు ఈ ప్రభుత్వం స్వస్తి చెప్పాలి. ఒక హరిజన సబినస్పెక్టరు.....

(ఇంటరప్షన్సు)

అతనిని బదిలీ చేశారు.

Mr. Deputy Speaker :- You have narrated, fully narrated the facts. The Government have noted the facts. We shall see how the Government will react. You have still got so many other opprtunities. The House will continue upto 12th of October and there are so many other avenues. As far as the Zero Hour is concerned, it is closed for today. Still if you are not satisfied, you have got several other methods to bring it again.

12. 30 మ. శ్రీ కె. రోశయ్య :- శ్రీ విద్యాధర రావుగారు చెప్పిన మాటలన్నీ విన్నాము. వాటిని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొంటుంది. మేము - ఎవరి మీద కక్షతో కాని ఇబ్బంది పెట్టాలనే ధోరణి కాని ఉన్నటు వంటి ప్రభుత్వం కానేకాదు. నాకు ఆ కేసు వివరాలు తెలియవు. ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయి. తెలుసుకొని ఎప్రాప్రియేట్ టైములో We will come before the House and narrate the whole story. ఇప్పుడు చెప్పగలిగింది ఏమిటంటే - దొంగతనం జరిగిందని అన్నారు. కంప్లయింటు వచ్చింది. ఆ కంప్లయింటును ఆధారం చేసుకుని విచారణ చేస్తున్నారు. ఒకవేళ విచారణ చేయకుండా ఉంటే ప్రతిపక్ష నాయకుడి ఇంటికి సంబంధించినటువంటి బంధువులో లేక వారి పిల్లలకు సంబంధించినటువంటి చోట దొంగతనం జరిగితే పట్టించుకో లేదని ఎవరో చెబితే నేను అర్థం చేసుకోగలను. కాని అలాగ కాదు...

(ఇంటరప్షన్సు)

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, మా ఇంటిలో దొంగతనం జరిగిందని కంప్లెయింట్ చేస్తే ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, వారు మాట్లాడినంతసేపు మేము విన్నాము. ఇప్పుడు మేము మాట్లాడుతూ ఉంటే వారు ఈవిధంగా మాట్లాడడం ఏమిటి?

శ్రీ కె. విద్యాధర రావు :- ఒక మహిళా శాసన సభ్యురాలు తన ఇంటిలో దొంగతనం జరిగినప్పుడు శ్రీ రోశయ్యగారు పట్టించుకోలేదని ఆమె గుర్తు చేస్తున్నది..

మిస్టరు డెప్యూటీ స్పీకర్ : ఆ స్టోరీకి వేరే వద్దాం. ఇప్పుడు ఇది కానీయండి. ఆ స్టోరీ వేరే, దానిని గురించి వేరే రెయిజ్ చేద్దురుగాని.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, గౌరవ నీయురాలైన సీతారామమ్మగారి ఇంటిలో జరిగిన దొంగతనం గురించి వారికి కూడా తెలుసు. నేను స్వయంగా డిజితో చెప్పాను. అయ్యా. వారి చీరెలు పోయాయట. విచారణ చేయమని.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- అధ్యక్షా,...

మిస్టరు డెప్యూటీ స్పీకర్ :- మీరు మధ్యలో ఇంట్రప్ట్ చేయడం మంచిది కాదు. ఇప్పుడు మనముందున్నటువంటి సమస్య అది కాదు. దానిని వేరే రెయిజ్ చేయండి.

(ఇంటరప్షన్సు)

డాక్టరు ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మా కాలింగు అటెన్షను ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నన్ను ఏమి చేయమంటారో చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy:- We should go ahead with the regular business. There should be a limit for these things.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఏమిటి ముఖ్యమైన విషయం. దొంగతనం అయిందని కంప్లయింటు ఇస్తే ఇన్వెస్టిగేషను చేయడం ప్రభుత్వం పని కాదా? It is under investigation and it should not be raised. I thought that in their own best interest, they would not raise it, but they have unnecessarily raised it.

(ఇంట్రప్షన్లు)

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, కంప్లయింటు ఎవరు ఇచ్చారు, కంప్లయింటు మీద విచారణకు మాకు అభ్యంతరం లేదు. విచారణ చేసిన ఆఫీసర్సును ఎందుకు ట్రాన్స్ఫర్ చేసారు. ఒక హరిజన ఆఫీసరును ఎందుకు ట్రాన్స్ఫర్ చేసారు ? విచారణ చేస్తే మాకు అభ్యంతరం లేదు. 15 వ తేదీన ఇద్దరు ఆఫీసర్సును కక్ష సాధింపులో ట్రాన్స్ఫర్ చేస్తారా? అధ్యక్షా, ఆ ఇద్దరు ఆఫీసర్సును రీ ఇన్స్టేట్ చేయమనండి. కక్ష సాధింపుతో ఆఫీసర్సును ట్రాన్స్ఫర్ చేయడం ఇన్వెస్టిగేషనా ?

Sri. D.K. Samarasimha Reddy :- My friend must try to understand, if anybody does a mistake, definitely that would be looked into. Why do you hold a brief on behalf of that Sub- Inspector ? You are hand in glove with that chap.

(ఇంటరప్షన్లు)

Sri K. Vidyadhara Rao :- What are you tlaking ?

విండిక్టివ్ యాటిట్యూడ్ కాదా? పేపర్లో ముద్రించి వారి ఇష్టానుసారం చేయడం ఇన్వెస్టిగేషనా ? ఈనాడు ఇన్వెస్టిగేషనుకు మాకు అభ్యంతరం లేదు.

Sri D.K. Samarasimha Reddy : Whatever is being done is part of the investigation that is being done. Investigation will be done impartially. That assurance we will give. The very fact that they are trying to shield one Sub-Inspector itself shows that he is hand in glove with them. That has to be investigated into.

(ఇంటరప్షన్లు)

శ్రీ కె. విద్యాధర రావు :- పొలిటికల్ విండెక్టివ్ తో 15 వ తేదీన ఆఫీస్సును ఎందుకు మార్చారు? రాజకీయ కక్షతో వారిని ట్రాన్స్ఫర్ చేసారు. సస్పెండు అయిన ప్రభాకర్కు ఎందుకు అప్పగించారు?

(ఇంటరప్షన్సు)

Sri D.K. Samarasimha Reddy :- We are not going into it. The procedure is, it is raised and later we should go to the regular business

(Repeated Interruptions from TDP Members)

Mr. Deputy Speaker :- Nothing will go on record.

(ఇంటరప్షన్సు)

శ్రీ విద్యాధరరావు :- గారూ మాకు గలాటాకు వచ్చినట్లు కనిపిస్తున్నది తప్ప శాసనసభను సద్వినియోగం చేద్దామనే ఉద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదు. ప్రతిరోజు గలాటా అయితే ఎట్లాగ?

(ఇంటరప్షన్సు)

జీరో అవర్‌లో రెండు నిముషములు అత్యవసర విషయాలు ఉంటే రెయిజ్ చేయాలి. మీరు15 నిముషములు తీసుకొని రెయిజ్ చేసారు. అన్ని వివరాలు చెప్పారు. గవర్నమెంటు కూడా రిప్లయి ఇచ్చింది. అప్పటికీ మీరుశాటిస్‌ఫై కాకపోతే మీకు చాలా మార్గాలు ఉన్నాయి. దానిని చర్చకు తీసుకొని రావడానికి. రూల్సు ద్వారా అవకాశాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోకుండా ఈ రకంగా గలాటా చేసి సభా కార్యక్రమాన్ని అడ్డుకొనడం మిగిలిన అందరి సభ్యులయొక్క ఇంట్రెస్టును దెబ్బ తీసిన వారు అవుతున్నారు. రాష్ట్ర ఇంట్రెస్టును దెబ్బతీసిన వారు అవుతున్నారు. వారి నోటీసులు 3 రోజుల నుంచి పోస్టుపోన్ అవుతున్నాయి. ఎంతసేపటికి మీ గలాటాకేనా సమయం అంతా.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, నేను శాసన సభ్యునిగా నేరుగా గెలిచినందువల్ల హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వరకు వెళ్ళడం జరిగింది. ఎప్పుడైనా మనం - We advocate our case కాని జడ్జిమెంట్ మన చేతులలో లేదు. I think you have advocated well. అధ్యక్షా, మీరు ఉదారంగా రెండేసి సార్లు అవకాశం ఇచ్చి ఉన్నారు. కనుక గౌరవ సభ్యులు ప్రొసీడింగ్సు ఫర్దర్‌గా అపక్కర్లేకుండా సహకరిస్తారని హృదయ పూర్వకంగా నమ్ముతూ మీరు రూలింగు ఇస్తే వారు దానికి అనుగుణంగా ఉండాలని మనవి చేస్తున్నాను. I am sititng here as the Minister for Legislature. We all like to support you. Kindly give your decsion immediately.

12.40. ఉ. శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, మీ రూలింగ్ రూల్సుకు అనుగుణంగా ఉండాలి.

Mr. Deputy Speaker :- I am not allowing you to speak.

Sri M. Raghuma Reddy :- Kindly use your discretion.

శ్రీ కె. విద్యాధర రావు :- థెఫ్ట్ రిపోర్ట్ ఇన్వస్టిగేట్ చేస్తామని అన్నారు. మాకు అభ్యంతరం లేదు ప్రజాభిమానము పొందిన నాయకులు...

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి :- అధ్యక్షా, అధ్యక్షా, ఎంతసేపూ విరికే పర్మిషన్ ఇస్తున్నారు. నేను చెప్పేది..

Sri D.K. Samarasimha Reddy :- The other political parties... They are not sailing. Let wiser counsel will prevail. Read Parliamentary Practices and then come to the House.

Sri K. Vidyadhara Rao :- I know the Parliamentary practices, the basic and fundamental principles also. This Government ..... లంచగొండి తనముతో, లంచగొండి బూబిలో కూరుకుని పోయి ఉన్నారు మీరు. ఇది ప్రజానీకానికి తెలుసు.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాధర రావు గారు మీకు ఒకదానికి నేను పర్మిష్ ఇస్తే మీరు మరొక విషయాన్ని ప్రస్తావిస్తూ టైంను మిస్ యూజ్ చేస్తున్నారు. మీ ఇష్టము వచ్చినట్లు ఆరోపణలు చేయడం తప్ప సమయాన్ని రెలివెంట్ పర్పస్‌కు మీరు వాడటం లేదు. డిప్యూటీ లీడర్‌గా మీకు టైం ఎండ్ అగెయిన్ పర్మిషన్ ఇస్తున్నాను. సభ సక్రమంగా ప్రొసీడ్ అవడానికి మీరు ఏమైనా సూచన చేయండి. సమయానికి అవసరమయినవి ఔచిత్యమైనవి చెప్పకుండా ఉండే పద్ధతి న్యాయం కాదు. సభ ప్రొసీడ్ అవడానికి మీరు ఏమైనా సలహాలు ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధర రావు :- మేము మిస్‌యూజ్ చేయడం లేదు. దయతో తమరు మైకు ఇచ్చిన తరువాత, అటు పాలక పక్షము నుండి వచ్చిన డిస్టర్బెన్స్ తప్ప. మేము ఏమీ డిస్టర్బ్ చేయడం లేదు. ఈనాడు మీరు మా రక్షణకు రావాలి. ఒక ప్రతిపక్ష నాయకుడికి ఉవిధమైన వేధింపు చర్య మంచిది కాదని ఖండించవలసిన అవసరం ఎంతయినా ఉంది. కారణం ఏమంటే ఒక ఆహ్వానం హోటల్‌పైన మీరు రిపోర్టు ఇచ్చారు చోరి జరిగిందని. ఇన్వెస్టిగేషన్ చేస్తున్న తరుణములో 17వ తేదీన ఆఫీసర్లను బదిలీ చేశారు. ఎందుకు? మీరు చెప్పినట్లుగా వినలేదనియా? ఈ నాడు మీరు చెప్పినట్లు వినలేదని ఒక ఎస్.ఐ.సి ఒక హరిజనుడు, మైనారిటీకి చెందిన వ్యక్తి ఉన్నాడని ...

(ఇంటరప్షన్స్)

ఈనాడు విచారణ చేస్తున్నారు. (ఇంటరప్షన్స్) హరిజనుడికి రక్షణ లేదు..... (ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి. విద్యాధరరావుగారు మీరు పద్ధతి నేర్చుకోండి. నేర్చుకోక పోతే మిరు చెప్పినట్లు ఇతరులు కూడా మాట్లాడుతారు.

శ్రీ కె. విద్యాదర రావు :- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, బదిలీ చేసిన పోలీసు ఆఫీసర్లను అదే పోలీసు స్టేషన్‌లో రియిన్‌స్టేట్ చేయాలి వారిపై కక్ష సాధింపు చర్యలను వెంటనే విడనాడాలి. ఈ ప్రభుత్వములో ఈనాడు ప్రతిపక్ష నాయకులకు, రాజకీయ నాయకులకు మైనారిటీ వర్గాలకు రక్షణ లేకుండా పాయింది. దౌర్జన్యంగా వారి ఇష్టానుసారం పని చేయించుకోవలెనని ప్రభుత్వ విదానాన్ని మార్చుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అసలు దొంగతనము ఇప్పుడు బయట పడింది.

శ్రీ కె. విద్యాధరరావు :- ఈ ప్రభుత్వము తన విధానాన్ని మార్చుకోవలెను....(ఇంటరప్షన్స్) నేను చెప్పేది ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మైక్‌ను విత్‌డ్రా చేయండి. విద్యాదర రావు గారు. మీరు గంటల తరబడి చర్చిస్తునా పోతే ఏ రూలు మీకు పర్మిట్ చేస్తుందండి? I withdraw mike to Vidyadhara Rao. Do not misuse the House. Do not misuse the August forum. Same facts he has repeated. మీరు మూడు సారులు రిపీట్ చేశారు. అవిధంగా కథ రిపీట్ చేసుకుంటూ పోతే ఐ కాంట్ వేస్ట్ టైం.

శ్రీ కె, రోశయ్య :- వారు వివరంగా చప్పారు. వారి కోరిక కూడా చెప్పారు. ఒక ఆఫీసరును.....

(ఇంటరప్షన్సు)

శ్రీమతి ఎన్. రాజకుమారి :- స్పీకర్ సార్ స్పీకర్ సార్...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య :- వారి ప్రవర్తన చూస్తే, వారికి కావలసిన సమాచారాన్ని చెప్పడానికి ప్రయత్నించడం కూడా ఇంతకంటే బుద్ధి తక్కువ తనం మొరకటి లేదు. మూడుసారులు చెంప లేసుకొంటున్నాను.....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి :- అధ్యక్షా, నేను ప్రొద్దున నుంచి నిలబడి అడుగుతున్నాను. కనీసం మైకు ఇవ్వరు. ఎంతసేపూ అటువైపు చూస్తూ ఉంటారు. మా వైపు చూడనే చూడరు. మాబాధను ఆలంకించండి. కనీసం నన్ను కూడా కొన్నిమాటలను చెప్పనివ్వండి. బాధ్యులైన వ్యక్తులము మేము. కేవలం వారిని నిందించాలని కాదు. బి. ఎ.సి లో మనము ఏమి మాట్లాడుకొంటున్నాము ? ఏమి జరుగుతున్నది ఇక్కడ? ఎంత అమూల్యమైన టైం వేస్టు అవుతున్నది? మీరు రెండవ సారి ఎందుకు పర్మిషన్ ఇచ్చారు?

వారు చెప్పిందే చెబుతూ ఉంటే ఎందుకువింటున్నారు ? వారు ఈ సభను సక్రమంగా నడప దలచుకొన్నారా? లేక ప్రజల యొక్క డబ్బును దుర్వినియోగం చేయదలచుకొన్నారా?

(ఇంటరప్షన్స్)

స్పీకర్‌సార్ 30-40 మంది లేచి కేకలు వేస్తూ ఉంటే వాళ్ళు అరుస్తూ ఉంటే చూస్తూ ఊరుకుంటారు. ఒక మహిళా శాసనసభ్యురాలు మాట్లాడడానికి నిల్చుంటే కూర్చోమంటారు. ఇది ప్రజాస్వామ్య సాంప్రదాయమా? ఇది మర్యాదా? వాళ్ళు తిన్నది అరిగేదాకా అరుస్తూ ఉంటే ఊరుకుంటారు. ఒక సభ్యురాలు - దయచేసి - ఇక్కడ నన్ను కూర్చోమనవచ్చు. గాని ప్రజల మధ్య మాత్రం కూర్చోమనే హక్కు వారికి లేదు. నా గొంతును వారు మూయలేరు అని సభాముఖంగా చెబుతున్నాను. ఇది మూడవ రోజు సభా ముఖంగా చెబుతున్నాను. వాళ్లేమో ఎన్నిసార్లయినా అరవచ్చు మేము ఏమీ మాట్లాడకూడదా? మర్యాద నేర్చుకోమనండి. చెప్పిందే తిరిగి చెప్పకుండా ఉండే మార్యదను నేర్చుకోమనండి. నేను మట్లాడితే కూర్చోమనడం ఏమిటి? వారు ఏమైనా మాట్లాడవచ్చా? నన్ను కూర్చోమనడం ఏమిటి?

12.50 మ॥ మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారు అరుస్తున్నారు. మీరూ అరిస్తే...

(ఇంరప్షన్)

శ్రీమతి ఎన్. రాజకుమారి :- కూర్చోమనడం ఏమిటి? ఆడపడుచును గౌరవించే పార్టీయేనా అది ? వారి సంస్కృతేనా ఇది. తెలుగు ఆడపడచులను గౌరవించే పార్టీయేనా అది? చెప్పండి ? ఇష్టము వచ్చినట్లు మాటలు చెప్పడం..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారు ఏమి చేస్తున్నదీ ప్రజలందరూ గమనిస్తూనే ఉంటారు. అందువల్ల తొందరపడవలసిన పని లేదు. (ఇంటరప్షన్స్) రఘుమారెడ్డి గారు విద్యాధర రావుగారు ఇప్పటిదాకా మూడుసార్లు రిపీట్ చేశారు. దాన్నే మీరు కూడా రిపీట్ చేస్తామంటారా? ఏమి న్యాయమండి జీరో అవర్ ఎప్పుడో అయిపోయింది. జీరో అవర్‌లో రెయిజ్‌చేయవలసిన ఇష్యూని ఈ విధంగా రెయిజ్ చేస్తామంటారు. ఏమి న్యాయమండి? జీరో అవర్ ఎప్పుడో అయిపోయింది. జీరో అవర్‌లో రెయిజ్ చేయవలసిన ఇష్యూని ఈవిదంగా రెయిజ్ చేస్తే ఇన్ని రకాల చర్చలు సాధ్యమేనా? నేను మీకు అవకాశం ఇస్తూ ఉంటే దాన్ని మీరుమిస్‌యూజ్ చేస్తే ఎట్లా? ఆవిధంగా అయితే మీకు ఏ రూలు వర్తిస్తుందండీ ? ప్రతిపక్షానికి మాగ్జిమమ్ అవకాశం ఇవ్వాలని నేను ప్రయత్నిస్తూ ఉంటేదాన్ని మీరు మిస్‌యూజ్ చేస్తే ఎట్లా? విద్యాధరరావు గారు ఈ సమస్య మీదే మూడు సారులు మాట్లాడారు. జీరో అవర్‌లో మాట్లాడారు. అది అయిపాయిన తరువాత మాట్లాడారు. ఇంకా మరల మాట్లాడుతున్నారు. ఇది ప్రయోజనం లేదు. Government has also clarified on that. During Zero Hour Government need not necessarily reply to

everything. But, Government gave reply. If you are not satisified with it, you have got so many other ways to raise. Through discussioon. There fore pleae resume your seats.

శ్రీ యన్. యతిరాజారావు :- విద్యాధరరావు గారు చెప్పిన దానికి రోశయ్య గారు సమాధానము చెప్పారు. అదేమిటంటే మాకు కంప్లెయింట్ విచ్చంది. ఎంక్వయిరీ చేస్తున్నామని చెప్పారు.... (ఇంటరప్షన్స్) కంప్లెయింట్ వచ్చింది ఏదయితే ఉందొ అది ఆహ్వానము హోటల్‌లో జరిగిన దానికి నాచారం స్టూడియో దానిమీద కంప్లయింట్ రాలేదని మనవి చేస్తున్నాను. నాచారం స్టూడియో మీద కంప్లెయింట్ రాలేదని మనవి చేస్తున్నాను. నాచారం స్టూడియో దానిమీద కంప్లెయింట్ ఇది ఏదయితే ఉందో అది అనవసరంగా ఒక కొత్త కథ సృష్టించి దానిమీద చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. రోశయ్య గారు చెప్పింద్ అది కాదు. రోశయ్య గారు చెప్పింది మాకు అప్లికేషన్ వచ్చింది. ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు. కానీ హోటల్‌లోజరిగిన దానికి నాచారం స్టూడియోకు అంటకట్టం బాగు లేదు. దీనిమీద ప్రభుత్వము పరియైన ప్రకటనలతో రావలెను. అంతేగాని, వారు ఇష్టము వచ్చినట్లు చెబితే మిగతాది అంతా రికార్డులోకి వెళ్లతుంది. మిగతా అంతా - ఈ ప్రతిపక్ష నాయకులే గౌరవము లేనప్పుడు, మిగతా సభ్యులకు ఏమి గౌరవం ఉంటుందని అడుగుతున్నాను. అందువల్ల దానిని - బదిలీ చేసిన పోలీసు అధికారులకు తిరిగి వారి వారి స్వస్థాలలకు పంపాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :- Please leave it there.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, మీరు ఇవ్వదలచిన దానికంటే చాలా ఎక్కువ టైం ఇచ్చారు. ఏ రూలును చూచినా అన్ని రూల్సుకు అతీతంగా వెళ్ళిపోయారు. నొ ఫర్‌దర్ డిస్కసన్. రూలింగ్ ఇవ్వండి Whatever ruling you give, we will abide by it.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- విద్యాధరరావు గారికి అనేకసార్లు చెప్పినా..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు ఎం.పిగా పనిచేశారు. రూల్సుకు భిన్నంగా నన్ను టైం ఏవిధంగా ఇమ్మంటారు . జీరో అవర్ ఎప్పుడో అయిపొయింది.

శ్రీ కె. బాపిరాజు :- దయచేసి రూలింగ్ ఇవ్వండి. నొ ఫర్‌దర్ డిస్కషన్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- తరువాతి బిజినెస్‌కు ప్రొసీడ్ కండి. If you are not satisfied with that you come out with other notices. You have got so many remedies. You come out through those means. You avail those oppurtunities.

డా. ఎం. వి మైసూరా రెడ్డి :- అధ్యక్షా, కర్నూలు, కడప, అనంతపురం చిత్తూరు జిల్లాలలో రైతులు పైరులు ఎండిపోయి సర్వనాశనం అయ్యారు. దీనిమీద నేను కాలింగ్ అటెన్షన్ ఇచ్చాను. దానిమీద చర్చ జరగాలి. ఇదేమీ పెద్ద సమస్యలాగా ఉంది. ఇంతకు ముందు రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనే, విద్యాదర రావు గారి మీద

మంత్రులు మీద పేపర్లో ప్రకటిస్తే దానిమీద ఎ.సి.బి. ఎంక్వయిరీ వేశారు. నిజం ఉందో అబద్ధం ఉందో ప్రూవ్ చేసుకొండి అని ఎంక్వయిరీ వేశామని అన్నారు. దీనికి ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. సమయాన్ని వృధా చేస్తున్నారు మా కాలింగ్ అటెన్షన్ వెంటనే తీసుకోండి...

(ఇంటరప్షన్సు)

(కాంగ్రెసు - ఐ గౌ. సభ్యులందరూ నిలుచున్నారు)

ఇంతకు ముందు రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మీదనే ఎంక్వయిరీ వేశారు. ఇప్పుడు డిప్యూటీ లీడర్‌గా ఏ విద్యాధర రావు గారు ఉన్నారో ఆయనమీదనే. ఎ.సి.బి. ఎంక్వయిరీ వేశారు. మంత్రుల మీద వేశారు. పేపరులో వచ్చిన దాన్ని బట్టి వేశారు. వేసి. విచారణ జరిపిస్తాము. నిజమైతే నిజమవుతుది. అబద్ధం అయితే అబద్ధం అవుతుందని అన్నారు. ఇపుడు ఎందుకు అంత బాధ పడుతున్నారు. రాయలసీమ గురించి మౌనంగా...

(ఇంటరప్షన్సు)

(Several Hon'ble Members from TDP were on their legs)

Mr. Deputy Speaker :- I request all of you. I want all of you to maintain order in the House. Please resume your seats.

Sri K. Bapi Raju :- It is very unfortunate.

Mr. Deputy Speaker :- Your are interested in jeopardising the House. He is interested in talking about drought in Rayalaseema. Let us discuss that. The other floor leaders are observing. I request the advice of the floor leaders in order to bring the House to order. I request them to use their god offices to bring the House to order. We have today some useful business for the public. But, the whole time is being wasted like this.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, మాకు రక్షణ కావాలి.

డా. ఎస్. వేనుగోపాలాచారి (నిర్మల్) :- అధ్యక్షా, మాకు రక్షణ కావాలి. మాకు రక్షణ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మైసూరా రెడ్డి గారు మీ నబ్జెక్ట్ కొరకై ప్రయత్నము చేస్తున్నాను. దయచేసి కూర్చోండి.

Mr. Raghuma Reddy : Please resume your seat. I am requesting all of you to resume your seats. Nageswara Rao garu, use your good offices and suggest some wayout.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లోకి తీసుకొని రావలెననేదే నా అభిప్రాయం. పొలిటికల్ విండిక్టివ్‌నెస్ అనేది With regard to political vindictiveness from either side we have already gone on record. అది ప్రభుత్వ పక్షము నుండి అయినా, ప్రతి పక్షము నుండి అయినా వీరి మీద వారు చేసినా, వారిమీద వీరు చేసినా మేము దానికి అంగీకారం కాదు. పత్రికలలో చాలా అంశాలు వస్తుంటాయి. మాకు తెలియకకాదు. కామెంట్ చేయక మట్లాడక కాదు. సి.ఎం. గారు ఫారిన్ వెళ్ళిన సందర్భంగా సూటుకేసుల వ్యవహారం గురించి కానీ, నాచారం వ్యవహారాల గురించి గానీ చెప్పినప్పుడు మేము ఒకటే మాట ఏమి చెప్పామంటే.....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధర రావు :- ప్రజలే బుద్ధి చెబుతారు. నేను చెప్పేది..

శ్రీ పి. నాగేశ్వరరావు :- పరస్పరం రాజకీయాలలో డెరోగేట్ చేసెకొనే పద్ధతిలో దిగజారకూడదు అయిదర్ సైడ్ అనే నా అభిప్రాయంగా మాపార్టీ అభిప్రాయంగా నిన్న చెప్పాను. ఒకవేళ ఈ హౌస్ నుండి చెప్పాలంటే ఇదే అభిప్రాయాన్ని చెప్పాలని ఉన్నాను. ఇపుడు అపోజిషన్ లీడరుకు ప్రతిష్ట నష్టము జరిగిందనే అభిప్రాయంతో ఇస్యూను రెయిజ్ చేస్తున్నారు ప్రాపర్.

(ఇంటరప్షన్స్)

నాకువాళ్లను గాని, వీళ్ళనుగాని సపోర్ట్ చేయాలని లేదు. వా అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. డెరోగేట్ చేయాలనే విధానము కాకుండా ప్రాపర్ మోషన్ మూవ్ చేసి ఈ హౌస్‌లో కావలసి వస్తే, డిస్కషన్ చేసి ఇంపార్షియల్‌గా ఏదయినా బయట పడితే ఒకవేళ వారి తప్పయినా It can be punished. లేదు ప్రభుత్వము సైడు తప్పు చేశారు అనుకుంటే Let them also come out. మాకేమీ అభ్యంతరం లేదు. మనప్రొసీజరు ప్రకారం హౌస్‌ను కండక్ట్ చేయడం కోసం., మేము చేయవలసిన ప్రయత్నమంతా చేస్తున్నాము. It is not only in our hands. ప్రభుత్వ పక్షాన, ప్రధాన ప్రతిపక్షము తరపున ఆధారపడి ఉంది. మేము హౌస్‌ను కొనసాగించాలనే అభిప్రాయంతో సలహా ఇస్తున్నాము. ఏదయినా విండిక్టివ్‌నెస్ కాకుండా, పొలిటికల్ డెరోగేషన్ ఫ్రమ్ అయిదర్ సైడ్ - మా సైడు నుండి మేము కూడా అట్లా ఎవరి మీద పర్సనల్‌గా చేయడానికి ఇష్ట పడటం లేదు. ఈహౌస్ ప్రశాంతంగా జరగడం కోసము మా తోడ్పాటు ఉంటుందని మనవి చేస్తున్నాను.

(Interruptions)

Mr. Dy Speaker :- requested them to give their suggestions. Please do not comment.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గత వారం రోజులుగా, గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు చెప్పినట్లుగా, పత్రికలలో రకరకాలుగా వార్తలు వస్తున్నాయి. దీనిలో రెండు భాగాలు చెప్పడలచుకొన్నాను. ఈవాల వస్తున్న పరిస్థితిని చూస్తే, ముఖ్యమంత్రిగారు వారు విజయవాడ పర్యటన వెళ్లిన సందర్భంలో ఈ కేసును (ఇంటరప్షన్స్) దయచేసి నిశ్శబ్దంగా కూర్చోండి.. ఈ కేసును ఇద్దరు కాంగ్రెసు ఎం.ఎల్.ఎ. లు ఇదిఫాలానా చోట దొంగతనం జరిగిందని దాన్ని ఆధారము చేసుకొని అనేక గందరగోళాలు జరగుచున్నప్పుడు అనేక లూటీలు, బంది పోటు దొంగతనాలు జరుగుచున్న సందర్భంలో సి.బి.సి.ఐ.డి. జుడిషియల్ ఎంక్వయిరీ చేయమని అంటే నిరాకరించే ప్రభుత్వము, దీని మీద పని కట్టుకొని సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేస్తామనే వైఖికి ఏ మరకు కరెక్టో ? ఇది రాజకీయ వివక్షతతో కూడుకొన్నది కాదా అని అడుగుతున్నాను. (ఇంటరప్షన్స్)

మా అభిప్రాయాన్ని అడిగారు చెబుతున్నాము. అదేవిధంగా గౌరవ శాసనసభ్యులు శాసనసభలో తడిమినప్పుడు 42 పెట్టెలు అన్నారు. ఇది కూడా సరియైనది కాదని మా పరమైన అభిప్రాయం ఇలాంటి రాజకీయ పద్ధతులను ఆరోపణలను జొప్పించి పరస్పర ఆరోపణలు వల్ల గాయపరచుకోవడమో, అప్రతిష్ట పాలు కావడమో ఈ వైఖరికి మా పార్టీ ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించదు. అది సరియైనది కాదు. ఇదే అభిప్రాయాన్ని పత్రికల 1.00 వారికి చెప్పాను. ఇది సరి అయినది కాదు అనేది మా అభిప్రాయం. అదే మ॥ అభిప్రాయాన్ని నేను పత్రికలకు కూడా చెప్పడం జరిగింది. అందుకని గాయ పడినటువంటి ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా తమ అభిప్రాయాన్ని చెప్పుకోడానికి నాకు అవ్యాయం జరిగింది అని చెప్పుకునేందుకు ప్రతి వాళ్లకి అవసరం ఉంటుంది. ఆ పద్ధతిలో మీరు హవుసుని కంట్రోలు చేయాలి. హవుసుని సరి అయిన పద్ధతిలో నిర్వహించాలి. కొన్ని అనివార్య కారణాలు ఈ పరిస్థితికి దారి తీస్తున్నాయి. ఇది దురదృష్ట కరమైన పరిణామం. నిన్న ముఖ్యమంత్రిగారిని కోరాము. వారు కూడా ఉంటే బాగుంటుందని . పాపము తప్పనిసరిగా వెళ్ళాలి ముందుగా నిర్ణయమైనది అన్నారు. పత్రికలలో రోజుకి ఒక పద్ధతిలో వస్తున్నాయి. ఇద్దరు ఆఫీసర్లు ట్రాన్సఫరు అని పత్రికలలో వార్తలు. సాధారనంగా ప్రభుత్వ యంత్రాంగం తొందరగా కదలదు. ఇంతకంటే అనేక దారుణాలు జరుగుతూ ఉంటే కూడ అధికారులు కదలరు. మరి ఇంత తొందరగా ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు కదలవలసి వచ్చింది అని అడుగుతున్నాను. ఇది రాజకీయంగా బదనాం చేసే పద్ధతి. ప్రతిపక్ష నాయకుని బదనాం చేసే పద్ధతి. ఇప్పటికే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. ఇది సరి అయినది కాదు. మానసికంగా గాయపడినటువంటి పార్టీ ప్రభుత్వ పక్షము కూడా ఇటువంటి పరిణామాలు రాకుండా జాగ్రత్త పడవలసింది. హవుసు సరిగా జరగాలనే మా అభిప్రాయం.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, దయతోమీరు నన్ను అభిప్రాయం అడుగుతున్నారు. కాని చాలమందికి అది రుచించదు అని బాధ పడుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ అభిప్రాయం చెప్పండి. ఆ బెనిఫిట్ కూడ నన్నూ పొందనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- శాసన సభ నడుస్తున్నప్పుడు ఇప్పుడు ఎన్.టి. రామారావు గారిఇష్యూ వచ్చింది. అది ఏదో ఒకనాడు ఇక్కడకు రావలసిందే. ఎన్నడైనా ఒకనాడు దానిమీద ప్రభుత్వ అభిప్రాయం చెప్పవలసిందే. అధ్యక్షా, ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా కష్టమ్సువారు ఏదోవజ్రాలు వైడూర్యాలు ఏవేవో సూటు కేసులు వచ్చినాయి అన్నారు. మేము ఎన్నడూ దాని జోలికి పోలేదు. దానిమీద డిమాండు చేయలేదు.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో కామెంట్సు, వారి సలహా నేను కోరాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు :- ఉమా వెంకటరామ రెడ్డిగారు ఎన్. టి. ఆర్ రికార్డ్ కూడ తెచ్చినారు అన్నారు . దాంట్లో కూడ మేము ఏమీ అడగలేదు. ఇప్పుడు నాచారంలో ఒకటి సబ్జెక్టు మేటర్. ఒక దాంట్లో దొంగతనం అయింది అది రికవరు కూడా అయిందని పేపరులో వచ్చింది. హోటలులో జరిగింది అని వచ్చింది. నాచారంలో అయింది అన్నారు అక్కడ దానికి సంబంధించిన వ్యక్తులను పట్టుకుని కేసులు పెట్టారా? ఏమైనా అక్కడ రికవరీ అయిందా పోనీ అదైనా జరిగితే మేము హర్షిస్తాము. వెంటనే ఇన్‌షియెట్ చేసి ఉంటే బాగుండేది. అది హోటల్‌లో జరిగిన తెప్ప అని వార్తలు. చీఫ్ మినిష్టరుగారు సి.బి.సి.ఐ.డి అర్డరు వేసినారు. ఒకే అఫెన్సుకి మరి రెండు కేసులుండవు. కేసు పెట్టినట్లయితే ఆ ఎఫ్ ఐ. ఆర్‌ల నంబరు చెప్పమనండి. లేకపోతే నాచారంలో దొంగతనం జరిగిందని ఎన్.టి. రామారావుగారికి ప్రమేయం ఉందని ప్రజలలో అభిప్రాయం కలిగింది. మరి వారు గతంలో 7 సంత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేషనల్ ఫ్రంటు ఛైర్మన్ వారికి భారత దేశంలో ఒక బాధ్యత ఉంది. నాచారంలో జరిగిందని ఎఫ్. ఐ.ఆర్. ఉండి ఉంటే దాని నంబరుని చెప్పమనండి. ఎఫ్. ఐ. ఆర్. లేకపోతే డిష్కసనే లేదు. మీరు ఖండించండి. ప్రతిపక్ష నాయకుడి మీద ఆరోపణ వచ్చినప్పుడు అందులో ఆయన గౌరవం ఇమిడి ఉంది. ప్రభుత్వము పెర్సనల్ ఎండిక్విటీస్‌తో తమ అధికారం దుర్వినియోగం చేసినట్లు అవుందుని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఇది చట్ట సభ సాధారణంగా ఈ సభలో మనం ప్రజలకు అనుకూలమైనటువంటి చట్టాలను ఏర్పాటు చేయడం లో నిర్మాణం చేయడంలో చర్చించి సక్రమమైనటువంటి నిర్ణయం తీసుకోవలసినటువంటి బాధ్యత ఈ చట్టసభ పైన ఉంది అని అనుకునే వాళ్ళలో నేను ఒకడిని. అయితే ఈ సందర్భంలో మనం అంతా ఒకరిని ఒకరు గౌరవించి గౌరవంగా సంప్రదించి ఈ సభ యొక్క గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత కూడా మితోపాటు మన అందరిపైన ఉందనే విషయాన్ని అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది. కాని దురదృష్టవశాత్తు ఈ సభ ఏ సమయంలో ఫారమ్ అయిందో గాని ఎప్పుడూ కూడా అలాంటి ధోరణి మనం ఎవరూ అవలంభించ లేకపోతున్నందుకు తప్పకుండామనం అంతా

సిగ్గు పడాల్సినటువంటి అవసరం ఏర్పడిందని మనవి చేస్తున్నాను. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం నిజమాఅబద్ధమా అనే విధంగా మనం వాతావరణాన్ని సృష్టించుకోవడం చాలా బాధగా ఉంది. మరి ఏదైనా జిరిగితే పారబాటు జరిగితే అది మామూలు పద్ధతిలో జరగాలి గాని ఈ రోజు ఎన్నో దొంగతనాలు జరుగుతున్నాయి. నేరాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. అవి అన్ని పరిష్కారంకావడం లేదని బాధ పడుతున్నారు. అన్నిటిని మనం సక్రమంగా చూడలేకపోతున్నాము. మరి ఒక్క ఎన్.టి. రామారావుగారిక దగ్గర జరిగిన దాని పైననే తొందరగా చేయడం అది ప్రభుత్వం తప్పు అని నేను చెబుతన్నాను. అదే విధంగా చీఫ్ మినిష్టరుగారు 42 సూట్ కేసులు పట్టుకు వచ్చారు అవి ఏమి చేస్తాము. ఇది అంతా మరి మన గౌరవాన్ని తగ్గించే ప్రయత్నాలు కాదా? అందరు కలిసి అందరి గౌరవాన్ని తగ్గించుకుని ఈ సభ పనికి మాలినది అని ప్రజలలో ఒక అభిప్రాయాన్ని సృష్టించుకొంటున్నాము. అంతేగాని మనం సభా కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించి ప్రజా ప్రతినిధులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం సక్రమంగా పరిపాలిస్తున్నది ఈ సభ సక్రమంగా పని చేస్తున్నదని అనే అభిప్రాయం మనం సృష్టిం లేక పోయినందుకు నేను బాధ పడుతున్నాను.

ఈ సభ సక్రమంగా పని చేస్తుందనేటటువంటి అభిప్రాయాన్ని మాత్రం మనం సృష్టింకోలేక పోతున్నామని నేను చాలాబాధ పడుతున్నానని మనవి చేస్తున్నాను. అందుకని ఈ సభ యొక్క కర్తవ్యం ఏమిటో దానిని తెలుసుకొని దానిని సక్రమంగా నిర్వహించే ప్రయత్నం మేము చేయాలి. దానికి అనుగుణంగా తమరు కూడా వ్యవహరించాలని నేను కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు ఎంత సేపటికి థియరెటికల్‌గా ఇన్‌డైరక్ట్‌గా చెప్పారు కాని ప్రాక్టికల్ సొల్యూషన్ చెప్పలేదు.

شری محمد امان اللہ خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب۔ یہ بڑے افسوس کی بات ہے کہ آندھرا پردیش کی ۷ کروڑ عوام میں منتخب کرکے نمائندگی کیلئے بھیجتے ہیں۔ اس سیشن میں ہم صرف اور صرف ایکدوسرے پر کیچڑ اچھالنے کیلئے آئے ہیں۔ صرف ادھر کی ادھر کی باتیں ہورہی ہیں۔ اس سے اسمبلی کا وقار متاثر ہورہا ہے۔ اس سے ایم ایل ایز کی عزت کم ہوتی جارہی ہے۔ اگر منسٹر صاحب صحیح جواب دیں تو اپوزیشن کو اتنا گڑبڑ کرنیکا موقع نہیں ملتا۔ اس لحاظ سے بعض دفعہ نئے منسٹر ہونیکی وجہ سے

جواب صحیح نہیں دے رہے ہیں ۔ وہ من مانی جواب دے رہے ہیں ۔ اگر منسٹر گائے، بھینس اور بیل ایسی بد تمیزی کی باتیں کر رہے ہیں ۔ بہر حال میں یہ کہونگا کہ عوام نے این ٹی راماراؤ صاحب کو ادھر بٹھائی ہے اور آپ کو ادھر بٹھائی ہے ۔ جب ہندوستان میں جنتا پارٹی برسر اقتدار آئی تھی اسوقت اندرا گاندھی پر کئی کیسس لگائی تھی ۔ جنتا پارٹی سارے ہندوستان کو ناشرم کر دیا تھا اسکے بعد پھر اندرا گاندھی برسر اقتدار آگئی ۔ یہاں پر آپ این ٹی راماراؤ، این ٹی راماراؤ، ناچارم ناچارم کہتے رہینگے تو آپ کی حکومت بھی چلی جائیگی ۔ آپ عوام کے لئے اچھا کام کیجئے ۔ این ٹی راماراؤ خراب کام کرنیکی وجہ سے وہ ادھر بیٹھے ہیں ۔ انکا پیچھا کیوں لے رہے ہیں ۔ یہاں پر کتنے بڑے بڑے اور اہم مسائل پڑے ہوئے ہیں ۔ یہاں پر کتنے بڑے لوگوں کی جائیں جارہی ہیں ۔ ایک لاکھ ۷۰ ہزار روپیہ جو سرقہ ہوا اس پر ایک ہریجن سب انسپکٹر کو ہراسمنٹ کیا جارہا ہے ۔ یہاں پر کتنے برننگ مسائل ہیں جیسے ریزرویشن اور پرو ریزرویشن ۔ ایک ہریجن سب انسپکٹر کو اتنی بڑی سزاء دینے کی ضرورت نہیں ہے آپ انصاف کریں اور ایک اچھی حکومت چلائیں ۔ اسکا مطلب یہ نہیں کہ آپ اپنے ہاتھوں سے اپنی حکومت ختم کر رہے ہیں ۔ ہم بھی آپ کے غم میں شریک رہینگے جو بھی کام غلط کرتا ہے وہ خود سزاء پاتا ہے ۔ ناچارم کے مسئلہ کو کوئی مسئلہ بنانیکی ضرورت نہیں ہے ۔ این ٹی راماراؤ کی ذاتیات اور ان کے وقار کو متاثر کرنا اچھی بات نہیں ہے ۔ وہ سابق میں چیف منسٹر کی حیثیت سے عوام کی خدمت کرے ہیں ۔ اور اب اپوزیشن میں بیٹھ کر جمہوری انداز میں عوام کی خدمت کر رہے ہیں ۔ اسمبلی کی روایات کو برقرار رکھنا چاہیئے اور عوام کیلئے اچھے کام کرنا چاہیئے ۔

శ్రీ ఎమ్. ఓంకార్ :- అధ్యక్షా, ఇందులో రెండు సమస్యలు ఇమిడి ఉన్నాయి. మీరు కోరినట్లుగా ఈ శాసనసభను సక్రమంగా నడపడం ఎట్లా అనేది ఒకటి. రెండవది, అసలు ఈ వివాదానికి దారితీసిన సమస్య యెడల వైఖరి ఏమిటి అనేది. ఈ రెండు ఇష్యూలు ఉన్నాయి. నా అభిప్రాయములో వివాదానికి దారితీసిన సమస్య యెడల - మొదటి నుంచి పత్రికలలో వస్తున్నాయంటే చూడకుండా ఉన్నాము. దాని గురించి ఎక్కువగా పట్టించుకోలేదు. కాని సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వేధిస్తున్న తీరు అతను బహిరంగముగా వచ్చి చెప్పిన తరువాత ఎవరికైనా బాధ కలగడమే కాకుండా అసలు ఈ మొత్తం విచారణ తీరును చూస్తే కక్ష సాధింపు ధోరణిలో ఈ పద్ధతి సాగుతోందని స్పష్టముగా అభిప్రాయం కలుగుతోంది. అలాంటి వైఖరి ప్రభుత్వం తీసుకోకూడదు. ఇక శాసనసభకు చెందిన ఇష్యూలో మీరు సభను ఎడ్‌జరన్ చేసి అందరి లీడర్స్‌ను పిలిచి కొంత సర్దుబాటు చేసుకుంటే బాగుంటుంది. ఉద్రిక్తత ఉన్నప్పుడు సర్దుబాటు చేసుకోవాలి. 5, 10 నిముషాలు పోతే పోయింది. మీరు ఆ విధంగా చేస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీమతి ఎన్. రాజకుమారి :- సభను నడపండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రోశయ్య గారు, అందరి అభిప్రాయాలు - సభ్యులు కాకపోయినా - లీడర్స్ చెప్పారు. ఇక్కడ ఆ విషయం మీద వారు ఏదో విండిక్టివ్‌గా జరుగుతోందని వారి గ్రీవెన్స్‌గా ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. దీనికి ఏమైనా రిప్లయి చెప్పగలుగుతారా లేక జీరో అవర్‌లో వచ్చింది కాబట్టి సమాచారం లేకపోతే మరో చర్చకు అవకాశం ఇద్దామంటారా?

శ్రీ కె. రోశయ్య :- ఇందాకే ఇంత దూరం రాకుండానే మాకు విండిక్టివ్ ఏటిట్యూడ్ లేదనే మాట చెపుతూ ఒకటి రెండు మాటలు చెప్పే దానికి ప్రయత్నం చేసాను. కాని వారు వినేదానికి తయారుగా లేనప్పుడు మేము చేయగలిగింది ఏమీ లేదు.

(ఇంటరప్షన్స్)

ఇది మంచి లక్షణం అయిపోయింది. వారు మాట్లాడుతూ ఉంటే మేము మాట్లాడకుండా కూర్చున్నాము. ఒక్క మాట మేము మాట్లాడుతుంటే వినకుండా మెలికలు తిరిగిపోతున్నారు గిరగిరా - ఏమిటండీ ఈ గోల. ఎందుకు అంత బాధ పడుతున్నారు. ఇంత మంది మాట్లాడితే విన్నప్పుడు ఓక్క మాట మాట్లాడితే వినలేరాండి ! అధ్యక్షా, చాలా మంది పెద్దలు మాట్లాడారు. వారందరికి, బహుశా సంపూర్ణమైన సమాచారం తెలుసుకున్న తరువాత వారివారి అభిప్రాయాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. ఎన్.టి.రామారావు గారు పెద్దలు. వారిని ఏదో కక్ష సాధింపు అనే ప్రశ్న లేదు. రెండవది, ఈ కేసును ఇన్‌వెస్టిగేషట్ చేస్తున్న ధోరణిలో ఎవరినైనా అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసిన మాట వారందరూ చెప్పారు. ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ని ఏదో వేధిస్తున్నారని చెప్పారు. ఆఫ్టర్ ఆల్ ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ని వేధించడం ఏమిటండి? ఈ వివరాలకు వెడుతూ పత్రికలలో వస్తున్న వార్తలు అందరూ విన్నారు. నేను కూడా చదువుతున్నాను. గవర్నమెంట్‌కు వస్తున్న సమాచారం కూడా ఉంది. కేసు ఒక చోట జరిగిందని రిపోర్టు ఇచ్చారు. ఇన్‌వెస్టిగేట్ చేయడానికి వెళ్ళినప్పుడు అక్కడ కాదు ఇంకొక చోట వచ్చింది అంటున్నారు. వచ్చిందో రాలేదో నాకు తెలియదు. డబ్బు ఇంకా ఎంతో అంటున్నారు.

పీటిని అన్నిటినీ కూడా మనం చూస్తే దీనిపైన వారు ఒక ఫార్మల్ నోటీసు ఇస్తే తప్పనిసరిగా The Government will make a complete statement with all the details. రెండవది. మిత్రులు కోదండరెడ్డి గారు ఒక నోటీసు ఇచ్చారట. నా నోటీసు ఏమయిందని వారు అడుగుతున్నారు. ఏమైనా ఎవరినో సాధించాలని కాని నింద వేయాలని కాని, ఇరికించాలన్న ప్రశ్నే లేదు. కేసు ఇన్‌వెస్టిగేషన్ జరుగుతూ ఉన్నప్పుడు వివరాలు బయటకు వచ్చిన తరువాత వాటిని అన్నిటిని దాచవలసిన అవసరం లేదు. సభ ముందు ఉంచుతాము. ఎవరిని నామోషీపరిచే దానికి వీలు లేదు. ఎవరినీ వొత్తిడి చేయము. కేసు మేము పట్టించుకొని ఉండకపోతే కంప్లెయింట్ ఇచ్చిన తరువాత మీరందరూ కూడా అని ఉండేవారు - దొంగతనం జరిగింది కేసు ఇస్తే మీరు పట్టించుకోలేదని. కేసు పట్టించుకుంటే మీరు గట్టిగా పట్టించుకుంటున్నారు ఇది మంచి పద్ధతి కాదని అంటున్నారు. సి.బి.ఐ. సి.బి.డి.కి అప్పగిస్తే ఎందుకు అప్పగించారు అంటున్నారు. అప్పగించకపోతే ఎందుకు అప్పగించలేదంటారు. దయచేసి, నేను మనవి చేసేది ఏమిటంటే గవర్నమెంట్ వరకు మాకు ఎవరినో సాధించాలని, ఎవరినో బద్‌నామ్ చేయాలని కాని - అధ్యక్షా, రామారావు గారి ఇంటిలో డబ్బు పోయిందని అంటే కేసు విచారణ చేస్తూ ఉంటే వారిని బద్‌నామ్ చేయడం ఏమిటండి ఇందులో ...

శ్రీ కె. విద్యాధరరావు :- రామారావు గారి ఇంటిలో పోయిందని ఎవరు చెప్పారు?

శ్రీ కె. రోశయ్య :- ఇందాకటి నుంచి జీరో అవర్ పేరుతో ఎంత సేపో మాట్లాడారు. ఎవరైనా ఒక్కరం లేచామా? వారు లేచి మాట్లాడుతున్నంత సేపు కూడా వారు మాట్లాడేది చెవులు రిక్కించుకొని వింటూ కూర్చున్నాము. మేము చెప్పేది కూడా విన్న తరువాత ఏదైనా ఉంటే చెప్పమనండి.

1-20 మ॥

శ్రీ కె. విద్యాధరరావు :- మేము చిత్రించి చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య :- ఇది ఏమి పద్ధతో అర్థం కాలేదు, ఎవరు దోషులు. దీనిలో దొంగతనం చేసినవారు ఎవరు. (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడును ఉద్దేశించి) చేతులు ఊపవద్దని శ్రీ రామారావు గారు మాకు చెప్పారు. నువ్వు చేతులు ఊపితే బాగుండదు. ఎందుకు ఊరికే చేయి ఊపుతావు? కేసు ఇన్వెస్టిగేషన్‌లో వుంది. డిటెయిల్‌గా తమరు ఒక ఫార్ములా ఎలా చేయండి. మరొక రోజు ఎప్రాప్రియేట్ టైంలో దాని మీద ఇన్‌ఫర్మేషన్ తీసుకువచ్చి - వి విల్ మేక్ ఎ స్టేట్‌మెంట్.

శ్రీ యం. కోదండరెడ్డి :- నేను నోటీసు ఇచ్చాను. నాకు ఎప్పుడు అవకాశం ఇస్తారు? నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ నోటీసు చర్చకు వచ్చినప్పుడు అవకాశం ఇస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :- మంత్రిగారు అన్నారు మేము మెలికలు తిరిగిపోతున్నామని. ఆ మెలికలు తిరిగి సమాధానం చెప్పే ఇంతకాడికి తీసుకు వచ్చారు. ఎన్.టి. రామారావుగారి ఇంటిలో చోరీ జరిగిందని రిపోర్ట్ ఇస్తే, దానిపై ఎంక్వయిరీ చేస్తుంటే ఎందుకు ఈ బాధ అన్నారు. ఎన్.టి. రామారావు గారి ఇంటిలో చోరీ జరిగినట్లు రిపోర్ట్ ఇచ్చినట్లు ఏమైనా వుంటే చెప్పమనండి. ఒక బాధ్యత గల మంత్రిగారు ఈ విధంగా చెప్పడం సమంజసం కాదు.

శ్రీ కె. రోశయ్య :- అందువల్లే నేను ముందే చెప్పాను. మీరు నోటీసు ఇవ్వండి. మేము వివరాలు తెలుసుకొని ఇస్తామని. రామారావు గారిని ఉద్దేశించి కాదు. రామారావు గారి కుటుంబం వారికి సంబంధించి గాని, బంధువులకు సంబంధించి గాని ఎక్కడ ఏమి జరిగినా ఫ్యాక్ట్స్ తెలుసుకుని మీ ముందు పెడతామన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- ఫ్యాక్ట్స్ ట్విస్ట్ చేసి చెప్పడం మంచిది కాదు. దయచేసి మంత్రిగారు ఆ మాట ఉపసంహరించుకోవాలి. లేకపోతే రిపోర్ట్ ఇస్తే ఫలానా తారీఖున ఫలానా వ్యక్తి రామారావు గారి ఇంటిలో చోరీ జరిగిందని రిపోర్ట్ ఇస్తే చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య :- ఉపసంహరించుకొవలసిన మాట నేను అనలేదు. వారి తాలూకు అని కూడా చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు :- ఒక ఎస్.ఐ.ని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ ఎస్.ఐ. మెరిటోరియస్ రికార్డ్ గల వ్యక్తి.

ఆ. అని అధికారపక్ష సభ్యుల నుంచి కేకలు.

Sri K. Vidyadhara Rao :- The basic point is that the Hon'ble Minister for Finance has gone on record to say that రామారావు గారి ఇంటిలో చోరీ జరిగిందని రిపోర్ట్ ఇస్తే, ఇన్వెస్టిగేషన్ చేస్తే అభ్యంతరం ఏమిటని అన్నారు వారి దగ్గర కంప్లెయింట్ వుంటే చెప్పమనండి. ఇటీజ్ వి ఫాల్స్ ఎలిగేషన్. He is a responsible Minister.

శ్రీ కె. రోశయ్య :- దయచేసి వారు ట్విస్ట్‌చేసి ఒక కలర్ ఇచ్చే ప్రయత్నం చేయకూడదు. నేను స్పష్టంగా చెప్పాను.

(శ్రీ కె. విద్యాధరరావు తదితర తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు :- రికార్డు చూడండి. ఇప్పుడు ఇది ఇంపార్టెంట్ ఇష్యూ ఈ ప్రభుత్వం మనసులో వున్న అసలు ఆలోచనను రోశయ్య గారు అనుకోకుండా బయటపెట్టారు రామారావు గారి ఇంట్లో చోరీ జరిగిందని రోశయ్య గారు చెప్పారు. It is a very important issue now.

(Interruptions)

Mr. Deputy Speaker :- I request all of you to resume your seats. ఎంతసేపూ ఆరోపణలు. ప్రత్యారోపణలు చేసుకొని ప్రయోజనం లేదు. ఇది అందరి ముందూ వుంది. క్లియర్‌గా తెలిసిపోయింది. ఇప్పుడు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు మీరు రెయిజ్ చేసిన పాయింట్‌లో - I also see that there is some scope అసలు కంప్లెనెంటే ఇన్వెస్టిగేషన్ వద్దు అంటే ఇంత దూరం పోవడం ఆలోచించవలసిన విషయంగాని కనపడుతున్నది. అందువల్ల జీరో అవర్‌లో రెడీగా వారిని చెప్పమంటె డిటెయిల్స్ చెప్పడం సాధ్యం కాదు. కరెక్ట్ ఫ్యాక్ట్స్ రావు కూడాను. దయచేసి మీరు నోటీసు ఇవ్వండి. నేను తప్పక అడ్మిట్ చేస్తాను. చర్చకు

అవకాశం ఇస్తాను. రామారావు గారి పర్సనాలిటీని బద్‌నాం చేసే అటెంప్ట్ ఎవరు చేసినా సహించము. నోటీసు ఇవ్వండి. ఛార్జ్‌షీట్ అయిన తరువాత చర్చించడం సందేహమే కాని ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లో వుంటే చర్చకు అర్థం కాదు, చర్చిద్దాము.

శ్రీ కె. విద్యాధరరావు :- తమరు రికార్డ్ వెరిఫై చేయండి. రోశయ్య గారు రామారావు గారి ఇంట్లో చోరీ జరిగిందని రిపోర్ట్ చేశారని చెప్పారు. I want that the records should be verified. అలాంటి రిపోర్ట్ వుంటే సభ ముందు చెప్పమనండి. వారి ఇష్టం వచ్చినట్టు ఇన్వెస్టిగేషన్ చేసుకోమనండి. కాని రిపోర్ట్ లేకుండానే ఉందని చెప్పడం మంచి పద్ధతి కాదు. రామారావు గారి ఇంట్లో చోరీ జరిగినట్టు రిపోర్ట్ అయింది అంటే ఆ క్రైమ్ నెంబర్‌తో సహా బయటపెట్టమనండి. లేదా వారు చెప్పింది ఇమిడియట్‌గా ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రోశయ్య గారూ, రామారావు గారి వైపు నుంచి రిపోర్ట్ ఏమీ లేదు కదా?

శ్రీ కె. రోశయ్య :- మీరు రికార్డ్ చూస్తే నేను ప్రత్యేకంగా రామారావు గారి ఇంటిలో అన్నటువంటి మాట కానేకాదు.

శ్రీ కె. విద్యాధరరావు :- మీరు ఎడ్జోర్న్ చేసి చూడండి.

శ్రీ కె. రోశయ్య :- విద్యాధరరావు గారు ఇప్పటికే చాలా ఆవేదన పడుతున్నారు. గొంతు కూడా చెడిపోతున్నది. ఒక నిమిషం నేను చెప్పేది వినండి. నేను ఇందాకా చెప్పింది కూడా ఆ ఉద్దేశంతో కానేకాదు. నా కొడుకులు వున్నారు. నా కొడుకు కంప్లెయింట్ చేస్తే రోశయ్య గారి అబ్బాయి. రోశయ్య గారి ఇంట్లో అంటే - అది నేరం, అది పొరపాటు అంటే - వారికి బంధుత్వమే లేదు అంటే నాకు అభ్యంతరం లేదు. ఆ మాట నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. రికార్డ్‌లోంచి తీసివేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయము)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రోశయ్య గారు ఆ మాటకు విత్‌డ్రా చేసుకొన్నారు. వదలివేయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- బంధుత్వం లేదు అంటున్నారు. ప్రావొకేట్ చేసే మాట మాట్లాడకండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- (తెలుగుదేశం సభ్యులను ఉద్దేశించి) : మీరు ప్రాపర్ నోటీసు ఇవ్వండి. I will certainly admit and give an opportunity to discuss and the Government will make a statement.

శ్రీ కె. విద్యాధరరావు :- 17వ తారీఖున అన్నారు. It is a part of the investigation. దయచేసి తమరు గమనించండి. ఒక హరిజన ఎస్.ఐ.తో పాటు ఇంకో ఇన్‌స్పెక్టర్‌ను అంటే ఎవరైతే ప్రాథమిక విచారణ చేశారో వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈనాడు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అనేది గత ప్రభుత్వ హయాములో సస్పెండ్ అయిన వ్యక్తికి అప్పజెప్పారు. అతను

కక్ష సాధింపుతో ఆ హరిజన ఎస్.ఐ.ని వేధిస్తున్నారు. ఇది మేము చెప్పింది కాదు. ఆ ఎస్.ఐ. ఇచ్చిన స్టేట్‌మెంట్ అది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఆ ఇద్దరు ఆఫీసర్లను రీఇన్‌స్టేట్ చేయమనండి. వారి ఇష్టం వచ్చినట్టు దర్యాప్తు చేసుకొమ్మనండి. మాకు అభ్యంతరం లేదు.

Mr. Deputy Speaker :- After discussion, everything will be set right. దానికోసం డిస్కషన్ చేస్తాము కదా.

శ్రీ కె. బాపిరాజు :- దయచేసి రెగ్యులర్ బిజినెస్‌కి వెళ్లండి.

Sri K. Vidyadhara Rao :- This is the case of harassment of the Opposition Leader. అలాంటప్పుడు ఈనాడు ఏ శాసనసభ్యుడికి రక్షణ వుంటుందని అడుగుతున్నాను. ఈనాడు ప్రతిపక్ష నాయకుడి పైనే ఈ విధమైన వేధింపు జరుగుతుంటే ప్రభుత్వం హామీ ఇవ్వలేదా? వేధింపు జరగదు, ఆఫీసర్స్‌ను రీఇన్‌స్టేట్ చేయడం జరుగుతుంది. సాధారణ స్థితిలో పోలీసు వారే ఇన్వెస్టిగేట్ చేస్తారని హామీ ఇవ్వలేరా? మీ ఇష్టానుసారం చేస్తూపోతే ఎట్లా? ఆయన ప్రతిపక్ష నాయకుడు కాబట్టి, ఒక పార్టీ వుంది కాబట్టి ఈ విధంగా జరిగితే ఇక సామాన్య శాసన సభ్యుడి సంగతి ఎట్లా?

Sri K. Bapi Raju :- Kindly proceed and take up the next subject.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి :- హోప్‌లెస్ అన్నది రికార్డ్‌లోకి పోయింది.

(ఇంటరప్షన్)

1.30 మ॥ మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అడుగు అడుగున్నా ఇట్లా గలాటా చేస్తే ఎట్లా అండి? ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- సమరసింహారెడ్డి మీద ఎన్నో కేసులు విత్‌డ్రా చేశారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రఘుమారెడ్డి గారు ఏదో ఒక సాల్యూషన్ చెప్పండి?...

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, తమరు డిస్కషన్‌కు పర్మిషన్ ఇచ్చారన్నారు. మాకు అభ్యంతరం లేదు. కాని, అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయబడిన ఎస్ఐ.....

(ఇంటరప్షన్)

అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయబడిన ఎస్ఐ, సిఐ లేని సందర్భంలో అక్కడ రికార్డు టేంపర్ చేసే అవకాశం ఉంది ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వం సస్పెండు చేసిన అధికారిచే యీ కేసును దర్యాప్తు జరిపిస్తున్నది. వెంటనే ఆ ఎస్ఐని, సిఐని యీ కేసులో ఉంచి దర్యాప్తు చేస్తే రికార్డు టేంపర్ కాదు. రికార్డు టేంపర్ అయ్యే అవకాశం ఉన్నది. కాబట్టి దయచేసి వారిని అక్కడ వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంత మేరకు సమస్య హైలైట్ అయిన తరువాత ఇంకేదో రికార్డు టేంపర్ అవుతుందని కాదు. డిస్కషన్ అయిన తరువాత ఏది న్యాయమో, ఏది సబబో చేస్తాము. ఇప్పటిదాకా దయచేసి యీ సమస్యను ఇరతటితో క్లోజ్ చేయండి?

సభ తిరిగి సా॥ 4-00 కలుసుకోవడానికి గాను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1-35 p.m. to meet again at 4-00 p.m.)

(సభ తిరిగి సాయంత్రం 4-00 గం॥లకు సమావేశమయినది.)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఈనాడు బి.ఎ.సి.లో లేనప్పటికీ కూడా మీ హ్యా సభను అడ్జర్న్ చేసి, 4 గంటలకు సమావేశపరిచారు. ఉదయం ఒక ముఖ్యమైన విషయం రెయిజ్ చేశాము. ప్రతిపక్ష నాయకుల పట్ల ప్రభుత్వ వైఖరి, ధోరణి గురించి చెప్పాము. దయచేసి మరొకసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సీనియర్ మంత్రులున్నారు జాయింట్ రెస్పాన్సిబిలిటీ అంటున్నారు. అధ్యక్షా, మాకొక హామీ కావాలి. ప్రభుత్వం హామీ ఇవ్వాలి కారణం ఏమంటే, ఎవరయితే సి.బి.సి.ఐ.డి - ఐ.జిగా ఉన్నారో, ఆ జి.ఎస్. ప్రభాకరరావు గత రెండు మాసాల వరకూ సస్పెన్షన్‌లో ఉన్నారు. అతని మీద లంచగొండి ఆరోపణలు ఉన్నాయి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉన్న వారిని .. ..

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- ఏమిటండీ ఇది? ఏం మాట్లాడుతున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దివాకర్ రెడ్డి గారూ దయచేసి కూర్చోండి మీరు చెప్పేది విననివ్వండి.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ॥ సభ్యులు లేచి నిలబడ్డారు.)

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, గత రెండు మాసాల క్రితం వరకూ సస్పెన్షన్‌లో. లంచగొండి ఆరోపణల మీద గల వ్యక్తికి ప్రమోషన్ ఇచ్చి, సి.బి.సి.ఐ డి ఐ జిగా నియమించారు

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- డబ్బులు చూసుకుని ఇచ్చారు....

శ్రీ పి. పురుషోత్తమ రావు (సిర్‌పూర్) :- అధ్యక్షా,.....

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- డబ్బులు చూసుకుని ఇచ్చారు. సస్పెన్షన్‌లో గల వ్యక్తికి .....

శ్రీ కె. చంద్రశేఖర రావు :- చీఫ్ సెక్రటరీ గారు కూడా ఒప్పుకున్నారు. వి.పి. రామారావుగారు కూడా .....

శ్రీ కె. విద్యాధర రావు :- అతని మీద కరప్టెడ్ అని ఆరోపణలు ఉన్నాయని చీఫ్ సెక్రటరీ కూడా ధృవీకరించారని తెలుస్తోంది. అయినప్పటికీ ఈనాడు ఒక విండిక్టివ్ యాటిట్యూడ్‌తో ప్రతిపక్ష నాయకుల మీద బురద జల్లాలని చూస్తున్నారు. విండిక్టివ్ యాటిట్యూడ్‌తో, హెరాస్ చేయాలనే ఉద్దేశంతో పోలీసు అధికారుల మీద ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఆ ఇద్దరు ఆఫీసర్స్‌ని రీటైన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అదే విషయాన్ని ఈయన ఉదయం నుంచీ అయిదవ సారి చెబుతున్నారు. స్లోగన్‌గా చెబితే ఎట్లాగండీ? వారిని కూడా మాట్లాడనివ్వండి.

శ్రీ కె. విద్యాధర రావు :- మా డిమాండ్ ఆ ఇద్దరు అధికారులని అదే పోలీసు స్టేషనులో రీటైన్ చెయ్యాలి. ఆ వ్యవస్థని అపకుండా, ఎంక్వయిరీ చేయించండి. ప్రజలలో అనుమానాలు లేకుండా చేయండి. అట్లా కాకుండా హెరాస్‌మెంట్ చేస్తుంటే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళనకు దారి తీసే విధంగా నిర్లక్ష్యం చెయ్యకండి. ఈనాడు ప్రతిపక్ష నాయకుల మీద జరిగే ....

(ఇంటరప్షన్స్)

ప్రతిపక్ష నాయకులని హెరాస్ చేస్తే, రాష్ట్ర వ్యాపితంగా ఆందోళనకు దారి తీసే పరిస్థితి వస్తుంది. అరాచకానికి దారి తీస్తుంది. ఇది ఈ ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదు. ప్రతిపక్ష నాయకుల మీద హెరాస్‌మెంట్ జరుగుతుంది. నిజాయితీ గల ఒక హరిజన ఇన్స్‌పెక్టరును ఈరకంగా చేస్తే, ఇదెక్కడికి దారితీస్తుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంక వదలిపెడతారా?

శ్రీ కె. విద్యాధర రావు :- మంత్రిగారు హామీ ఇవ్వాలి. ఆ ఇద్దరినీ అదే పోలీస్ స్టేషనులో రీటైన్ చేయాలి. హెరాస్‌మెంట్ మానుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంక వదలిపెట్టండి. విద్యాధరరావు గారూ ఇక మానుకోండి. స్లోగన్‌గా మీరు రిపీట్ చెయ్యదలచుకున్నారా? ఎన్ని సార్లు రిపీట్ చేస్తారు. ఇప్పటికి ఎన్ని సార్లు రిపీట్ చేశారు? మంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మనకు కొన్ని నిబంధనలున్నాయి. ఎవరయినా, ఏదయినా ఒక ఆఫీసరును గురించి ఆరోపణ చెయ్యాలంటే, ఎవరి పైన అయినా ఆరోపణలు క్రొత్తవి కానీ, పాతవి కానీ చెయ్యాలనుకుంటే, ఏదో ఒక రూల్ క్రింద చేయాలి. అదేం లేకుండా, అబ్‌రప్ట్‌గా లేచి, వారిని వారు డిఫెండ్ చేసుకోలేని స్థితిలో ఉండే అధికారులపై ఆరోపణలు చేయడమే కాకుండా, ప్రభుత్వానికి కూడా అందుకు సమాధానం ఇచ్చుకునేందుకు అవకాశం లేకుండా మాట్లాడడం ఎంత వరకూ సబబుగా ఉంటుందో అనేది దయచేసి వారు ఆలోచించాలని, మీరు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. స్పెసిఫిక్‌గా నోటీసు ఇచ్చి, ఈ సెక్షన్ క్రింద ఈ నోటీసు

ఇస్తున్నాను. ఈ అంశాన్ని ప్రస్తావిస్తాను అంటే సరే. అట్లా లేకుండా చేస్తున్నారు. ఇదొకటి. వారు చేసే వైల్డ్ ఎలిగేషన్స్ ఎంత దారుణంగా ఉంటున్నాయంటే, కక్ష సాధింపు చర్యలు ఈ ప్రభుత్వం చేస్తున్నదని అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను ఒక విషయాన్ని రిపీట్ చేస్తాను. బహుశా వారు చరిత్రను చాలా త్వరగా మర్చిపోయినా, ప్రజలకు జ్ఞాపకశక్తి అంత తక్కువగా ఉంటుందని అనుకుంటే పొరపాటు. వారు రూలింగ్ పార్టీలో ఉన్నప్పుడు, ఒక ప్రతిపక్ష శాసన సభ్యుడిని, గాంధేయ పద్ధతిలో సత్యాగ్రహం చేస్తున్న వ్యక్తిని దారుణంగా హత్య చేసిన పాపానికి ఒడిగట్టిన ప్రభుత్వమా మమ్మలిని అనేది? వారా మమ్మల్ని అనడం?

(ఇంటరప్షన్స్)

ఆంధ్రప్రదేశ్‌కే కాదు. భారతదేశం మొత్తానికి తెలుసు. హత్యా రాజకీయాలను ఈ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎవరు ప్రవేశపెట్టిందీ, ఎవరు తీర్చిదిద్దిందీ ఎవరూ మరచిపోలేరు. 'పెళ్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతూ లోకం చూడడం లేదు' అనుకునే విధంగా ఉంటుంది. మేము ఆ ధోరణిలో లేము అని పదేపదే చెబుతున్నాను. వారేం చేసినా అందుకు మేము తయారుగా లేము అని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రెడీ మీ పార్టీకి ఇచ్చాను. ఇకలేదు. విద్యాధరరావుగారు తీసుకున్నారు. దానికి రోశయ్యగారు చెప్పేది చెప్పారు. ఇంకా అవకాశాలు లేవు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన చాలా మంది గౌ॥ సభ్యులు లేచి నిలబడ్డారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. వో క్వశ్చన్ ఆఫ్ మైక్. కేవలం మీ యాస్పర్షన్స్ వినడమేనా? చెప్పేది ఆచరించకపోయినా కనీసం వినే శక్తి కూడా లేదా? వినను కూడా వినరా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- ఆయన ఆరోపణలు చేశారు. దానికి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరేమీ తక్కువ పెట్టలేదు. వదిలేయండి. ఇద్దరూ సమానంగానే పెట్టుకున్నారు. వదిలేయండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా, ఆయన ఛార్జిస్‌కు రిప్లయ్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో. పాయింట్ లేదు. ఆర్డర్ లేదు.

శ్రీ కె. రోశయ్య :- బిజినెస్ చాలా ఉంది. ముందుకు పోదాము. బి.ఎ.సి.లో మాట్లాడుకున్న విధంగా బిజినెస్ కండక్ట్ చేయండి.

(ఇంటరప్షన్స్)

సా॥ 4-10 మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్రజలు మిమ్మలిని సహించరు.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ గౌ॥ సభ్యులు లేచి తమ స్థానాలలో నిలబడ్డారు)

(తెలుగుదేశం పార్టీ గౌ॥ సభ్యులు శ్రీ బి. జనార్ధన్ తమ స్థానం నుండి ముందుకు వచ్చి వెల్ వద్దకు దూసుకు వచ్చే ప్రయత్నం చేశారు.)

Mr. Deputy Speaker :- Mr. Janardhan, I will have to name you and some of them who have been misbehaving. Please don't drive me to that extent. From the morning I am tolerating and you have been disturbing the House from the proceedings. You have been testing my toleration. విద్యాధరరావు గారు మాట్లాడారు. దానికి రోశయ్యగారు చెప్పారు. ఇంక వేరే మాట్లాడవలసిన విషయాలు లేవు. కూర్చోండి.

శ్రీ ఎం. రమమూర్తి - రోశయ్యగారు మా మీద ఛార్జెస్ చేశారు రిప్లయ్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

Mr. Deputy Speaker :- That question does not arise. That matter has been closed once for all. రమమూర్తి గారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం. రమమూర్తి :- రోశయ్యగారు అన్నవి దయచేసి తొలగించండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్‌లో మీరు రైజ్ చేశారు. రామారావు గారిని హెరాస్ చేస్తున్నారని అన్నారు. జీరో అవర్‌లో రెండు నిముషాల కంటే మాట్లాడడానికి లేదు. గంటల తరబడి తీసుకున్నారు. జీరో అవర్‌లో అడిగిన వాటికి గవర్నమెంట్ సడన్‌గా రిప్లయ్ ఇచ్చేందుకు అవకాశం ఉండదు. ఇవ్వవలసిన అవసరం కూడా లేదు. వీలయినంత వరకూ ఇచ్చారు. ఇతర మిత్రపక్షాల సలహా కూడా పాటించి, మరొకసారి కూడా చర్చించడానికి అవకాశం ఇస్తానని చెప్పాను. అప్పటికీ మీరు తృప్తి పడకుండా ఉంటే ఏం చేయాలి? ఆ విషయం క్లోజ్ చేయబడింది. వన్స్ ఫర్ ఆల్ క్లోజ్ చేయడమైంది. ఆ మేటర్‌తోనే ఉదయం సమయం వృధా అయింది. ఆ గలాటాతోనే వేస్ట్ అయింది అందుకే ఈవినింగ్ సెషన్ పెట్టవలసి వచ్చింది. ఇది శాసనసభ. దీని మెయిన్ పర్పస్ శాసనాలు చెయ్యడం ఆ మెయిన్ పర్పస్‌ను వదలి పెట్టి హరికథలు చెబుతూ, గలాటా చేస్తూ, అలజడి చేస్తూ, సమయం వృధా చేస్తే, ప్రజలు సహించరు. శాసనసభలో చర్చించవలసినవి ఉన్నాయి. అందుకు కొంత అవకాశం ఇవ్వండి. కనీసం నాలుగవ వంతు సమయం అన్నా శాసనాలకు ఇవ్వకుండా గలాటాతో సమయం వృధా చేస్తూ, పంతాలకు, పట్టుదలలకు పోవడంతో ఉదయం సమయం వృధా అయింది. సాయంత్రం అన్నా చర్చించడానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- నాకు మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇవ్వడానికి వీలు లేదు. విద్యాధరరావుగారికి ఇచ్చాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- ఏ రూల్ ప్రకారం వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారికి అవకాశం ఇచ్చాను. ఆయన మంత్రిగారికి అప్పీల్ చేశారు. మంత్రిగారు రెస్పాండ్ అయినారు. There ended that matter. We cannot revoke that matter once again.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- మంత్రిగారు రెచ్చగొట్టారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ లీడర్‌కు అవకాశం ఇచ్చాను. ఎంత మందికి ఇస్తాము?

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- మాకు మైక్ కావాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి మైకు ఇవ్వలేను. సభను ఈ రకంగా జరగకుండా ఆటంకపరుస్తున్నారు. ఏ రూల్ ప్రకారం ఆయనకి మైకు ఇవ్వాలి? ప్రొసీజర్ ఏమిటి? రూల్ ఏమిటి? విద్యాధరరావు గారికి ఇచ్చాను. మంత్రిగారు సమాధానం చెప్పాలంటే, రోశయ్యగారు చెప్పారు. తృప్తిపడకపోతే, నేను ఏమీ చెయ్యలేను. సమాధానం మీకు రుచించకపోతే నేను ఏం చెయ్యను?

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- ఏ రూల్ ప్రకారం ప్రభాకరరావుకి ఇచ్చారు? చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, ...

Mr. Deputy Speaker :- (Indicating to the Leaders of Opposition Parties) Please bring the House into order.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- రోశయ్యగారు ప్రతిపక్షంలో కౌన్సిల్‌లో ఉండగా ఏ విధంగా ఆరోపణలు చేశారో, వారి భాష వింటే తెలిసిపోతుంది. అధ్యక్షా మాకు మైకు ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. సభ నడపనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాధరరావుగారూ దయచేసి కూర్చోండి. సభను నడవనివ్వండి. మార్నింగ్ వ్యర్థం చేశారు. ఈవినింగ్ అయినా చేద్దామని అనుకుంటే ఇట్లా వ్యర్థం చేస్తే ఏం చేయాలి? శాసనసభ నడపడానికి ఎంత ఖర్చు అవుతుంది?

శ్రీ కె. విద్యాధరరావు :- ఇటువంటి కరప్టెడ్ ఆఫీసర్‌ని తెచ్చి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాధరరావుగారికి మైక్ ఇవ్వలేదు. వారు మాట్లాడేది రికార్డులోకి పోదు.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ గౌ॥ సభ్యుల నుండి 'షేం - షేం' అనే కేకలు)

4.20 సా॥ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి :- మీరు మైక్ ఇవ్వరు. రికార్డులోకి పోదని అంటారు. మీరు హెల్పులెస్‌గా మాట్లాడుతున్నారు. హెల్ప్‌లెస్ గవర్నమెంట్. గౌరవనీయ మంత్రిగారు మొదలు చెప్పాలి. దమ్ములు వుంటే.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వేణుగోపాలాచారి గారు మీరు రొమ్ము బలం చూపవలసివస్తే ఇక్కడ కాదు. వేరే చోట. ఈ సభలో మర్యాదగా పద్ధతిగా రూల్ ప్రకారంగా నడవడం నేర్చుకోవాలి. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

25 మంది ఒకేసారి లేచి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఎలా? మిస్టర్ వేణుగోపాలాచారి ఒక్కొక్కరు You are trying to.....

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాధరరావు గారు ఇంక వేరే హారికథలకు మనం సమయం వ్యర్థం చేయలేము. మార్నింగ్ సమస్య అంతటితో క్లోజ్ అయిపోయింది. మళ్లీ మీరు అడిగితే నేను కొంత అవకాశం ఇస్తే వ్యర్థం అయిందే తప్ప ప్రయోజనం లేకపోయింది. ఆ సబ్జెక్ట్ మీద మీరు నోటీస్ ఇస్తే వేరే చర్చిస్తాము. There must be some end. There is no point in your statement. There is only disorder. You are creating disorder without any point. మార్నింగ్ టైమ్ వ్యర్థం అయింది. మళ్లీ ఈ పూట కూడా ఎందుకు వ్యర్థం చేస్తారు. కనీసం ఈ పూట బిజినెస్ కానివ్వండి. దాని పైన వేరే నోటీస్ యివ్వండి. వేరే ఇంకో రోజు చర్చిద్దాము.

(అంతరాయం)

విద్యాధరరావు గారూ నా మాట వినండి. మీరు నోటీస్ యివ్వండి. ఇంకోరోజు చర్చిద్దాము. నోటీసు లేకుండా అవతల గవర్నమెంట్ ప్రిపేర్ కాకుండా ఏదో కేకలు వేస్తే ప్రయోజనం ఏమిటి? మీరు రూల్స్ ప్రకారం నోటీస్ యివ్వండి. గవర్నమెంట్ ప్రిపేర్ అవుతుంది అప్పుడు చర్చించుకుంటే ప్రయోజనం ఉంటుంది.

(అంతరాయం)

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి .- ప్రిపేర్ చేసిన డాక్యుమెంట్స్ మా దగ్గర వున్నాయి (డాక్యుమెంట్స్‌ను సీటు దగ్గర నుండే పైకి ఎత్తి చూపడం జరిగింది).

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అండీ. మొదలే చెప్పారు. దానికి ఏమో రోశయ్యగారు రిప్లయ్ ఇచ్చారు. అయిపోయింది.

శ్రీ కె. విద్యాధరరావు :- మీరు నాలుగు గంటలకు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేయలేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు ఉదయం సమయమంతా వ్యర్థం చేసినందున కొంత బిజినెస్ అయినా నడుపుకుందామనే ఉద్దేశ్యంతో సాయంత్రం పూట సెషన్ కంటిన్యూ చేయవలసి వచ్చింది. ఈ పూట కూడ వ్యర్థం గాకుండా దయచేసి మీరు కొంత కోఆపరేట్ చేస్తే కొంత బిజినెస్ అయినా మనం రన్ చేసుకోవచ్చు. దయచేసి కోఆపరేట్ చేయమని ప్రార్థించుచున్నాను.

(అంతరాయం)

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి :- అధ్యక్షా, ఒక్క అవకాశం .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లేదండి. మీకు లేదు, వారికి లేదు. ఇటు విద్యాధరరావుగారు మాట్లాడారు. అటు రోశయ్యగారు మాట్లాడారు. ఇంక ఎవరికి అవకాశం లేదు. దయచేసి.....

శ్రీ కె. విద్యాధరరావు :- ఒక సొల్యూషన్ అధ్యక్షా. ఈ వాళ కేవలం మేము చేతులు ముడుచుకొని.....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కాస్త మీ వాళ్లకు చెప్పి హౌస్‌ను ఆర్డరులోకి తీసుకరండి.

శ్రీ కె. విద్యాధరరావు :- సొల్యూషన్ అనేది వుండాలి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ రకంగా ఏదో హరికథలతో, పిట్ట కథలతో కాలక్షేపం చేయడం అనేది ప్రజలు మనలను సహించరు. ప్రతి రోజు సెషన్‌కు చాలా ఖర్చు అవుతున్నది. కాస్త బిజినెస్‌ను టర్న్‌ఔట్ చేయడానికి సహకరించండి. సొల్యూషన్ అదే. ఈవాళ మీరు గంటల తరబడి ఆ సబ్జెక్ట్‌ను మాగ్జిమమ్ హైలైట్ చేశారు. వేరే ఒక రోజు చర్చకు మీకు మళ్లీ నేను అవకాశం ఇస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :- ముఖ్యమంత్రి గారు వెళ్లిపోయారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ వాళ నోటీస్ యివ్వకుండాను అబ్‌రప్ట్‌గా మీరు సర్‌ప్రయిజింగ్‌గా సబ్జెక్ట్‌ను రెయిజ్ చేశారు. దానిని మాగ్జిమమ్ హైలైట్ చేశారు. గవర్నమెంట్ కూడా రెస్పాండ్ అయింది. మళ్లీ వేరే నోటీస్ ఇస్తే చర్చించడానికి అవకాశం యిస్తాను. రాఘవరెడ్డి గారు ఏమంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, తమరు ఏమో నోటీస్ ఇస్తే దానిని చర్చకు తీసుకుందామని చెప్పారు. వారు నోటీసు ఇస్తే తీసుకోవడం అవసరం. అదే విధంగా వారు చెప్పే సీరియస్ అంశాన్ని తాత్కాలికంగా ముఖ్యమంత్రిగారు వచ్చే వరకు ఎవరినీ హరాస్

చేయకుండా ఆపమని తమరు ఆదేశించి. సభ సాఫీగా సాగితే బాగుంటుంది. కరువులాంటి సమస్యలు సభ ముందు ఉన్నవి. ప్రజలు సఫర్ అయ్యే పరిస్థితి వున్నది. దయచేసి నేను వీరికి కూడా అలాంటి హామీని ఛైర్ నుండి పొందమని మనవి చేస్తున్నాను. వారు కాస్త ఆగడం మంచిది. దీని వలన ప్రజలు మనలను అపార్థం చేసుకునే అవకాశం వున్నది. నేను రిక్వెస్ట్ చేస్తున్నది అది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రాఘవరెడ్డి గారు మీరు చెప్పిన పద్ధతికి నాకు ఏమీ ఆక్షేపణ లేదు. మరి మార్నింగ్ నుండి మీరు వింటున్నారు గదా. మంత్రులు ఎవరు ఆ మాత్రం యాక్ట్ చేస్తారని నేను అనుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- రోశయ్యలాంటి వారు దయచేసి ఫర్‌దర్ హరాస్‌మెంట్ ఏమీ జరగకుండా ఆపగలగాలి. రెండు రోజులలో మునిగేది ఏమీ లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, నాది ఒక మనవి. పెద్దలు రాఘవరెడ్డి గారు చెబుతున్న దానికి మాకు కూడా సంతోషం అవుతున్నది. ఈ ఇష్యూ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వారు నోటీసు ఇస్తే దాని ప్రకారం జవాబు చెప్పిస్తామని అన్నారు. Law has to take its own course. Have no business to scuttle or prevent the legal machinery. There is a Crime that has been reported. That is under the process of investigation by the law enforcing machinery. You, sitting here as legislators, want to stop it? What is it? It is ridiculous. Anybody would laugh at you. How is it relevant? There should be some method in madness also.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- హారాస్‌మెంట్ జరగకుండా ఆపమని - ఎందుకంటే చట్టంలో హరాస్‌మెంట్ చేయమని అయితే లేదు గదా? అందుకని చట్టం దాని పాత్ర అది తీసుకుంటుంది అనేది బాగానే వున్నది. కానీ హరాస్‌మెంట్ ఆపమని చెబితే అది కూడా మాకు సాధ్యం కాదని వారు చెప్పినట్లయితే, దీని వలన ఇంతసేపు ఇక్కడ కూర్చొని అనవసరంగా మన సమయం వేస్ట్ చేసుకోవడం అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అలాగే.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, పెద్దలు రాఘవరెడ్డి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మొట్టమొదటే చెప్పాను. మరల చెప్పాను. మరల కూడా చెబుతున్నాను. మేము ఎవ్వరిని హరాస్ చేయడం కానీ, ఎవ్వరిని బదనాం చేయాలనే ప్రయత్నం కానీ చేయలేదు. ఈ ప్రభుత్వ దృష్టి కానీ, ఆలోచన కానీ అది కానే కాదు. ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌ని ట్రాన్స్‌ఫర్ చేశారు. అతన్ని మరల రీఇన్‌స్టేట్ చేయమని అంటున్నారు. తమరు అనుమతిస్తే నేను ఒక్కటే ఒక్క మాట చెబుతున్నాను. రాఘవరెడ్డి గారిని మీ ఛేంబర్‌లో కూర్చోబెట్టి ఏమి జరిగిందనేది అధికారులతో చెప్పిస్తాను. బయటకు వచ్చి వారు అదే మాట చెబితే, వారు ఎలా చెబితే అలా చేయడానికి తయారుగా వున్నాము. విచారణ వున్నప్పుడు మనం ఎలా జోక్యం చేసుకునేది. కొన్ని సందర్భాలలో మీకు తెలిసిన సమాచారం ఆధారం చేసుకొని చెప్పారు. మేము విన్నాము. అదే నేను నాకు తెలిసిన సమాచారం అంటే రేపు వారే అంటారు. నువ్వు గవర్నమెంట్‌ను రిప్రజెంట్

చేస్తున్నావు, నువ్వు చెప్పిన మాట గవర్నమెంట్ వర్షన్ క్రింద తీసుకొంటాము. గనుక నువ్వు మామూలుగా ఏదో విన్నాం, చెప్పాం అంటే కుదరదు గదా అంటారు. నేను తెలుసుకునే దానికే ప్రయత్నం చేశాను. ఇంకా సమాచారం పూర్తిగా రాలేదు. వాస్తవంగా మార్నింగ్ అనుకొన్నది పూర్తి అయింది. సాయంత్రం గవర్నమెంట్ బిల్స్ వుంటాయి. రేపు కానీ ఎల్లుండి కానీ నాకు ఏమి అభ్యంతరం లేదు. తమరికి ఇంకొకటి చెబుతున్నాను. నిన్న ముఖ్యమంత్రి గారి దగ్గర ఈ మాట ప్రస్తావనకు వచ్చింది. మిత్రులు రఘుమారెడ్డి గారు వున్నారు. ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో దయచేసి వారిని చెప్పమనండి. వారు ఒక్కటే మాట అన్నారు. రామారావుగారిని కానీ. మరొకరిని కానీ - ఏ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు అయినా అప్రతిష్టపాలు చేయడం అనేది నా ఉద్దేశ్యం కాదు. నా అభిమతం కూడా కాదు. ఏ రకంగా కూడా బదనాం చేయడం గౌరవం కాదు. మనందరం ఒకరిలో ఒకరం సక్రమంగా చూసుకోవాలనే మాట చెప్పారో లేదో అడగండి. ఇంకో మాట అన్నారు అధ్యక్ష్.

(అంతరాయం)

4.30 సా॥ అక్కరలేదు. రఘుమారెడ్డి, నీవు మోషను తీసుకురా, జవాబు కూడ నేను ఏమి చెప్పాలో నీవే వ్రాసి యివ్వు. నేను సంతకం పెడుతాను అని అన్నారో లేదో చెప్పమనండి. ఇంతకంటే మంచి ఆలోచన వుండే ప్రభుత్వం ఎక్కడ వుంటుంది?

(నవ్వులు)

పాపం, దేనికి అభినందించాలో, దేనికి నవ్వాలో, దేనికి సంతోషపడాలో, వారికి అర్థం కావడం లేదు. నేను చెప్పేది ఒక్కటే. మాకు ఎవరిని హెరాస్ చేయాలనే ఉద్దేశము లేదు. ఎట్ ది సేమ్ టైము, ప్రభుత్వానికి వున్న సమాచారాన్ని బట్టి, యిన్ ది యింటరెస్ట్ ఆఫ్ ది అడ్మినిస్ట్రేషన్ ఏమైనా ట్రాన్స్‌ఫర్ చేసినా, ఏమైనా చేసినప్పుడు, అది కాదు, మీరు అయనను తీసుకువచ్చి యిక్కడ పెట్టండి, యితనిని అక్కడ పెట్టండి అంటే యీ డిక్టేషను తీసుకొని చేయడం కూడా సాధ్యం కాదు. ప్రభుత్వం నడవడం కూడ కష్టం - మేము వున్నా. వారు వున్నా కూడ. వారూ వున్నారు, అనేక సందర్భాలలో సలహాలు వచ్చి ఉంటాయి. ఈ సలహాలు తీసుకొని అక్కడికక్కడే యీ అధికార్లను, మీరు చెప్పినట్లుగా, అక్కడ పెడుతామంటారేంటండి. విషయం విని టైము తీసుకున్నాము - మళ్లీ చెబుతున్నాను. వారిని రూల్సు ప్రకారము యివ్వమనండి. ఆ రూలు ప్రకారము, ప్రభుత్వం విత్ ఫుల్ డాటా యిన్ఫర్మేషను యిచ్చేటప్పుడు. తమరు కూడ వింటారు, మీరు కూడ వినండి. మీ ఆలోచన కూడ వుంటుంది. మిమ్ములను కాదని పోయే ఆలోచన కూడ లేదు. కాని దయచేసి ఛాకి మనవి చేసేది - Let us stick to the business. ప్రొద్దున అయింది. ఇప్పుడు కూడ విద్యాధరరావు గారు. He has taken enough time.

శ్రీ కె. విద్యాధరరావు :- మీ దయ మాకు అక్కర లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రోశయ్య గారు, రాఘవరెడ్డి గారు చెప్పిందేమంటే - నాకు కూడ అది నచ్చింది - సభ్యులు ఏదో హెరాస్‌మెంటు జరుగుతుందనే అప్రహెన్షన్‌లో వున్నారు. అందుచేత లా, అవుమని కాదు...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఎవరి హెరాస్‌మెంటు?

Mr. Deputy Speaker :- Law will take its own course.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఎవరి హెరాస్‌మెంటు? తాము కూడ మాతో పాటు వున్నారు - అప్పుడు అపోజిషనులో వున్నప్పుడు, డైరక్ట్‌గా లీడరు ఆఫ్ అపోజిషన్‌ను అపోజిషను యం.ఎల్.ఎ.ల నందరిని హెరాస్ చేస్తూ పోలీస్ స్టేషనులో రాత్రి అంతా పడుకోబెట్టి, అక్కడి నుండి స్ట్రేయిట్‌గా ఇక్కడికి వస్తే after all one C.I., even for a single transfer of a C.I., today they want to speak in the name of democracy. It is shame on your part.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అది సరే, సమరసింహారెడ్డి గారు, గత చరిత్ర వదలి వేయండి. ఇవాళ మన ముందున్న సమస్య ఏమంటే ...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అది కూడ చేయడం లేదు, మేము అది చెప్పడం లేదు, ఇప్పుడు ఎవరిని హెరాస్ చేయడం లేదు. In the course of enquiry, in the course of investigation .....

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు ఎవరిని హెరాస్ చేయడం లేదు.

Sri K. Vidyadhara Rao :- Mr. Deputy Speaker, Sir....

Sri D.K. Samarasimha Reddy :- What is this. I am speaking with your permission. I am not yielding. During the course of investigation and enquiry, if action is sougth to be taken, what is wrong in this? తమరు చెప్పండి. ఇప్పుడు ఎంక్వయిరీలో, యిన్వెస్టిగేషనులో పొరపాటు చేసిన వాడి మీద డిపార్టుమెంటల్‌గా యాక్షను తీసుకుంటే వీరికి ఏమి కష్టం? ఇదేదో - బేగానా షాదీ మే అబ్దుల్లా దివానా అన్నట్లుగా వీరేదో పట్టుకొని వస్తున్నారు.

సా॥ 4-34 **Mr. Deputy Speaker :-** The House is adjourned for ten minutes.

(The House then adjourned at 4-35 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4-50 గం॥లకు సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

ప్రకటన :

1) ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన ప్రజా ప్రాముఖ్యముగలిగిన విషయముల గురించి.

2) సభా సమక్షములో వుంచవలసిన పత్రముల గురించి.

(Interrruptions)

Mr. Deputy Speaker :- No more interrruptions. Please resume your seats. Notices under 74 due to be taken up in the morning are postponed. Papers which are intended to be laid on the Table of the House today are deemed to have been laid.

(1) Copies of G.Os relating to Motor Vehicles Taxation Act, 1963.

"Copies of the follwoing notifications issued in G.Os as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963."

Sl. No.	G.O. No. and Date		
1.	G.O.Rt.No. 50,	TR&B (TR.II) Dept.	dt. 3-1-1987
2.	G.O.Rt.No. 100,	TR&B (TR.II) Dept.	dt. 4-2-1987
3.	G.O.Rt.No. 363,	TR&B (TR.II) Dept.	dt. 20-4-1987
4.	G.O.Rt.No. 413,	TR&B (TR.II) Dept.	dt. 4-5-1987
5.	G.O.Rt.No. 493,	TR&B (TR.II) Dept.	dt. 2-5-1987
6.	G.O.Rt.No. 390,	TR&B (TR.II) Dept.	dt. 28-4-1987
7.	G.O.Rt.No. 515,	TR&B (TR.II) Dept.	dt. 26-5-1987
8.	G.O.Rt.No. 528,	TR&B (TR.II) Dept.	dt. 2-6-1987
9.	G.O.Rt.No. 541,	TR&B (TR.II) Dept.	dt. 4-6-1987
10.	G.O.Rt.No. 542,	TR&B (TR.II) Dept.	dt. 4-6-1987
11.	G.O.Rt.No. 568,	TR&B (TR.II) Dept.	dt. 11-6-1987
12.	G.O.Rt.No. 582,	TR&B (TR.II) Dept.	dt. 16-6-1987
13.	G.O.Rt.No. 658,	TR&B (TR.II) Dept.	dt. 3-7-1987
14.	G.O.Rt.No. 689,	TR&B (TR.II) Dept.	dt. 6-7-1987
15.	G.O.Rt.No. 690,	TR&B (TR.II) Dept.	dt. 9-7-1987
16.	G.O.Rt.No. 531,	TR&B (TR.II) Dept.	dt. 7-7-1987
17.	G.O.Rt.No. 775,	TR&B (TR.II) Dept.	dt. 31-7-1987
18.	G.O.Rt.No. 974,	TR&B (TR.II) Dept.	dt. 28-8-1987
19.	G.O.Rt.No. 993,	TR&B (TR.II) Dept.	dt. 8-10-1987
20.	G.O.Rt.No. 1020,	TR&B (TR.II) Dept.	dt. 16-10-1987
21.	G.O.Rt.No. 1084,	TR&B (TR.II) Dept.	dt. 6-11-1987
22.	G.O.Rt.No. 1108,	TR&B (TR.II) Dept.	dt. 11-11-1987
23.	G.O.Rt.No. 1125,	TR&B (TR.II) Dept.	dt. 17-11-1987
24.	G.O.Rt.No. 1140,	TR&B (TR.II) Dept.	dt. 23-11-1987

25.	G.O.Rt.No. 1159,	TR&B (TR.II) Dept.	dt. 27-11-1987
26.	G.O.Rt.No. 1189,	TR&B (TR.II) Dept.	dt. 8-12-1987
27.	G.O.Rt.No. 17,	TR&B (TR.II) Dept.	dt. 11-1-1988
28.	G.O.Rt.No. 30,	TR&B (TR.II) Dept.	dt. 13-1-1988
29.	G.O.Rt.No. 43,	TR&B (TR.II) Dept.	dt. 20-1-1988
30.	G.O.Rt.No. 62,	TR&B (TR.II) Dept.	dt. 29-1-1988
31.	G.O.Rt.No. 108,	TR&B (TR.II) Dept.	dt. 10-2-1988
32.	G.O.Rt.No. 139,	TR&B (TR.II) Dept.	dt. 19-2-1988
33.	G.O.Rt.No. 140,	TR&B (TR.II) Dept.	dt. 19-2-1988
34.	G.O.Ms.No. 60,	TR&B (TR.II) Dept.	dt. 19-2-1988
35.	G.O.Rt.No. 238,	TR&B (TR.II) Dept.	dt. 25-3-1988
36.	G.O.Rt.No. 251,	TR&B (TR.II) Dept.	dt. 30-3-1988
37.	G.O.Rt.No. 387,	TR&B (TR.II) Dept.	dt. 11-5-1988
38.	G.O.Rt.No. 501,	TR&B (TR.II) Dept.	dt. 6-6-1988
39.	G.O.Ms.No. 201,	TR&B (TR.II) Dept.	dt. 27-6-1988
40.	G.O.Rt.No. 567,	TR&B (TR.II) Dept.	dt. 12-7-1988
41.	G.O.Ms.No. 223,	TR&B (TR.II) Dept.	dt. 14-7-1988
42.	G.O.Ms.No. 281,	TR&B (TR.II) Dept.	dt. 17-9-1988
43.	G.O.Ms.No. 674,	TR&B (TR.II) Dept.	dt. 31-12-1988
44.	G.O.Rt.No. 159,	TR&B (TR.II) Dept.	dt. 25-2-1988
45.	G.O.Ms.No. 5,	TR&B (TR.II) Dept.	dt. 6-1-1989
46.	G.O.Ms.No. 37,	TR&B (TR.II) Dept.	dt. 9-2-1989
47.	G.O.Rt.No. 221,	TR&B (TR.II) Dept.	dt. 14-3-1989
48.	G.O.Rt.No. 223,	TR&B (TR.II) Dept.	dt. 14-3-1989
49.	G.O.Rt.No. 225,	TR&B (TR.II) Dept.	dt. 14-3-1989
50.	G.O.Rt.No. 231,	TR&B (TR.II) Dept.	dt. 15-3-1989
51.	G.O.Rt.No. 270,	TR&B (TR.II) Dept.	dt. 21-3-1989
52.	G.O.Rt.No. 274,	TR&B (TR.II) Dept.	dt. 21-3-1989
53.	G.O.Rt.No. 263,	TR&B (TR.II) Dept.	dt. 21-3-1989
54.	G.O.Rt.No. 265,	TR&B (TR.II) Dept.	dt. 31-3-1989

55.	G.O.Rt.No. 312,	TR&B (TR.II) Dept.	dt. 29-3-1989
56.	G.O.Rt.No. 337,	TR&B (TR.II) Dept.	dt. 3-4-1989
57.	G.O.Rt.No. 378,	TR&B (TR.II) Dept.	dt. 13-4-1989
58.	G.O.Rt.No. 555,	TR&B (TR.II) Dept.	dt. 31-5-1989
59.	G.O.Rt.No. 635,	TR&B (TR.II) Dept.	dt. 20-6-1989
60.	G.O.Rt.No. 620,	TR&B (TR.II) Dept.	dt. 20-6-1989
61.	G.O.Rt.No. 622,	TR&B (TR.II) Dept.	dt. 20-6-1989
62.	G.O.Rt.No. 702,	TR&B (TR.II) Dept.	dt. 8-7-1989
63.	G.O.Rt.No. 705,	TR&B (TR.II) Dept.	dt. 8-7-1989
64.	G.O.Rt.No. 801,	TR&B (TR.II) Dept.	dt. 29-7-1989
65.	G.O.Rt.No. 809,	TR&B (TR.II) Dept.	dt. 20-7-1989
66.	G.O.Rt.No. 949,	TR&B (TR.II) Dept.	dt. 13-9-1989
67.	G.O.Rt.No. 950,	TR&B (TR.II) Dept.	dt. 13-9-1989
68.	G.O.Rt.No. 1053,	TR&B (TR.II) Dept.	dt. 6-10-1989
69.	G.O.Rt.No. 1071,	TR&B (TR.II) Dept.	dt. 11-10-1989
70.	G.O.Rt.No. 1072,	TR&B (TR.II) Dept.	dt. 11-10-1989
71.	G.O.Rt.No. 1052,	TR&B (TR.II) Dept.	dt. 31-10-1989
72.	G.O.Rt.No. 1053,	TR&B (TR.II) Dept.	dt. 31-10-1989
73.	G.O.Rt.No. 1083,	TR&B (TR.II) Dept.	dt. 31-11-1989
74.	G.O.Rt.No. 1093,	TR&B (TR.II) Dept.	dt. 23-11-1989
75.	G.O.Rt.No. 1353,	TR&B (TR.II) Dept.	dt. 28-12-1989
76.	G.O.Rt.No. 24,	TR&B (TR.II) Dept.	dt. 5-1-1990
77.	G.O.Rt.No. 166,	TR&B (TR.II) Dept.	dt. 29-1-1990
78.	G.O.Rt.No. 174,	TR&B (TR.II) Dept.	dt. 31-1-1990
79.	G.O.Rt.No. 199,	TR&B (TR.II) Dept.	dt. 6-2-1990
80.	G.O.Rt.No. 200,	TR&B (TR.II) Dept.	dt. 6-2-1990
81.	G.O.Rt.No. 206,	TR&B (TR.II) Dept.	dt. 9-2-1990
82.	G.O.Rt.No. 970,	TR&B (TR.II) Dept.	dt. 10-8-1990

"A Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 24th September, 1990."

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 24th September, 1990 in regard to the Business to be transacted in the Assembly.

25-9-1990 (Tuesday)	1. The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1990.
26-9-1990 (Wednesday)	2. Yogadhyayana parishad (Repeal) Bill. 1990
	1. The Andhra Pradesh Advocates Welfare Fund Amendment Bill, 1990.
	2. The Andhra Pradesh Co-operation Societies (Second Amendment Bill 1990)
27-9-1990 to 7-10-1990	No Sittings
8-10-1990 (Monday)	1. Presentation of Supplementary Estimates of Expenditure for 1990-91.
	2. Government Bills
9-10-1990 (Tuesday)	1. Discussion and Voting of Supplementary Estimates of Expenditure for 1990-91
	2. Government Bills
10-10-1990 (Wednesday)	1. Appropriation Bill (Spplementary Estimates of Expenditure for 1990-91)
	2. Government Bills
11-10-1990 (Thursday)	Government Bills
12-10-1990 (Friday)	1. Government Bills
	2. Private Members Business (Last two hours)

The Business Advisory Committee identified the following items for short discussion which will be taken up from 8th october, 1990 onwards :

1. Deaths due to Malaria, Gastroentritis and Encephalities.
2. Godavari Floods
3. Cyclone and world Bank Aid
4. Privitisation of Power

5. Law and Order

The Committee also decided to include only 10 questions per day from 8th October, 1990 onwards and allotted 5 mts. for each question. It has also been decided to strictly adhere to one hour for the questions and answers.

The Committee further decided that the Assembly will meet in the morning as well as in the evening from 8th to 12th October, 1990.

తీర్మానము : తెలుగు దేశం పార్టీకి చెందిన గౌ॥ సభ్యులను సభనుండి సస్పెండు చేయుట గురించి.

తెలుగు దేశం పార్టి శాసనసభ్యులంతా పోడియం వైపుకు దూసుకొని వెళ్లారు :-

5.00 సా॥ **Mr. Dy. Speaker :-** I am appealing to the T.D.P. Members to maintain order.

(The T.D.P.) Hon'ble Members did not heed to the appeal by the Chair.)

Time and again I have been observing that you are bent upon obstructing the proceedings of the House. I want all the TDP Members to kindly withdraw from the House. Please withdraw from the House. You have no business to obstruct the proceedings of the House. I request the Legislative Affairs' Minister.

Sri K. Bapi Raju :- Sir, I beg to move :

"That under Rule 300 (2) of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly all the TDP Members who are in the House and obstructing the business of the House be suspended from the service of the House for the remaining period of the House."

Mr. Dy. Speaker :- Now, the question is the Motion moved.

"That under Rule 300 (2) of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly all the TDP Members who are in the House and obstructing the business of the House be suspended from the service of the House for the remaining period of the House."

The Motion was carried

(Pause)

Mr. Dy. Speaker :- I request all the TDP Members, who are suspended, to vacate the House honourably. (At this juncture, almost all the TDP Members were seen squating in the well of the House and raising slogans "Do not forget democracy.", "Stop harassment." etc.)

All the TDP Members are suspended. Call for the Marshals. I request them to vacate the House. Mr. Secretary, please get the Marshals.

(At this stage some Hon'ble Members of the TDP were seen physically carried from out of the House by Marshals. Some other Hon'ble Members of the TDP were leaving the House.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, తమరు నాకు మాట్లాడడానికి అవకాశం యిచ్చారు. ఒక క్షణం జరిగింది. నాకు అవకాశం యిచ్చి నా మాటలు వినకుండానే వారిని బయటకు పంపించుతున్నారు.....

(ఆ సమయంలో గౌరవ సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకుని వెళ్లడం జరుగుతున్నది.....)

(ఇంటరప్షన్స్)

5.10 సా॥ శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, నాకు అవకాశమివ్వండి. మిగతా అందరికి అవకాశమిచ్చుకోండి. నాకు సంబంధం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- బిజినెస్‌ను నడవనీయకపోవడం వల్లనే ఈ చర్యకు వచ్చాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీరు చర్య తీసుకొన్నారు. మీరై చర్య తీసుకోలేదు. మీరు చర్య తీసుకోడానికి ప్రభుత్వపరంగా గౌరవ శాసన సభా వ్యవహారాల మంత్రి బాపిరాజు గారు మూవ్ చేశారు. మీరు సస్పెండ్ చేశారు. స్పెండ్ చేయడానికి వారు ఏదయితే ప్రతిపాదన చేశారో దానికి నా తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాను. తెలుగుదేశం సభ్యులు ఏదయితే చేశారో వాళ్లు కాగితాలు చల్లడమే కానివ్వండి. మీ పోడియం దగ్గరకు వచ్చి అల్లరి చేయడమే కానివ్వండి, దాన్ని నేను సమర్థించడం లేదు. ప్రొద్దున మన కార్యక్రమాలనన్నింటిని మనము చేసుకోలేకపోయాము. మధ్యాహ్నము మీరు అర్జర్న్ చేసి, కొన్ని బిల్లును పూర్తి చేయాలనే సంకల్పముతో అర్జర్న్ చేశారు. దానికి కూడా వారు సాగించనీయలేదు. కానీ నేను ఆ చర్యను సమర్థించడం లేదు. ఒక విషయం మీ ముందు మనవి చేస్తున్నాను. వారు ఏదయితే అడిగారో, దానికి గౌరవనీయ రోశయ్య గారు చాలా చక్కని సమాధానము చెప్పారు. వారు సమాధానము చెబుతూ, ముఖ్యమంత్రి గారు - అసలు రఘుమారెడ్డి గారు ఏది వ్రాయమంటే అది వ్రాసి, దాని మీద సంతకము పెట్టడానికి మా ముఖ్యమంత్రి గారు సిద్ధంగా వున్నారనేటటువంటి ఉదార స్వభావం మా ముఖ్యమంత్రిది. మా ప్రభుత్వమంత మంచి ప్రభుత్వము మరొకటి లేదని

అంటున్నారు. కానీ వెంటనే ఐదు నిముషాలలో ప్రభుత్వము యొక్క నియంతృత్వ ధోరణిని వారు ప్రకటించడం చాలా విచారకరము. మీ ప్రభుత్వము మంచిది అయితే, మేము ఈనాడు విమర్శించవచ్చు. ఈనాడు మీ పార్టీలో వున్నటువంటి అసమ్మతి మీ పార్టీ సోదరుల ఏ విధంగా మిమ్ములను విమర్శిస్తున్నారో, మీ ప్రభుత్వాన్ని ఎంతగా ... (ఇంటరప్షన్స్) నేను ఒకే ఒకటి చెప్పి ముగిస్తున్నాను. ఈనాడు ఏదయితే చర్చించారో మీరు చర్చకు అవకాశమివ్వనప్పటికీ ఒక అంశము మాత్రం ఈనాడు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఈనాడు నాచారంలో దొంగతనం జరిగినట్లయితే మీరు బయట పెట్టండి. ఇంకా ఏమైనా .... (ఇంటరప్షన్స్) మీరు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేశారు. 5-6 రోజులు అయిపోయింది. నాచారంలో దొంగతనం జరిగి వుంటే .... (ఇంటరప్షన్స్) We have to express our views. We cannot remain as spectators. When the theft has committed at Nacharam, it is the bounden duty of the Government to reveal the names who are involved in the theft. మీకు సంబంధము లేదా?

Mr. Deputy Speaker :- Please resume your seat. With-draw the mike.

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao :- I want to go on record. Please give me mike. అధ్యక్షా, నేను మీ గౌరవాన్ని కాపాడడం కోసము నేనేమీ చెప్పదలచుకోలేదు. ప్రభుత్వమొక మాట చెబితే ఈ సమస్య వచ్చేది కాదు. ఏదయితే మీరు చర్యలు తీసుకొని మీరు ఇంత మందిని సస్పెండ్ చేశారో దానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(బి.జె.పి. గౌ॥ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ సి. నరిశిరెడ్డి :- అధ్యక్షా, ఈ ఆవేశాలు, ఉద్రేకాలు ఈ సమావేశములో ఎవరికయినా మాకైనా, పాలక పక్షానికైనా గాని అవి మంచివి కావు. ఆవేశాలు, ఉద్రేకాలు వున్నంతవరకు సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలుండవు. దానికి అవకాశమివ్వక పోతే చాలా మంచిది. ఎవరయినా ఒకవేళ సభ్యులు వారికున్న గ్రీవెన్సెస్ ఇక్కడకు తీసుకొని వచ్చినప్పుడు. దానికి వారికి తృప్తి చెందే విధంగా, వారికి కాకపోయినా, ప్రజానీకానికైనా పేపరు వారికయినా ప్రభుత్వము వారు చెప్పేది అది నిజమైతే, లేకపోతే అది తృప్తికరమయ్యే విధంగా ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు సలహాలు వదలి పెట్టండి.

శ్రీ సి. నరిశిరెడ్డి :- ఆ భావాన్ని అయినా గాని వచ్చేట్లు ప్రభుత్వము సృష్టించవలసిన అవసరం ఎంతయినా వుంది. అయినా కూడా గౌరవనీయ రోశయ్య వారు ప్రయత్నము చేశారు. ప్రయత్నం చేయలేదని ... (ఇంటరప్షన్స్) ... ఈ అల్లరి పెట్టడం ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ హరికథ ఎన్నాళ్లకు వదలించుకుంటామా అని, ఉదయం నుంచి ఈ హరికథ వుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- నా ఉద్దేశము అల్లరి జరుగకుండా. సభ జరగాలనేదే నా ఉద్దేశము. ఆదే ఉద్దేశముతో నేను ఎప్పుడూ మాట్లాడుతూ వుంటాను. దానికి అవకాశముండదని అంటే, రేపు నేను బయటికి పోవడం తప్ప, వేరేది వుండదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ ఇష్టం. మీరు ఏమి చేసినా సరే గాని, ఎక్కువ టైం తీసుకోవడం జరుగుచున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అందుకని నన్ను తొందరగా పొమ్మని అంటున్నారా? అంతే కథా? ఆల్‌రైట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి మీరు వుంటే మంచిదే. వుండకపోతే వెళ్లండి తప్ప. ఫరదర్‌గా టైం వేస్ట్ చేయకండి. If you want to make a statement do it, otherwise, don't waste our time.

(Sri C. Narsi Reddy staged at walkout)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, ఈ కార్యక్రమం ప్రొద్దున నస్పెన్షన్ నుండి ప్రారంభమైంది. ఎందుకంటే, మా పార్టీవైపు నుండి మేము సలహా కూడా ఇచ్చాము. 304 క్రింద మేము ఈ సమస్య గురించి చర్చించమని ఎపీల్ చేశాము. మా ఎపీల్‌ను మీరు అంగీకరించారు. వారికి కూడా చెప్పారు. చర్చించడానికి వారికి కూడ అవకాశం కలిగించారు. అయినప్పటికీ కూడా అనలు చాలా విచారకరమైన దినం ఈ దినం. ఎందుకంటే వారు విషయాలను కూడా గమనించవలసిన అవసరం వుంది. శాసనసభ యొక్క వ్యవహారాలు వారు గమనించవలసిన అవసరం వుండేది. కానీ ఈనాడు వాళ్లనందరిని కూడా బయటికి పంపించినారు. దానికి మేము వ్యతిరేకంగా మేము ప్రొటెస్ట్ చేసి కూర్చుంటున్నాము.

5.20 పిఆ

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఈ రకమైన ప్రస్తావన రావడం మాకూ ఎవరికీ వాంఛనీయం కాని, మేము ఊహించింది కూడా కాదు. కానీ ఎంతో సహనముతో ప్రొద్దున నుంచి సెషన్ మొదలైనప్పటి నుండి ప్రతి విషయం నిబంధనల ప్రకారం నడుపుకుందామనే విజ్ఞప్తిని పదే పదే చేస్తూ వచ్చాము. సభ లోపల చేశాము, బయట కూడ చేశాము. అయినప్పటికీ కూడ నిబంధనలతో మాకు పని లేదు. మేము మా ఇష్టము వచ్చినటువంటి రీతిలో మేము మాట్లాడుతాము అని అన్నప్పటికి కూడ తమరు కూడ చాల ఓపికగా ఎలా చేస్తున్నారు మేము కూడ అలాగే ఉన్నాము. ఒక మాట మాత్రం చెప్పాలి. ఏదో ఈ సందర్భంగా ఒక కేసుని ఒకటి రిజిష్టరు చేస్తే తొందరలో ఏదో జరిగింది అనే మాట అంటున్నారు. అధ్యక్షా, నేను ప్రొద్దున చెప్పాను, మధ్యాహ్నం చెప్పాను, సాయంత్రం కూడ చెప్పాను మరల కూడ చెబుతున్నాను. గవర్నమెంటు ఎప్రోప్రియేట్ బైములో ఆ విధమైన మోషన్ వస్తే పుల్ డిటేయిల్సుతో స్టేటుమెంటు చేయడానికి షూకు ఎలాంటి అభ్యంతరము కూడ లేదు. అధ్యక్షా, పత్రికలలో రకరకాల వార్తలు వస్తూ ఉన్నాయి. వాళ్లు చదివినట్టు నేను కూడ చదువుతున్నాను, మీరు కూడ చదివి ఉంటారని అనుకుంటున్నాను. అసలు కేసు పెట్టకుండానే ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు, సర్కిల్ ఇన్‌స్పెక్టరుని వారు పెద్దలు శ్రీ రామారావు గారు పిలిపించి తమ్ముళ్లూ మా వాడికి సహాయం చేయండి అంటే కారు ఇస్తే ఎక్కడికో వెళ్లి వచ్చారట. పత్రికలో వచ్చింది. అధ్యక్షా, అది నిజమో కాదో

తెలుసుకోవాలా అక్కరలేదా చెప్పండి. పత్రికలలో రాగానే నమ్మమంటారా మమ్మల్ని. అవును అని చెప్పి వేదం అని అనుకోమంటారా? అందుకని మేము ఏమి చెప్పాము అంటే కేసు పెట్టిన తరువాత వెళ్లారా పోలీసులు, పెట్టకుండానే వెళ్లారా. ఎవరి కారులో వెళ్లారు, ఎంత డబ్బు అక్కడ రికవర్ చేశారు, ఆ డబ్బు ఎంత రికార్డులో చూపించారు, ఎక్కడ తీసుకున్నారు డబ్బుని, ఎక్కడ రికవరు చేసినట్టుగా రికార్డులు ఉన్నాయి మీకు ఎలా కన్‌ప్యూజన్ ఉందో మాకు ఉంది. మేము తొందరపడే వాళ్లము అయితే కమాన్ ఎన్నెన్నో రకాలైనటు వంటి వార్తలు పత్రికలలో వస్తున్నాయి. ఏదో పత్రికలలో వచ్చింది అని ఎగిరి గంతు వేసే వాళ్లము. మేము అలాగ లేము. జాగ్రత్తగా నిజానిజాలు తెలుసుకుందాము. ఆయన పెద్ద మనిషి, వాస్తవం ఏమిటి, ఆయనకు ఆపాదించడం గౌరవం కాదు. వాస్తవం ఏమిటో తెలుసుకుని చెబుతాము అనే ఉద్దేశముతో మేము ప్రకటన చేస్తే ఆ మాత్రం కూడ సహనం లేకుండా ఆ మాత్రం ఓపిక లేకుండా మేము చెప్పిందే జరగాలి. శాసనసభలో నియమ నిబంధనలు అక్కరలేదు మాకే రాజ్యం అన్నట్టుగా నడిస్తే అధ్యక్షా, అంతకంటే విచారకరమైన పరిస్థితి లేదు. నిన్నటి వరకు ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు మరి ఢిల్లీలో ఈవేళ మాకు కూడ వాటా ఉంది అని అంటున్నారు. మళ్లీ ఇక్కడ రావాలని అతృత పడుతున్నారు. అలాంటి పెద్ద మనుషులు ఈ రకమైనటువంటి వ్యాపకానికి పాలుపడడం చాల విచారకరమైనటువంటి మాట. నాకు సంతోషం ఏమిటంటే సి.పి.ఐ. మిత్రులు మిగిలినటువంటి స్నేహితులు కూడ అర్థము చేసుకుని అలాగే బి.జె.పి. వారు కూడ - కొంచెము వారికి ఇబ్బందులు ఉన్నాయి కొంచెమంత దూరము దాకా వెళ్లి వెనక్కి రావాలి, లేకపోతే మాకు కష్టముగా ఉంటుంది, ఏమైనా అధ్యక్షా. ఇది సంతోషకరమైనటువంటి సంఘటన కాదు. కొన్ని తప్పని పరిస్థితులలో మాత్రమే ప్రభుత్వము ఈ చర్యలకు పాల్పడవలసివచ్చింది. ఇది మళ్లీ రిపీట్ కావాలని మేము కోరుకోవడం లేదు. కోరుకోకుండా ఉండాలని మా దృఢ నిశ్చయం. మిగతా బిజినెస్ టేకప్ చేసి కంప్లీటు చేసుకుందాము.

ప్రభుత్వ లెక్కల సమితిలోని సభ్యత్వ ఎన్నికకు ప్రతిపాదన

Sri K. Bapi raju :- Sir, with your permission and on behalf of the Chief Minister, I beg to move —

> "That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of procedure and conduct of Business in the A.P. Legislative Assembly, a Member of the House to serve on the Committee on Public Accounts to fill the vacancy caused due to the appointment of Dr. P. Jagan Mohan Rao, Member of Public Accounts Committee, as Minister with effect from 5-9-1990."

Mr. Dy. Speaker :- Motion moved.

The question is —

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, a Member of the House to serve on the Committee on Public Accounts to fill the vacancy caused due to the appointment of Dr. P. Jagan Mohan Rao, Member of Public Accounts Committee, as Minister with effect from 5-9-1990."

The motion was adopted.

Mr. Dy. Speaker :- In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of the single transferrable vote, I fix the following programme of dates for election to elect a Member of the House to serve on the Committee on Public Accounts to fill the vacancy caused due to the appointment of Dr. P. Jaganmohan Rao, Member of P.A.C. as Minister with effect from 5-9-1990.

i) Last date for making nominations. 3-00 p.m. on 8-10-1990 (Monday)

ii) The date for scrutiny of nominations. 11-00 a.m. on 9-10-1990 (Tuesday)

iii) The last date for withdrawal of candidatures. 5-00 p.m. on 10-10-1990 Wednesday)

iv) The date on which a poll shall, if necessary, be taken. 9-00 a.m. to 2-00 p.m. on 11-10-1990 (Thursday) in the Committee Hall No. 1 of New Assembly Building Annexe, Hyderabad.

ప్రభుత్వ బిల్లులు : (1) 1990, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (రెండవ సవరణ) బిల్లు.

Sri M. Ravindranath Chowdary :-Sir, I beg to move — "for leave to introduce the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 1990."

Mr. Dy. Speaker :- Motion moved.

The question is —

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 1990."

The motion was adopted and the Bill was introduced.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move — "That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1990 be taken into consideration."

Mr. Dy. Speaker :- Motion moved.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట) (బి.జె.పి.) :-అధ్యక్షా, ప్రభుత్వాలు మారినప్పుడల్లా గ్రామ పంచాయతీలు లేకపోతే మండల ప్రజా పరిషత్తులు అదే విధంగా సహకార సంఘాల యొక్క కాలపరిమితిని తగ్గించడం అనేది ఇది ఒక చెడ్డ సాంప్రదాయంగా మారిపోతూ ఉన్నది. ఒక ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నికలు నిర్వహించితే మళ్లి తరువాత ప్రభుత్వం మారినా కూడ వాటికి ఉన్న కాలపరిమితిని గాని లేకపోతే వాటికి ఉన్న విధులు గాని సరిగా నిర్వర్తించేటట్లు చూడవలసిన బాధ్యత ఉన్నది. అదే గత ప్రభుత్వము మూడు సంవత్సరాల కొరకు ఎన్నికలు నిర్వహించి 5 సంవత్సరాల వరకు పొడిగించినప్పుడు కూడ మా పార్టీ దానిని వ్యతిరేకించింది. అప్పుడు కూడ మేము ఈ విషయాన్ని వ్యతిరేకించినాము. అది మంచి సాంప్రదాయం కాదు. మంచి పద్ధతి కాదు. సహకార సంఘాల సంస్థలు గాని గ్రామ పంచాయతీ సంస్థలు గాని వీటికి స్టాట్యుటరీ బాడీస్‌లా ఉండాలి. వీటికి సరి అయిన పద్ధతిలో ఎన్నికలు జరగాలి వీటికి సరి అయిన పద్ధతిలో అధికారాలు ఉండాలి అని చెప్పి మా పార్టీ అప్పుడు భావించింది మా పార్టీ వ్యతిరేకించింది. అదే పద్ధతిలో ఈవేళ ఈ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత సహకార సంస్థలు కాదు వారికి పార్లమెంటు, శాసనసభలు యొక్క కాల పరిమితిని కూడ పొడిగించుకునే ఆనవాయితీ ఉన్నది. మేము ఆ ఆనవాయితీని తగ్గించే అవకాశం లేదు. అటువంటి వాటిలో వారు సిద్ధ హస్తులు. వాళ్లు అవకాశాన్ని బట్టి వ్యవహరిస్తూ ఉంటారు. అవకాశాన్ని బట్టి వాళ్లు మాట్లాడుతూ ఉంటారు. ఇది ఇంత తొందరపడి ఆర్డినెన్సు తేవలసిన అవసరం ఏమి వచ్చిందో అర్థం కావడం లేదు. ఆర్డినెన్సు తెచ్చే అంత కొంపలు మునిగిపోతున్నట్టు ఏదో దీనివల్ల ప్రమాదం ముంచుకు వచ్చినట్టు ఆర్డినెన్సును తీసుకువచ్చినారు. మంచిగా బిల్లు తీసుకు వచ్చి బిల్లులో సంప్రదించి ప్రతిపక్షాలలో చర్చించి ఒక ఆలోచన చేస్తే బాగుండేది. ఇక్కడ వారు బిల్లులో ఒకటి పొందుపరచినారు. జూన్ 30వ తేదీలో ఆర్డినెన్సు జారీ చేసి ఆరు నెలల లోపల ఎన్నికలు నిర్వహిస్తాము అన్నారు. ఆరు నెలలు అంటే ఇప్పటికి మూడు నెలలు గడచిపోయింది. జూలై, ఆగష్టు, సెప్టెంబరు - ఇంతవరకు ఏమి ప్రయత్నం జరిగింది? ఎన్నికలు నిర్వహించడానికి ఏమి ఆలోచించారు? ఏమైనా ఎలక్టోరల్ రోల్స్ రివైజ్ చేశారా అంటే ఎన్నికలు నిర్వహించాలన్న చిత్తశుద్ధి ఏ మాత్రం లేదు. గతములో తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన అధ్యక్షులు దింపాలని. వారిని మార్చాలని ఒక కుతంత్రముతో, ఒక దురాలోచనతో ఈ బిల్లు ప్రవేశపెట్టారు తప్ప అంత కంటే వేరే ఏమీ లేదు. చిత్తశుద్ధి లేదని మనవి చేస్తున్నాను. ఎన్నికలు నిర్వహించేందుకొరకు కనీసం ఎలక్టోరల్ రోల్స్‌ను సవరించి ఎన్నికలు నిర్వహించడానికి తగిన చర్యలు ఇప్పటికైనా తీసుకొవాలని మనవి చేస్తున్నాను. మరి ఈ రకమైన దురాలోచనతో కాలపరిమితి తక్కువ ఉండాలని - ఈ

5.30 సా॥

సొసైటీనే కాకుండా మిగిలిన వాటిని కొనసాగించాలని ఈ ప్రభుత్వం ఎందుకు ఆలోచించిందో మంత్రులు ఆలోచించాలని మనవి చేస్తూ దీనిలో చిత్తశుద్ధి లేదని మా పార్టీ దీనిని వ్యతిరేకిస్తోందని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, ఈ సెకండ్ బిల్లు అమెండ్‌మెంట్ ఏది తెచ్చారో ఇది రాజకీయ దురుద్దేశముతో తెచ్చిన బిల్లు అనేది స్పష్టముగా అర్థమవుతుంది. ఎందుకంటే గత ప్రభుత్వం కూడా ఎన్నికలు జరిగే ముందు 3 సంవత్సరాల కాలపరిమితి పెట్టి చట్టం పాస్ చేశారు. ఎప్పుడైతే సహకార సంఘములలో తెలుగు దేశానికి, ప్రతిపక్ష పార్టీలకు అత్యధిక మెజారిటీ వచ్చిందో అప్పుడు మళ్లా తిరిగి అమెండ్‌మెంట్ తెచ్చి 5 సంవత్సరములకు కాలపరిమితి చేశారు. ఇప్పుడు రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి రాగానే ఏవైనా ప్రతిపక్ష పార్టీలకు ఉండే అసలు స్థానాలను కోఆపరేటివ్ సొసైటీల యొక్క ఆధిపత్యాన్ని కోఆపరేటివ్ సొసైటీలకు ఉన్న ఎగ్జిక్యూటివ్ కమిటీస్‌ను ఏ విదంగా రద్దు చేయాలనే ఒక రాజకీయ దుష్ట తలంపుతో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈ బిల్లు తీసుకురాక ముందు ఆర్డినెన్స్ జారీ చేశారు. అసలు ఆర్డినెన్స్ జారీ చేయవలసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి? అసలు కోఆపరేటివ్ సొసైటీలలో అవినీతి పెరుగుతున్నదా, లేకుంటే పక్షపాతం పెరిగిందా? లేకుంటే ఇతర కార్యక్రమాలు ఏమి ఉన్నాయని మన రాష్ట్రములో ఈ ఆర్డినెన్స్ తీసుకు రావలసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి? కాబట్టి మీరు ప్రభుత్వానికి వచ్చిన తరువాత ప్రజలకు మీరు ఏమి వాగ్దానాలు చేశారో - అత్యధిక పరపతి ఇప్పిస్తామని వాగ్దానం చేశారో. ఆ వాగ్దానం విఫలమైందని చెప్పి ఏదో విధంగా ఇప్పుడు ఉన్న కోఆపరేటివ్ సొసైటీల కమిటీలు సక్రమంగా పనిచేయడం లేదని. అసలు పరపతి ఇవ్వడానికి లేదని. రైతులకు సహకార సంగాల ద్వారా అప్పులు దొరకడం లేదని చెప్పి నింద మోపి ఏ విధంగానో చేసి రాజకీయ దుష్ట తలంపుతో ఆర్డినెన్స్ ఇష్యూ చేశారు. తరువాత బిల్లు తీసుకు వస్తున్నారు. ఇది రాజకీయ దురుద్దేశముతో తీసుకువచ్చిన బిల్లు మాత్రమే అని అనుకుంటాను. ఇది అందరికి, ప్రజలకు తెలిసిన విషయమే. అదే విధంగా ఇందులో అమెండ్‌మెంట్‌లో మీరు పెట్టినది ఏమిటి అంటే ఈ బిల్లు ఆక్ట్ అయిన తరువాత 6 నెలల్లో ఎన్నికలు జరిపిస్తాము అంటున్నారు. మీకు చిత్తశుద్ధి లేదు. ఎందుకంటే ఆరు నెలల టైమ్ ఎందుకు పెట్టవలసి వచ్చింది? మీకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఈ సెకండ్ అమెండ్‌మెంట్ పాస్ కాగానే ఎన్నికలు జరిపించినట్లయితే అది ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండేది. తరువాత మీరు కూడా ఒక ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రయాణం చేస్తున్నారని చెప్పి ప్రజలకు తెలిసేది. కాని 6 నెలల టైమ్ అని ఇందులో పెట్టి ఈ బిల్లు తీసుకువచ్చారో. మేము దానిని సంపూర్ణముగా వ్యతిరేకిస్తున్నాము. రెండవది, కోఆపరేటివ్ సొసైటీల వ్యవస్థ ఇప్పుడు అధ్వాన్న పరిస్థితిలో ఉంది. నేను మీకు ఒక చిన్న విషయం చెపుతాను. పెయిడ్ సెక్రటరీస్‌కు మీరు 8 నెలల జీతం. అలాగే కోఆపరేటివ్ సొసైటీల ఉద్యోగులకు కూడా 8 నెలల జీతం ఇచ్చే పరిస్థితి లేదు. వారి కుటుంబాల వారు ఆత్మహత్యలు చేసుకొనే దానికి సిద్ధమవుతున్నారు. పెయిడ్ సెక్రటరీస్‌కు జీతాలు ఇవ్వలేదు, ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేదు. మన మంత్రిగారు మొన్ననే మేము దసరాకి 8 నెలల జీతం ఇస్తామని ప్రకటించారు. వారు వాగ్దానం చేసినా ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు మాత్రం మౌనం వహించారు. ఆయన

డబ్బులు ఇవ్వడం లేదు. ఈయన చేసిన వాగ్దానం విఫలమయ్యే పరిస్థితి వస్తోంది కాబట్టి నేను మీతో మనవి చేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రములో కోఆపరేటివ్ మూవ్‌మెంట్ అనేది శిధిలావస్థలో ఉన్నది. దీనిలో సంపూర్ణముగా ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా మీరు ఈ అమెండ్‌మెంట్ తెచ్చారు. అమెండ్‌మెంట్ ద్వారా పెరసన్స్ ఇన్‌ఛార్జీలను వేశారు చాలా సొసైటీలలో. వారికి అప్పు ఇప్పించే, పరపతి ఇప్పించే అధికారం లేదు. అక్కడ డబ్బులు లేవు. ఈ పరిస్థితి ఉన్నది. కాబట్టి పెరసన్స్ ఇన్‌ఛార్జిగా ఉన్న వారి ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు. అదే విధంగా మీరు ఈనాడు విప్లవాత్మకమైన ఈ అమెండ్‌మెంట్ బిల్లు తెచ్చి ఉన్నట్లయితే మేము బలపరిచేది ఉండె. ఎందుకంటే ఈ అమెండ్‌మెంట్ బిల్లు మీరు తెచ్చి సహకార సంఘాల ఎగ్జిక్యూటివ్స్‌ను మొత్తం రద్దు చేశారు. రాష్ట్రములో పెరసన్స్ ఇన్‌ఛార్జిని వేశారు - ఇదీ పరిస్థితి. కాని రైతులకు లోన్స్ ఇచ్చే పరిస్థితి ఏమైనా ఉందా అంటే ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉంది? వేల సంఖ్యలో, కోట్ల సంఖ్యలో సభ్యత్వం జరిగింది. సభ్యత్వానికి అనుగుణంగా లోన్ ఇచ్చే దానికి ప్రభుత్వము సిద్ధముగా ఉందా అంటే సిద్ధముగా కూడా లేదు. మరి అమెండ్‌మెంట్ తీసుకు రావలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? మీరు పరపతి ఇచ్చే పరిస్థితిలో లేరు. రైతులకు పరపతి ఇచ్చే పరిస్థితిలో లేరు. ఇది స్పష్టముగా రాజకీయ దురుద్దేశముతో ప్రతిపక్ష పార్టీలకు అధికంగా ఏ సొసైటీలలో ఆధిపత్యం ఉన్నదో ఆ ఆధిపత్యాన్ని రద్దు చేసి వీటిని మీ అధీనంలోకి తీసుకోవాలనే దుష్ట తలంపుతో తెచ్చిన అమెండ్‌మెంట్ బిల్లు ఇది. దీనిని ఎవరూ కాదనరు. ప్రజలకు స్పష్టముగా అర్థమవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్నవారికి కూడా స్పష్టముగా తెలుసు. కాబట్టి ఈ సెకండ్ అమెండ్‌మెంట్ బిల్లును మేము సంపూర్ణముగా వ్యతిరేకిస్తున్నాము. మంత్రిగారిని - ఆర్థిక శాఖా మంత్రిగారిని కోరేది ఏమిటంటే పెయిడ్ సెక్రటరీస్‌కు, ఉద్యోగులకు 8 నెలల జీతం ఇస్తామని ఏదైతే వాగ్దానం చేశారో, ప్రకటన చేశారో కనీసం అదయినా నిలుపుకోండి. మీరు అది కూడా నిలుపుకొనే పొజిషన్‌లో లేరంటే మీ ఇష్టం - అదీ పరిస్థితి. కాబట్టి మంత్రిగారు, ఫైనాన్స్ మంత్రిగారు వారు ఒకరితో ఒకరు సహకరించుకోవాలని కోరుతున్నాను. సహకార శాఖ మంత్రిగారు ఏదైతే వాగ్దానం చేశారో - దానికి కనీసం వారిద్దరు కలిసి ఆ వాగ్దానం నిలుపుకొనేందుకు ప్రయత్నం చేస్తారని, ఒకరితో ఒకరు సహకరిస్తారని, తోడ్పడతారని మీ ద్వారా మనవి చేస్తూ నేను ముగిస్తున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి (నర్వేపల్లి) :- సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు రాజకీయ దురుద్దేశముతో చేసిన బిల్లు కాదని, రాజకీయ సద్దుద్దేశముతో ప్రజాస్వామ్యం మీద ఈ ప్రభుత్వానికి ఉన్న అచంచల విశ్వాసముతో నామినేషన్ బోర్డ్ కంటిన్యూ కాకూడదనే సదుద్దేశముతో చేసిన బిల్లుని చెప్పి మిత్రులు విరలొరెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఇటువంటి విప్లవాత్మకమైన బిల్లును ప్రతిపక్షాల వారందరూ ఏకగ్రీవంగా బలపరుస్తారని నేను భావించాను. కాని ఇంత వక్రంగా ప్రతిపక్షాలు ఎందుకు ఆలోచన చేస్తున్నాయో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్యయుతంగా ఆ గ్రామాదులలో ఉండే సహకార సంఘాల సభ్యులను 3 సంవత్సరాలు పరిపాలించమని పెద్దాయనలను ఎన్నిక చేసే దానిని అక్రమంగా, అర్ధాంతరంగా తమకు అధికారం ఉంది కదా అని 5 సంవత్సరాలు చేసిన ఈ దురుద్దేశాన్ని సదుద్దేశముతో ఈ

ప్రభుత్వము కండించి ఈ అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఈ బిల్లును ప్రతిపాదించినందుకు సహకారశాఖామాత్యులను నేను అభినందిస్తున్నాను. పోతే ఈ ప్రభుత్వానికి రైతుల మీద
5.40 అభిమానం లేదని విరల్‌రెడ్డి గారు చెప్పారు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికపరంగా
పా॥ ఎన్నో ఇబ్బందులున్నా రైతుల మీద వున్న అచంచల విశ్వాసంతో, రైతుల మీద వున్న అభిమానంతో సహకార రుణాలన్నీ తీసివేయాలని తీసుకొన్న విప్లవాత్మకమైన నిర్ణయాన్ని కూడా ఈ ప్రతిపక్షం అభినందించలేకపోవడం విచారకరంగా వుందని మనవి చేస్తున్నాను. వారిని మూడు సంవత్సరాల కాలం పరిపాలించమని చెప్పారు. మూడు సంవత్సరాల తరువాత వాటిని రద్దు చేయడం న్యాయ సమ్మతమేనని మనవి చేస్తున్నాను. అంతేకాదు. ఎన్నికలు జరపాలన్న సదుద్దేశం ఈ ప్రభుత్వానికి వున్నందువల్లే ఆరు నెలలలోపల ఎన్నికలు జరుపుతామన్నాం. నర్సిరెడ్డిగారు గానీ, ఇతర ప్రతిపక్ష నాయకులు గానీ అనుభవం కలవారు, వారికి తెలుసు. ఎన్నికలన్నప్పుడు ప్రత్యేకంగా ఒక ప్రకటన చేయాలి, కొంత టైం ఇవ్వాలీ, కొందరు సభ్యులను చేర్చుకునే అవకాశం ఇవ్వాలి. నోట్లో వెలక్కాయ కుక్కినట్టుగా అప్పటికప్పుడే ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్యయుతం కాదు. కొంత టైం ఇవ్వాలి. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వుంది కాబట్టే ఆరు నెలలలోగా మేము ఎన్నికలు జరుపుతామన్నాం. ఎన్నికలు జరిపి తీరుతామని ఈ ఎమెండ్‌మెంట్‌లోనే మేము హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ విధంగా ప్రత్యేకమైన పదాలతో ప్రతిపక్ష నాయకులు దీనిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ప్రజాస్వామ్యయుతంగా సదుద్దేశంతో చేసిన ఈ బిల్లును బలపరుస్తూ మీరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా. ఈ బిల్లును ఆర్డినెన్స్ స్థానంలో ప్రవేశపెట్టారు. మంత్రిగారు ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందో, ఎందుకు ఈ సవరణ తేవలసివచ్చిందో తెలుపలేదు. అయితే వారు వివరించిన ఉద్దేశాలు చూస్తే తెలుసుకొన్నది ఏమిటంటే కేవలం దురుద్దేశంతో మాత్రం ఈ బిల్లును ప్రవేశపెట్టినట్టుగా కనపడుతున్నది. ఎందుకంటే గత అసెంబ్లీలో కోఆపరేటివ్ సంఘాలకు గాని, సింగిల్ విండో గాని, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీస్‌కు గాని. డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్స్ గాని - వాటన్నింటికి కూడా చట్టప్రకారంగా ఎన్నుకోబడిన సభ్యులెవరైతే వున్నారో వారి కాలపరిమితిని మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలకు పెంచుతూ మీరూ, మేమూ, అందరమూ ఇక్కడ కూర్చుని ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్ణయం తీసుకొన్నాం. ప్రజాస్వామ్య పద్ధతి ద్వారానే తప్ప మనం ఇతరత్రా నిర్ణయం తీసుకోలేదు కదా? మీరు అధికారంలో వున్నారు కాబట్టి ఆ సంఘాలలో ఇప్పుడు అధికారంలో వున్నవారిని తొలగించాలన్న దురుద్దేశం తప్పించి ఆ సంఘాలను బాగుచేయడానికి ఈ బిల్లు తేవడం జరగలేదు. కేవలం ఇప్పుడు వున్నవారిని తొలగించేందుకు ఇది తెచ్చినట్టు కనపడుతున్నది. అంతేకాదు. ఏ కోర్టు ఆర్డరు కూడా చెల్లదని ఇందులో చెప్పారు. మీరు కోర్టుల యొక్క అధికారాలను కూడా తగ్గించే ప్రయత్నం చేయడం ఎంతవరకు న్యాయం? ఈ సభకు అది న్యాయమేనా? మనకు ఆ హక్కు వుందా అని ప్రశ్నిస్తున్నాను. ఏ చట్టాన్ని చేసినా అది కోర్టులో నిలవగలగాలి. కోర్టు తీర్పు ఇచ్చినా కూడా ఆ ప్రకారం పడవలసిన అవసరం లేదవ్వట్టుగా ఇందులో చేర్చడం అన్యాయం. ఇంతకన్నా చెత్తవని ఏదైనా వుంటుందా

ఈ ప్రభుత్వం చేయగలిగింది అని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. అందువల్ల ఈ బిల్లు సమంజసమైంది కాదు. మీకు జ్ఞాపకం వుండవచ్చు. 1972లో ఎం.ఎల్.ఏ.లు 5 సంవత్సరాల కాలం ఎన్నుకోబడ్డారు. అయితే ఇందిరాగాంధి గారు ఐదు సంవత్సరాల కాలాన్ని ఆరు సంవత్సరాలకు పెంచారు. కాంగ్రెస్‌వారు అప్పుడు చేసిన పనికి విరుద్ధంగా ఇప్పుడు ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదు. ఈ పని సక్రమమైంది కాదు. ఇది సదుద్దేశంతో చేసిన బిల్లు కాదు. ఇందులో న్యాయం లేదు. మీరు అన్యాయానికి తలపడుతున్నారు. ఈ పనిచేస్తే మళ్లీ మీరు ఆ ప్రక్కనుంచి ఈ ప్రక్కకు రావలసి వస్తుంది. మేము 50 మందిని తొలగించాం. ఏమి లెక్క అని మీరు అనుకోవచ్చు. వారు పొరపాటు చేశారు. మంచి చేశారని నేను అనడం లేదు. నేను అప్పుడే చెపుదామంటే నాకు అవకాశం ఇవ్వలేదు. అయినా కూడా ప్రభుత్వానికి సహనశక్తి వుండాలి, ఓపిక వుండాలి, ఒప్పించి, మెప్పించి, అందరినీ సమాధానపరచి అధికారం నడిపినవాడే మీరు సరైన పాలకులను పేరు వస్తుంది కాని ఇలాంటి అన్యాయాలకు తలపడితే మీకు రోజులు దగ్గరపడుతున్నాయన్న విషయాన్ని మీరు గమనించాలని మనవి చేస్తూ, దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ పి. శివరామకృష్ణారావు (బద్వేల్) :- అధ్యక్షా, గౌరవనీయులైన సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా సమర్థిస్తూ ప్రతిపక్ష మిత్రులు ఈ బిల్లు సదుద్దేశంతో చేసింది కాదు అని చెప్పారు కాబట్టి నేను ఒక మాట చెప్పదలచుకొన్నాను సదుద్దేశం. చిత్తశుద్ధి వుంది కాబట్టే కనీసం ప్రభుత్వం హైకోర్టు తీర్పును అనుసరించి వెనువెంటనే ఈ బిల్లును తీసుకురావడానికి సంకల్పించింది. కాని ఇంతకు ముందు ఫుల్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయకుండా చెత్తబుట్టలో దఖలు చేసి వుండనట్లయితే ఈనాడు ఈ బిల్లు తెచ్చే అవసరం వుండేది కాదు. మేము కూడా మరో ఆరు మాసాలపాటో, సంవత్సరం పాటో వున్నటువంటి వ్యవస్థను కంటిన్యూ చేసేవారం. కాని ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలన్న ఉద్దేశం వుండబట్టే ఈ సెషన్‌లో బిల్లు తెచ్చి అధికారాన్ని అధికారుల చేతుల్లో కాకుండా ప్రజా ప్రతినిధులకు అప్పగించాలన్న ఉద్దేశంతో దీనిని తేవడం జరిగింది. అదే క్లాజ్‌లో ఆరు నెలలలోగా మేము ఎన్నికలు జరుపుతామని సృష్టీకరించడం జరిగింది. అందువల్ల ప్రతిపక్ష మిత్రులంతా సహకరించి ఈ బిల్లును వెంటనే పాస్ చేయాలని మా మంత్రిగారి తరపున కోరుతున్నాను.

శ్రీ పి. కృష్ణారెడ్డి (నారాయణఖేడ్) :- అధ్యక్షా, కోఆపరేటివ్ మినిస్టరుగారు ఈ బిల్లును తెచ్చినందుకు వారికి ధన్యవాదాలు చెపుతూ ఈ బిల్లును పాస్ చేయాలని గౌరవ సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను. పెద్దలు నర్సిరెడ్డి గారు, విఠల్‌రెడ్డి గారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు. అప్పుడు కూడా నర్సిరెడ్డి గారు అపొజిషన్‌లో కూర్చొని కాలపరిమితిని మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలకు పెంచడానికి తెలుగుదేశం ప్రభుత్వానికి సహకరించారు. అప్పుడు ఏమీ అభ్యంతరం చెప్పలేదు. కాని ఇప్పుడు అభ్యంతరం చెపుతున్నారు. కోఆపరేటివ్ అధ్యక్షులు, సి.సి. బ్యాంకు అధ్యక్షులు గాని మూడు సంవత్సరాల కొరకు ఎన్నికకాబడ్డారు. నిజంగా వారికి చిత్తశుద్ధి వుంటే మూడు సంవత్సరాల టర్మ్ అయిన తరువాత వారు ఆక్ట్‌ను ఎమెండ్ చేయవలసి వుండింది. కాని .....

(అంతరాయము)

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- కాలపరిమితిని ఐదు సంవత్సరాలకు పెంచితే అందుకు వ్యతిరేకంగా అనాడు మేము వాకౌట్ చేశాము.

శ్రీ పి. క్రిష్ణారెడ్డి :- నేను తమరి గురించి అనడం లేదు. తమరు బాధపడకండి. వారికి చిత్తశుద్ధి లేనందువల్లనే. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేనందువల్లనే 1990లో తమ పార్టీ అధికారంలోకి రాదనే ఉద్దేశంతో. తమవారు గద్దెలపై వుండాలన్న ఉద్దేశంతో ఆనాడు బిల్ తెచ్చారు. కాని మా ప్రభుత్వానికి, మా నాయకుడు చెన్నారెడ్డి గారికి ప్రజాస్వామ్యంలో పూర్తి విశ్వాసం వున్నందువల్లనే టర్మ్ కాగానే ఈ ఆర్డినెన్స్ తెచ్చారు. అసెంబ్లీ సెషన్‌లో లేనందువల్ల ఆర్డినెన్స్ తేవడం జరిగింది. ఇక కొందరు మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలు జరపదన్నారు. అయ్యా, మేము ఆరు మాసాలలో ఎన్నికలు జరుపుతామని ప్రభుత్వంవారు స్పష్టంగా చెప్పారు. అవసరమైతే చట్టాన్ని సవరించి ఒక సంవత్సరంలో తప్పకుండా చేస్తామని చెప్పారు. కాబట్టి చెన్నారెడ్డి గారి నాయకత్వంలో వున్న ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లును అపొజిషన్ సభ్యులతో సహా ఎవరూ వ్యతిరేకించకుండా ఏకగ్రీవంగా పాస్ చేయాలని మనవి చేస్తున్నాను.

5.50 సా॥ శ్రీ కె. ఎర్రన్నాయుడు :- అధ్యక్షా. ఈ ఆర్డినెన్సు స్థానంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ రవీంద్రనాథ్ చౌదరిగారు యీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. నేను దానికి పూర్తిగా బలపరుస్తున్నాను. ఎందుకంటే, ఆ రోజు ఎన్నికలు జరిగేటప్పుడు మూడు సంవత్సరాలకే ఓట్లు వేయడం జరిగింది. కాబట్టి దాన్ని 5 సంవత్సరాలకు పెంచుతూ, శాసనసభలో 5 సంవత్సరాలకు పెంచుతూ చట్టం చేశారు. దాన్ని ప్రజాస్వామ్య రీతిలో మూడు సంవత్సరాలకే ఎన్నుకొన్నారు కాబట్టి బిల్లులో తిరిగి తగ్గించడం చాలా ముదావహం. ఆరు మాసాల్లో ఎన్నికలు పెడతామని ప్రొవిజన్ పెట్టారు కాబట్టి, యీ బిల్లులో కొంత మంది ప్రతిపక్షాలు అపోజ్ చేయడానికి ఆస్కారం లేదు. వారు కూడా పునరాలోచించి ఏకగ్రీవంగా బలపరిస్తే బాగుంటుందని నా తాలూకు భావన. ఇది అన్‌కాన్‌స్టిట్యూషనల్ ఏమీ కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మార్క్సిస్టు పార్టీ వారి ఎమెండుమెంటు ఏదో ఉంది. వారు లేరు అనుకుంటాను.

Now the question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1990 be taken into consideration.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE - 2

Mr. Deputy Speaker :- The Member is not present and amendment is not moved. Now the question is :

"That clause 2 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

CLAUSE - 3

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move :

"That in clause 3 for 'Not withstanding anything in any judgement' read 'No twithstanding anything contained in clause (a) of sub-section (7) of section 32, or in any judgeme'

Mr. Deputy Speaker :- Motion was moved. Now the question is :

"That in clause 3 for 'No twithstanding any thing in any judgement' read 'No twithstanding anything contained in clause (a) of sub-section (7) of section 32, or in any judgement."

(Pause)

The Motion was adopted and the amendment was carried

Mr. Deputy Speaker :- Now the question is :

"That clause 3, as amended, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 3, as amended, was added to the Bill.

CLAUSE - 4

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move :

"That in sub-clause (2) of clause 4 for 'cease to hold office' read cease to hold office under sub-section (1)"

Mr. Deputy Speaker :- Amendment moved.

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move :

"That in sub-clause (2) of clause 4 for 'commencement of the said Act' in the two places, read 'commencement of this Act."

Mr. Deputy Speaker :- Amendment moved.

Now the question is :

"That in sub-clause (2) of clause 4 for 'cease to hold office' read cease to hold office under sub-section (1)"

"That in sub-clause (2) of clause 4 for 'commencement of the said Act' in the two places, read 'commencement of this Act."

(Pause)

The motion was adopted and the amendments were carried.

Mr. Deputy Speaker :- Now the question is :

"That clause 4, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 4, as amended, was added to the Bill.

Mr. Deputy Speaker :- There are no amendments to clauses 5 and 6, clause 1, Enacting Formula and Long Title. Now the question is :

"That clause 5 and 6, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and clauses 5 and 6, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1990 be passed."

Mr. Deputy Speaker :- Motion moved.

ఇందాక మాట్లాడారు కదా....

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- మాట్లాడే అవకాశం ఉన్నది కదా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జనరల్ డిస్కషన్ యీజ్ ఓవర్....

(ఇంటరప్షన్)

డా॥ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్) :- ఆర్డినెన్సును పాసు చేసినప్పుడు ఒక ఉద్దేశంతో పాసు చేశారు. 5 నుంచి 3 సంవత్సరాలకు తగ్గిస్తూ ఆరు నెలల లోపల ఎలక్షన్సు కండక్టు చేయాలనే ఉద్దేశ్యంతో యీ ఆర్డినెన్సును తీసుకురావడం తరువాత యీ ఏక్టును తీసుకురావడం జరిగింది. అటువంటి పరిస్థితిలో ఇప్పుడు ఆర్డినెన్సును జూన్ 30వ తారీఖున తీసుకురావడం జరిగింది. ఆలరెడీ మూడు నెలలు లాప్సు అయింది. ఇంకా మూడు నెలలు మిగిలింది. ఎలక్షన్సుకు మూడు నెలల టైమ్ మాత్రమే ఉన్నది. ఈ మూడు నెలల కాలంలో మీరు ఎటువంటి ఎలక్టోరల్ రోల్స్ తీసుకుంటారు? ఇంతకు ముందు కొన్ని పద్ధతులను మీరు అవలంభించారు - రైతు కూలీలు, లాండ్‌లెస్ లేబరు, బోగస్ మెంబర్‌షిప్ అప్పుడు జరిగింది. ఆ పద్ధతిలో ఎన్‌రోల్‌మెంట్ రిజిష్టర్సు చేశారు. వాటిని కంటిన్యూ చేస్తారా? కొత్త ఎన్‌రోల్‌మెంటు, కొత్త పద్ధతి అవలంభించి దీనికి ఒక మోడల్ తయారుచేస్తారా? ఎలక్షన్స్ కండక్టు చేస్తే 6 నెలల, లోపల కండక్టు చేస్తామని హౌసుకు ఎన్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మెంబర్‌షిప్ సరిచేసి 6 నెలల లోపల ఎలక్షన్స్ జరుపుతారా అంటున్నారు....

(జవాబు లేదు)

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా. ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీ స్పీచ్ అయిపోయింది కదా....

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- రెండు బిల్లుల గురించి నేను చెప్పాను. మన మంత్రిగారు మొండి వైఖరి అవలంభించారు. ఇది పాసు చేయాలని కోరుతున్నారు. కాని. మీకు తెలుసు. కోఆపరేటివ్ సొసైటీలలో పేదవారు లోన్ తీసుకున్నారు. వృత్తిదారులు, వ్యవసాయ కార్మికులు లోన్ తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం 10 వేల లోపల ఉన్న పరపతిని మాత్రమే మాఫ్ చేస్తానని చెప్పారు. కాని, రాష్ట్ర ప్రభుత్వం మొన్న ప్రకటించింది ఏమిటంటే, 10 వేల లోపల ఉన్న రైతులకు, వృత్తిదారులకు, పేదవారికి ఎగ్జంప్షన్ చేస్తామని ప్రకటించారు. అది ఇప్పటివరకూ అమలు కాలేదు. కాబట్టి, మంత్రిగారు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రకటించింది, కేబినెట్ డెసిషన్ తీసుకున్న ప్రకారంగా వెంటనే అమలు జరపడానికి యీ సభలో వాగ్దానం చేయాలని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా రిజర్వు బ్యాంకు నుంచి కూడా మనకు పరపతి లభిస్తుంది. మూడు ఏళ్లలో తీర్చవలసి ఉంటుంది. కేబినెట్ డెసిషన్ ఉన్నప్పటికీ కూడా ఆదేశాలు ఇంతవరకు పోలేదు. వెంటనే ఆదేశాలు ఇష్యూ చేసి పేదవారికి, బలహీనవర్గాలకు, వృత్తిదారులకు రు. 10 వేలు లోన్ తీసుకున్నవారికి వెంటనే మాఫ్ చేయాలని కోరుతున్నాను.

6.00 సా॥ వాగ్దానం కూడా చేయాలని, ఆదేశాలను ఇవ్వాలనీ కోరుతున్నాను. ఇదే విధంగా పెయిడ్ సెక్రటరీస్ కూడా ఉన్నారు. బిల్ పాస్ అయ్యే ముందే మంత్రిగారు ఆ విషయంలో వాగ్దానం చేయాలి వారి వాగ్దానం ఇప్పటికే ప్రకటించారు. వారు దసరా లోపు ఇస్తామూ అన్నారు. ఇంకా 4 రోజులే మిగిలి ఉంది. కనుక వారి వాగ్దానాన్ని నిలబెట్టుకొవలసిన అవసరం ఉంది. 8 నెలల జీతం వారికి వెంటనే చెల్లించాలి. సహకార సంఘ ఉద్యోగులకు

కూడా చెల్లించవలసిన అవసరం ఉంది. ప్రధానంగా రైతులకు పరపతి గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారో అది కూడా స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రైతులు రెండవ పంట వేస్తారు కాబట్టి అత్యధికంగా మీరు పరపతి ఇప్పించే దానికి ప్రయత్నం చేయాలి. దానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

అదే విధంగా ఈ సెకండ్ ఎమెండ్‌మెంట్ బిల్ ఏదయితే ఉన్నదో వారు మొండి వైఖరి అనుసరిస్తున్నారు. మేము చెప్పినా వారు వినడం లేదు. మేము దానిని వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి :- వారు అడిగింది బాగుంది. అంతకు ముందు ప్రీవియస్ గవర్నమెంటు 3 సంవత్సరాలలో ఎలక్షన్సు జరిపిన దానిని 5 సంవత్సరాలు చేసారు. దానిని ఇప్పుడు మా పార్టీ వాళ్లు 3 సంవత్సరాలు చేయడం జరిగింది. దానిని వేరే ఉద్దేశ్యంతో చేసింది కాదు. తరువాత వారు అన్నది పెయిడ్ సెక్రటరీస్‌కు జీతాలు ఇచ్చే విషయం మీరు ఎనౌన్స్ చేసారూ, దసరా 4 రోజులే ఉందీ అని అడిగారు. అది మన రోశయ్య గారి సహాయంతో వారికి రేపే జి.ఓ. ఇస్యూ అవుతోంది. నాలుగు నెలల జీతం ఇస్తున్నాము దసరాకి ముందు. ఎలక్షన్సు జరుపుతారా అన్నారు. ఎలక్షన్సు జరపడం అన్నది - అప్పుడు ఎలక్షన్సు జరిగినప్పుడు బోగస్ మెంబర్‌షిప్‌తో ఎలక్షన్సు జరిగాయి. అది న్యాయంగా ఆలోచించి అతి త్వరలో ఎలక్షన్సు జరుపుతామని ఈ సభకు మనవి చేస్తున్నాను.

ఈ బిల్లులో లేకపాయినా వారు అడిగారు కాబట్టి చెబుతున్నాను రు. 10 వేల రూపాయలు అన్నది మన స్టేట్ మొత్తం లెక్క వేసినట్లయితే రు. 323.90 కోట్లు అయింది. దానిని సగం రిజర్వ్ బ్యాంకు సెంట్రల్ గవర్నమెంటు వారూ ఇవ్వాలి. ఆ డబ్బు నాబార్డ్ వారు 10 పర్సంటు ఇంటరెస్టు కోసం ఇస్తాము అన్నారు. ఆ డబ్బు కోసం చాలా కంగారు పడుతున్నాము. మా ఎం.డి. గారిని రమణ్‌నాథ్ రెడ్డి గారిని బొంబాయి వెళ్లమన్నాము. కాగితాలు రెడీ అయ్యాయి. ఆ కాగితాలు తీసుకు వచ్చాక ఇవ్వడానికి రెడీగా ఉన్నాము. సి.ఎం. గారు ఒప్పుకున్నారు. దానిని గురించి వర్రీ లేదు. ఆ డబ్బు ఇవ్వడానికి రెడీగా ఉన్నాం. ప్రజాస్వామ్యంలో చట్ట ప్రకారంగా మంచి చేయడానికి మా పార్టీ ఉందీ అన్న ఉద్దేశంతో గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కాబట్టి దయ ఉంచి ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- రు. 10 వేల మాఫీ గురించి చెప్పలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- చెప్పారండీ చెప్పారు.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- ఏ విధంగా ఇస్తున్నారు? ఇస్తామని వాగ్దానం చేసారు.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి :- మేము మాఫీ చేస్తాము. క్యాబినెట్ మీటింగ్‌లో అనుకొన్నాము. మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- 6 నెలల లోపల ఎలక్షన్సు కండక్ట్ చేస్తాము అన్నది బిల్‌లో ఉంది. మూడు నెలలు అయిపోయింది. ఇంకా మూడు నెలలు ఉంది. మూడు నెలల

లోపల ఏమి చర్యలు తీసుకొంటారు? 6 నెలల లోపల ఎలక్షన్సు కండక్ట్ చెస్తామని ఆశాసుకి అస్యూరెన్సు ఇవ్వండి.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- 10 వేల రూపాయల విషయంలో ఏం చేస్తారో చెప్పలేదు.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి :- విరల్ రెడ్డి గారు రు 10 వేల విషయం కంగారు పడుతున్నారు. లెక్కలు తయారయ్యాయి. ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. డబ్బు రావాలి. నాబాడ్ వారు డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. సగం డబ్బు మన గవర్నమెంటూ, సంగం డబ్బు కేంద్ర ప్రభుత్వం వారూ ఇస్తున్నారు. రు. 10 వేల రుణాలు మాఫీ అవుతాయి వాని గురించిన ఆలోచనే లేదు. ఆ డబ్బు కోసం కేంద్ర ప్రభుత్వం వారు ఎంత ఇస్తారూ అన్న వైనులో ఉన్నాము. దండావతే గారితో కూడా మాట్లాడడం జరిగింది. ముందు రు. 50, 60 కొట్లు ఇస్తాము అన్నారు. కాబట్టి పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. తరువాత ఎలక్షన్సు జరుపుతారా అన్నారు. ఎలక్షన్సు చట్ట ప్రకారంగా న్యాయంగా బోగస్ సభ్యత్వం ఏ విధంగా రద్దు చేయాలీ అన్నది ఆలోచించి న్యాయంగా ఎన్ని నెలలలో పెడితే బాగుంటుందో చూసుకొని ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు :- అలాంటప్పుడు 6 నెలలు అన్నది తీసి వేయమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అది ఇప్పుడు తీసివేయడానికి వీలు కాదు.

శ్రీ జె. కోదండ రెడ్డి :- రు. 10 వేల మాఫీ అన్నారు కానీ నాకు తెలిసినంత వరకూ చాలా మటుకు బోగస్ పేరుతో లోన్సు ఉన్నాయి. వాటిని సక్రమంగా పరిశీలన చేసి మాఫీ చేయాలి. చాలా సొసైటీలలో లేని వ్యక్తుల పేర్లతో ఈ లోన్సు ఉన్నాయి. అధికారం చెలాయించి ఇప్పటి వరకూ చేసారు. ఇప్పుడు బాగుపడేది కూడా వారే. బోగస్ పేరుతో చాలా వరకూ లోన్సు తీసుకున్నారు. వీరిని మాత్రం ఒక కంట కనిపెట్టి సరయిన పద్ధతిలో అంచనా వేసి రుణాలు మాఫీ చేయాలని కోరుతున్నాను. పెయిడ్ సెక్రటరీస్‌కి సాలరీస్ ఇస్తున్నామని చెప్పారు. వారికి నా ధన్యవాదాలు.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి :- సభ్యులు మంచి సలహా చెప్పారు. అలాగే వెరిపై చేసి ఆ లోన్సు మాఫీ చేయడానికి, బోగస్‌వి ఉంటే చూసి చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :- Now the question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1990 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker :- Now the House is adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Wednesday, the 26th September, 1990)